# ఆంధ్ర అక్షర
అవినీతిపై అక్షర అస్త్రం
www.andraakshara.com


## ఆసియా పారా గేమ్స్‌లో రెండు స్వర్ణ పతకాలు

లాంగ్ జంప్‌లో 7.11 మీటర్లు దూకి గోల్డ్.. హైజంప్‌లో 2.04 మీటర్ల ఎత్తుతో కొత్త గేమ్స్ రికార్డు..అతడి బాల్యం, క్రీడా ప్రయాణం, పారాలింపిక్స్ విజయాలు ఎంతోమందికి స్ఫూర్తి




2లో


గురువారం 22 అక్టోబర్ 2026 | పేజీలు: 8+8 | వెల : రూ. 5.00 | సంపుటి : 16 సంచిక : 297 | ఉత్తరాయణం, వసంత రుతువు, చైత్రమాసం, బహుళ అష్టమి తిథి, త్రయోదశి మ. 12.48, ఉత్తర ఆషాడ నక్షత్రం, వృద్ధం మ. 12.20 నుంచి 1.53 వరకు | కర్నూలు

Published From : I Kurnool I Kadapa I Tirupathi I Anantapur I I Guntur I Visakhapatnam I Mangalagiri I Rajahmundry I Srikakulam I Tadepalligudem I Nellore I Ongole I


ఆంధ్ర అక్షర ఈ-పేపర్
https://www.andharaakshara.com

# రప్పా రప్పా అంటూ రెచ్చిపోతే తాట తీయండి!

### సోషల్ మీడియా సైకోలను వదలొద్దు..సీఎం చంద్రబాబు



**రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను బెదిరిస్తూ, ఇబ్బందులకు గురిచేసే రౌడీలపై కఠినంగా వ్యవహరించా లని పోలీసులకు సూచించారు. రప్పారప్పా అంటూ ప్రజలను ఇబ్బంది పెట్టే రౌడీల తాట తీయాల్సిన అవసరం ఉందన్నారు.**



అక్షర న్యూస్, మంగళగిరి: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను బెదిరిస్తూ, ఇబ్బందులకు గురిచేసే రౌడీలపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు సూచించారు. రప్పారప్పా అంటూ ప్రజలను ఇబ్బంది పెట్టే రౌడీల తాట తీయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని సహించకూడదని, నేరస్తులకు రాజకీయాలు రక్షణ కల్పించకూడదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఇతరులను వేధించే వారిపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో

మిగతా 2లో..

## అమెరికా నుంచి తిరిగివస్తున్న ఐటీ నిపుణులు

**ప్రధాని మోదీకి విజయసాయి రెడ్డి కీలక విజ్ఞప్తి!..ఇప్పటికే యూఎస్ నుంచి 12,700 మంది ఇండియాకు తిరిగొచ్చారన్న విజయ సాయి.. ఇది మేధో సంపద తిరిగి రావడమేనని వ్యాఖ్య..ఈ మేధో సంపదను సరైన రీతిలో ఉపయోగించుకోవాలని సూచన**



అక్షర న్యూస్, విజయవాడ, అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తున్న ఐటీ నిపుణుల ప్రతిభను దేశాభివృద్ధికి సమర్థంగా

మిగతా 2లో

## గొడవలకు వైసీపీ కుట్ర!

**కూటమి ప్రభుత్వంలో రౌడీయిజాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదన్న టీడీపీ నేత.. శాంతి యుతంగా స్థానిక ఎన్నికలు.. వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని వెల్లడి..పోలీసు అధికారిపై రోజా దాడి చేయడం దారుణమన్న ఎస్వీఎస్ఎన్ వర్మ..బీసీ రిజర్వేషన్లను సైతం జగన్ అడ్డుకుంటున్నారని ఆరోపణ**



అక్షర న్యూస్, విజయవాడ, మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచే రాష్ట్రంలో గొడవలకు సూచనలు ఇస్తున్నారని, ఆయన ఆదేశాలతోనే కింది స్థాయి నాయకులు అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని టీడీపీ నేత ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రౌడీయిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర

మిగతా 2లో..

## అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం



అక్షర న్యూస్, హైదరాబాద్: తెలంగాణలో శాంతిభద్రతల పరిరక్షణకు, పోలీసు శాఖను మరింత బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా సాగుతుందని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోషామహల్‌లో నిర్వహించిన పోలీసు

మిగతా 2లో..

## ‘చెప్పాం..చేస్తున్నాం’

### నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు

**స్థానిక ఎన్నికలపై టీడీపీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ..రెబల్స్‌గా నామినేషన్లు వేస్తే సస్పెన్షన్ తప్పదని కఠిన హెచ్చరిక..కూటమి పార్టీలతో సమన్వ యంతో పనిచేసి మిత్రధర్మాన్ని పాటించా లని సూచన.. టికెట్ రాని నేతలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ**



అక్షర న్యూస్ విజయవాడ, ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. నేడు పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల ఎంపిక, కూటమి పార్టీలతో సమన్వయంపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే రెబెల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం

మిగతా 2లో..

### తుది జాబితా విడుదల 25వరకు

## వాయిదా వేయండి!

### ఏపీ మున్సిపల్ ఎన్నికలపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం.. ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు!




**ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థుల తుది జాబితా విడుదలను ఈ నెల 25వ తేదీ వరకు వాయిదా వేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని సూచించింది.**

అక్షర న్యూస్ ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. నామినేషన్లు వేయకుండా

మిగతా 2లో..

## కడపలో వైసీపీకి ఎదురుదెబ్బ!

### సొంత జిల్లాలో టీడీపీ ఖాతాలోకి ఏకగ్రీవంగా 6 మున్సిపాలిటీలు

**రాయచోటి, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు వంటి కీలక స్థానాలు టీడీపీ వశం.. నామినేషన్లను అడ్డుకున్నారంటూ వైసీపీ ఆరోపణలు**



అక్షర న్యూస్, విజయవాడ, రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి కడప జిల్లాలోని కీలక మున్సిపాలిటీలను టీడీపీ నేతృత్వంలోని కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుని రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. ఈ విజయాలతో జిల్లాపై టీడీపీ పట్టు సాధించినట్లయింది. తాజా

మిగతా 2లో..

## సుప్రీం ఆదేశాలు మాకు బూస్ట్ ఇచ్చాయి

### 19 మున్సిపాలిటీల్లో గెలుస్తామన్న పెద్దిరెడ్డి.. నామినేషన్ల ప్రక్రియలో తమ అభ్యర్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపణ.. మిథున్ రెడ్డిపై ఐదు కేసులు పెట్టారని మండిపాటు



అక్షర న్యూస్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు తమ పార్టీకి ఎంతో బూస్ట్ ఇచ్చాయని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ తీర్పు నేపథ్యంలో 19

మిగతా 2లో..

## టెర్రరిస్టులకు నిధులు, ఆశ్రయం ఇచ్చేవారిని వదలం

**ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు తగవన్న రాజ్‌నాథ్ సింగ్..తజికిస్థాన్‌లో జరిగిన ఎస్‌సీవో సమావేశంలో పాల్గొన్న భారత రక్షణ మంత్రి..పాకిస్థాన్ ఉప ప్రధాని సమక్షంలోనే కీలక వ్యాఖ్యలు చేసిన రాజ్‌నాథ్**

అక్షర న్యూస్ ఢిల్లీ, ఉగ్రవాద వ్యవస్థను సమష్టిగా, దృఢ సంకల్పంతో సమూలంగా నిర్మూలించాలని, ఈ విషయంలో ఎటువంటి ద్వంద్వ ప్రమాణాలకు తావుండకూడదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

మిగతా 2లో..



## టైగర్ ష్రాఫ్ కేసులో మహిళల పాత్ర!

**టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పుల కేసులో మరో నలుగురి అరెస్ట్ అరెస్టయిన వారిలో ఆయుధాలు సరఫరా చేసిన ఇద్దరు మహిళలు..లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అసోసియేట్ అనిల్ పండిట్ పాత్రపై ఆరా.. మహిళలను కొరియర్లుగా ఉపయోగించి ముంబైకి ఆయుధాల రవాణా.. నిందితులను ట్రాన్సిట్ రిమాండ్‌పై ముంబైకి తరలించిన పోలీసులు**



అక్షర న్యూస్, ఇంటర్‌నెట్ డెస్క్, బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై జరిగిన కాల్పుల కేసులో ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ మరో

మిగతా 2లో..

## దీపావళి వరకు ఆందోళనలు విరామం!

**కార్యకర్తలకు సీజేపీ పిలుపు.. పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సూచన..సీఈసీ రాజీనామా కోసం చేస్తున్న పోరాటాలపై కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని వెల్లడి..దసరాకు బొద్దింక దిష్టిబొమ్మ దహనం తమ పార్టీకి ఉచిత ప్రచారమన్న అభిజీత్**



అక్షర న్యూస్, ఢిల్లీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళనలను దీపావళి వరకు

మిగతా 2లో..

## ఇద్దరు బంగ్లాదేశీలకు సౌదీలో మరణశిక్ష!

**తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే శిక్ష అమలు చేశారని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆరోపణ..ఈ వార్త విని నిందితుల్లో ఒకరి బంధువు గుండెపోటుతో మృతి..అసలు నేరం ఏంటి?, విచారణ ఎలా జరిగిందనే దానిపై స్పష్టత కరవు..ఈ ఘటనపై పూర్తి వివరాలు అందించాలని సౌదీని కోరిన బంగ్లాదేశ్**



అక్షర న్యూస్, ఇంటర్‌నెట్ డెస్క్, మక్కాలోని ఓ పవిత్ర మసీదులో ‘అనైతిక చర్య’కు పాల్పడ్డారన్న

మిగతా 2లో..

## మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర!

**అజిత్ డోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు**



అక్షర న్యూస్, ఇంటర్‌నెట్ డెస్క్, భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమీల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన

మిగతా 2లో..

## అక్షర పంచ్




# నన్ను క్షమించండి!

### ప్రజలకు జేసీ ప్రభాకర్ రెడ్డి విన్నపం

**కేతిరెడ్డి, భోగాతి నారాయణ రెడ్డిలను నమ్మవద్దన్న జేసీ ప్రభాకర్ రెడ్డి.. యల్లనూరు మండల ప్రజలు ఫ్యాక్షన్ గొడవలకు దూరంగా ఉండాలని సూచన.. ఫ్యాక్షన్ రాజకీయాలతో ఎన్నో కుటుంబాలు నాశనమ య్యాయని తీవ్ర ఆవేదన**



అక్షర న్యూస్, అనంతపురం, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. యల్లనూరు మండల ప్రజలు మాజీ ఎమ్మెల్యే

మిగతా 2లో..

## తిరుమలలో సాధారణ రద్దీ

### సర్వదర్శనానికి 6 గంటలు

**తిరుమలలో సాధారణ స్థాయిలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 9 కంపార్ట్ మెంట్లలో భక్తులు.. మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న 83,745 మంది..ఒక్కరోజే రూ. 2.99 కోట్లుగా హుండీ ఆదాయం**



2లో

## వైసీపీ నేతల ఆస్తులే లక్ష్యంగా దాడులు

**పులివెందులలో వైసీపీ నేతల ఆస్తులపై దాడులు.. జరుగుతున్నాయన్న అవినాశ్ రెడ్డి..చికెన్ సెంటర్, కౌన్సిల్ అభ్యర్థి చెక్ బుక్కులు తగలబెట్టారని తీవ్ర ఆగ్రహం.. భయపెట్టేందుకు 900 కేసులు పెట్టారని మండిపాటు**



అక్షర న్యూస్, కడప, పులివెందులలో వైసీపీ నాయకుల ఆస్తులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, దీని వెనుక అధికార కూటమి నేతల హస్తం ఉందని కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, వైసీపీ నేతల ఆస్తులను ధ్వంసం చేస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత వారం రోజులుగా పులివెందులతో పాటు ఇతర

మిగతా 2లో..



# టైగర్ ష్రాఫ్ కేసులో మహిళల పాత్ర!

(మొదటి పేజీ తరువాయి)

నలుగురిని అరెస్ట్ చేసింది. అరెస్టయిన వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వీరంతా కాల్పులకు ఉపయోగించిన ఆయుధాన్ని సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలున్న కాలిఫోర్నియాకు చెందిన అనిల్ పండిట్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. హరియాణాకు చెందిన కునాల్ (21), సుమిత్ (19) అనే యువకులతో పాటు ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాధ (23), బబిత (23) అనే యువతులను అక్టోబర్ 20న అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల బెయిల్‌పై విడుదలైన కునాల్, ఒక స్నేహితుడి ద్వారా అనిల్ పండిట్‌తో పరిచయం పెంచుకున్నాడు. ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్ ద్వారా వీరిద్దరూ మాట్లాడుకునేవారు. పండిట్ సూచనలతో కునాల్ అమృత్‌సర్ నుంచి ఒక పిస్టల్, 20 రౌండ్ల బుల్లెట్లను సేకరించాడు. సుమారు రెండు నెలల క్రితం రాధతో పరిచయం పెంచుకుని, తన కార్యకలాపాల గురించి చెప్పి, ఆయుధాన్ని ముంబైకి తీసుకెళ్లేందుకు ఆమెను ఒప్పించాడు. అక్టోబర్ 15న కునాల్.. రాధ, బబితలను న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లాడు. రాధ బ్యాగులో పిస్టల్‌ను దాచి, ఇద్దరినీ రైలులో ముంబైకి పంపాడు. అక్టోబర్ 17న దాదర్‌లో దిగిన రాధ, బబిత ఒక హోటల్‌లో గది తీసుకున్నారు. అదే రోజు ఉదయం 11 గంటలకు ఒక బాలుడు హోటల్ సమీపంలో రాధ నుంచి ఆయుధం ఉన్న బ్యాగ్‌ను తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ మరుసటి రోజు సాయంత్రం జుహూలో టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పులు జరిగాయి. కాల్పుల తర్వాత పండిట్ మళ్లీ కునాల్‌ను సంప్రదించి, షూటర్లు ముంబైలో చిక్కుకున్నారని, వారిని తప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరాడు. కాగా, రాధ, బబిత అక్టోబర్ 18న దాదర్-హరిద్వార్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. అక్టోబర్ 20న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో వారిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కునాల్, సుమిత్‌లను సోనిపట్‌లో అదుపులోకి తీసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, ముంబై పోలీసు క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ వారిని మూడు రోజుల ట్రాన్సిట్ రిమాండ్‌పై ముంబైకి తరలించింది. అంతకుముందు ఈ కేసులో ముగ్గురు షూటర్లను రాజస్థాన్‌లోని కోటాలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ముఠా కార్యకలాపాలు, ఆయుధాల రవాణా తీరుపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలలో సాధారణ రద్దీ

## సర్వదర్శనానికి 6 గంటలు

**తిరుమలలో సాధారణ స్థాయిలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 9 కంపార్ట్ మెంట్లలో భక్తులు.. మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న 83,745 మంది..ఒక్కరోజే రూ. 2.99 కోట్లుగా హుండీ ఆదాయం**

అక్షర న్యూస్. తిరుమల, తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ సాధారణ స్థాయిలో కొనసాగుతోంది. టైమ్ స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతోందని అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం నాటికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 9 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. క్యూలో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వారికి నిరంత రాయంగా పాలు, తాగునీరు, అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. రద్దీ సాధారణంగానే ఉన్నందున భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకుంటు న్నారని టీటీడీ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం నాడు మొత్తం 83,745 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరిలో 19,391 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. నిన్న శ్రీవారి హుండీ ద్వారా రూ. 2.99 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీటీడీ పేర్కొంది.

# దీపావళి వరకు..

(మొదటి పేజీ తరువాయి)

తాత్కాలికంగా విరమించాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు. పండుగ సమయంలో కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులతో గడపాలని ఆయన సూచించారు. నిరసనల్లో పాల్గొంటున్న యువత క్షేమం పట్ల వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అభిజీత్ పేర్కొన్నారు. తన కుటుంబంతో పాటు, ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్‌ల కుటుంబాలు కూడా ఆవేదనతో ఉన్నాయని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. మరోవైపు, దసరా పండుగను పురస్కరించుకుని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో రావణ, కుంభకర్ణ, ఇంద్రజిత్తుల దిష్టిబొమ్మలతో పాటు 30 అడుగుల భారీ బొద్దింక దిష్టిబొమ్మను కూడా దహనం చేయాలని రామ్‌లీలా కమిటీ నిర్ణయించింది. 'స్వచ్ఛ భారత్/స్వచ్ఛ ఢిల్లీ' కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిటీ వెల్లడించింది. ఈ విషయంపై స్పందించిన అభిజీత్ దీప్కే, తమ పార్టీకి ఉచిత ప్రచారం కల్పిస్తున్నందుకు రామ్‌లీలా కమిటీకి ధన్యవాదాలు తెలుపుతున్నామంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# ఇద్దరు బంగ్లాదేశీలకు..

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలపై ఇద్దరు బంగ్లాదేశ్ వలస కార్మికులకు సౌదీ అరేబియా ప్రభుత్వం మరణశిక్ష అమలు చేసింది. అక్టోబర్ 14న ఈ శిక్షను అమలు చేయగా, ఈ విషయంపై తమకు సౌదీ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసింది. సౌదీ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం నజ్రుల్ ఇస్లాం అబ్దుల్ బషీర్, సిటీ అక్తర్ (స్వీటీ అక్తర్) అనే ఇద్దరు బంగ్లాదేశీయులు మక్కాలోని మసీదులో 'ఫాహిషా' (లైంగిక అనైతిక చర్య)కు పాల్పడినట్లు తేలింది. నేరం తీవ్రత, పవిత్ర స్థలం, సమయం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఇస్లామిక్ చట్టంలోని తా'జీర్ (విచక్షణతో విధించే శిక్ష) కింద వారికి మరణశిక్ష విధించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ పేర్కొంది. అయితే, వారు చేసిన నిర్దిష్ట నేరం ఏమిటి? ఎప్పుడు జరిగింది.

విచారణ ఎలా సాగింది? వంటి వివరాలను మాత్రం సౌదీ అధికారులు వెల్లడించలేదు. జెద్దాలోని బంగ్లాదేశ్ కాన్సులేట్ నివేదిక ప్రకారం వీరిద్దరినీ 2023 ఆగస్టు ప్రారంభంలో అరెస్టు చేశారు. సైబర్‌క్రైమ్ చట్టం కింద నజ్రుల్‌ను, వ్యభిచారం ఆరోపణలపై స్వీటీని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరూ 'అల్ మజల్' అనే కంపెనీలో క్లీనర్లుగా పనిచేస్తున్నారు. సెప్టెంబర్ 30న సౌదీ అధికారులు పంపిన ఖైదీల జాబితాలో వీరి పేర్లు ఉన్నప్పటికీ, వారికి మరణశిక్ష విధించినట్లు ఎక్కడా ప్రస్తావించలేదు. సాధారణంగా ఇలాంటి నేరాలకు మరణశిక్ష విధించిన దాఖలాలు లేవని కాన్సులేట్ పేర్కొంది. మృతుడు నజ్రుల్ (20) బ్రాహ్మణ్ బరియాకు చెందిన ఓ పేద రైతు కుటుంబానికి చెందినవాడు. అప్పు చేసి కుటుంబం అతడిని 2022 నవంబర్‌లో సౌదీకి పంపింది. అక్టోబర్ 11న చివరిసారిగా కుటుంబంతో మాట్లాడాడు. అతడి మరణవార్త విన్న 65 ఏళ్ల అత్త అబేదా బేగం గుండెపోటుతో మరణించారు. స్వీటీ అక్తర్ తమ కుమారుడి భార్య కాదని, వారిద్దరూ ఒకేచోట పనిచేస్తున్నారని మాత్రమే తమకు తెలుసని నజ్రుల్ తండ్రి తెలిపారు. మరోవైపు, మృతురాలు స్వీటీ అక్తర్‌ది తంగైల్ ప్రాంతం. ఆమెకు విడాకులు కాగా, ఓ చిన్న కుమార్తె ఉంది. తనపై ఉన్న కేసు గురించి ఆమె కుటుంబానికి పెద్దగా చెప్పలేదు. రెండు నెలల్లో విడుదలవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది. తమ దేశ పౌరులకు మరణశిక్ష అమలు చేసే ముందు సమాచారం ఇవ్వకపోవడం వియన్నా ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని బంగ్లాదేశ్ ఆరోపిస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు, కేసు రికార్డులు అందించాలని సౌదీ అరేబియాను అధికారికంగా కోరింది. మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# రప్పా రప్పా అంటూ..

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత తదితరులు పాల్గొన్నారు. అమరవీరుల స్మారక పుస్తకాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. శాంతిభద్రతలు, అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పరస్పరం ముడిపడి ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో అలజడి, అశాంతి ఉంటే పెట్టుబడిదారులు ముందుకు రారని పేర్కొన్నారు. నేరం జరిగిన తర్వాత ఛేదించడం పోలీసుల సమర్థతకు నిదర్శనమైతే, నేరం జరగకుండా నివారించడమే అత్యుత్తమ పోలీసింగ్‌కు గుర్తు అని చెప్పారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పోలీసుల విధులు అత్యంత ఒత్తిడితో కూడుకున్నవని సీఎం పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని కాపాడుకోవాలని, యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు బాధతో, భయంతో వచ్చే ప్రజల సమస్యలను మానవత్వంతో పరిష్కరించాలని చెప్పారు. పోలీసు యూనిఫాం బాధితులకు భరోసానివ్వాలని, నేరస్థుల్లో భయం కలిగిస్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని అన్నారు. అర్ధరాత్రి మహిళ ఒంటరిగా నిర్భయంగా తిరగగలిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాధించినట్లనే గాంధీజీ మాటలను గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవించేలా, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేలా పోలీసులు పనిచేయాలని కోరారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. అమరవీరులకు అందించే నిజమైన నివాళి రాష్ట్రంలో మెరుగైన శాంతిభద్రతలను నెలకొల్పడమేనని పేర్కొన్నారు..

# ఆసియా పారా గేమ్స్‌లో రెండు స్వర్ణ పతకాలు

**లాంగ్ జంప్‌లో 7.11 మీటర్లు దూకి గోల్డ్..హైజంప్‌లో 2.04 మీటర్ల ఎత్తుతో కొత్త గేమ్స్ రికార్డు..అతడి బాల్యం, క్రీడా ప్రయాణం, పారాలింపిక్స్ విజయాలు ఎంతోమందికి స్ఫూర్తి**

అక్షర న్యూస్ ఇంటర్‌నెట్ డెస్క్: చిన్నప్పుడు జరిగిన ఒక ప్రమాదం అతడి జీవితాన్ని మార్చేసింది. ఆరేళ్ల వయసులోనే కుడిచేయిని కోల్పోయాడు. అయినా అతడి కలలు ఆగలేదు.. ఆత్మవిశ్వాసం తగ్గలేదు. ఎన్నో కష్టాలను దాటుకుంటూ క్రీడల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పుడు ఆసియా పారా గేమ్స్‌లో వరుసగా రెండు స్వర్ణ పతకాలు గెలిచి దేశం గర్వపడేలా చేశాడు. అతడే భారత పారా అథ్లెట్ నిషాద్ కుమార్. అతడి విజయగాథ ఎంతోమందికి స్ఫూర్తినిస్తోంది. జపాన్‌లోని నాగోయాలో జరుగుతున్న 2026 ఆసియా పారా గేమ్స్‌లో నిషాద్ కుమార్ అద్భుత ప్రదర్శన చేశాడు. సోమవారం పురుషుల ౹47 లాంగ్ జంప్ పోటీల్లో 7.11 మీటర్ల దూరం దూకి స్వర్ణ పతకం సాధించాడు. ఆ తర్వాత మంగళవారం హైజంప్ ౹47 విభాగంలో 2.04 మీటర్ల ఎత్తును విజయ వంతంగా అధిగమించి మరో బంగారు పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. అంతేకాదు, హైజంప్‌లో కొత్త గేమ్స్ రికార్డును నెలకొల్పాడు. ఒకే ఎడిషన్‌లో రెండు స్వర్ణాలు గెలవడం అతడి కెరీర్‌లో మరో గొప్ప మైలురాయిగా నిలిచింది. ఒకే ఆసియా పారా గేమ్స్ ఎడిషన్‌లో రెండు స్వర్ణ పతకాలు గెలిచిన మూడో భారత అథ్లెట్‌గా నిషాద్ కుమార్ నిలిచాడు. గత ఎడిషన్‌లో అంకుర్ ధామా పరుగుల పోటీల్లో రెండు స్వర్ణాలు సాధించగా, చేతులు లేకుండానే విలువిద్యలో అద్భుతాలు చేసిన శీతల్ దేవి కూడా రెండు బంగారు పతకాలు గెలిచింది. ఇప్పుడు నిషాద్ వారి సరసన చేరాడు. అతడి విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. రెండు స్వర్ణాలు గెలవడంతో పాటు రికార్డు సృష్టించ అతడి ప్రతిభకు నిదర్శనమని అభినందించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా జిల్లాకు చెందిన నిషాద్ కుమార్ చిన్నతనంలోనే తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొన్నాడు. కుటుంబానికి చెందిన పొలంలో గడ్డి కోసే యంత్రం తగలడంతో ఆరేళ్ల వయసులో అతడి కుడిచేయి కోల్పోయాడు. అయినా క్రీడలపై ఆసక్తిని వదులుకోలేదు. మొదట రెజ్లింగ్, అథ్లెటిక్స్‌పై ఆసక్తి పెంచుకున్న అతడు, తర్వాత హైజంప్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. సరైన శిక్షణ, నిరంతర సాధనతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు. నిషాద్ కుమార్ విజయాలు ఆసియా పారా గేమ్స్‌కే పరిమితం కాలేదు. టోక్యో 2020 పారాలింపిక్స్‌లో హైజంప్ ౹47 విభాగంలో రజత పతకం గెలిచాడు. పారిస్ 2024 పారాలింపిక్స్‌లోనూ మరో రజత పతకాన్ని సాధించాడు. ఇప్పుడు 2026 ఆసియా పారా గేమ్స్‌లో రెండు స్వర్ణాలతో తన స్థాయిని మరోసారి నిరూపించుకున్నాడు. చిన్ననాటి ప్రమాదం తన లక్ష్యాలకు అడ్డంకి కాదని అతడు తన విజయాలతో చాటిచెప్పాడు. వైకల్యాన్ని అధిగమించి పట్టుదలతో ముందుకు సాగితే అసాధ్యమనుకున్న లక్ష్యాలను కూడా సాధించవచ్చని నిషాద్ ప్రయాణం నిరూపిస్తోంది.

# గొడవలకు వైసీపీ కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అత్యంత శాంతియుతంగా, పారదర్శకంగా జరుగుతున్నా.. శాంతిభద్రతలు లోపించాయనే తప్పుడు ప్రచారానికి వైసీపీ తెరలేపిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని వర్మ అన్నారు. "గతంలో తమ పాలనలో నామినేషన్లు వేయకుండా బెదిరించడం, ఇళ్లలో గంజాయి ప్యాకెట్లు పెట్టి తప్పుడు కేసులు బనాయించడం వంటివి చేసిన చరిత్ర వైసీపీది. కానీ, మా ప్రభుత్వంలో అలాంటి బెదిరింపులకు తావులేదు. ప్రజాస్వామ్య విలువలపై టీడీపీకి ఉన్న నమ్మకానికి మాచర్ల నియోజకవర్గమే నిదర్శనం. గతంలో అదే మాచర్లలో టీడీపీ నేతలు బొండా ఉమా, బుద్ధా వెంకన్నలపై దాడులు జరిగాయి. కానీ, నేడు అదే ప్రాంతంలో వైసీపీ నేతలు ఎలాంటి ఇబ్బంది లేకుండా 36 నామినేషన్లు శాంతియుతంగా వేశారు. ఇదే మా సంస్కృతి" అని వర్మ వివరించారు. నగరిలో మాజీ మంత్రి రోజా తీరుపై వర్మ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల అధికారి కార్యాలయం వద్ద ఓ పోలీసు అధికారిపై దాడి చేసి, గుండెలపై చేయి వేసి నెట్టడం రౌడీయిజం కాదా అని ప్రశ్నించారు. "ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అభ్యర్థితో పాటు ముగ్గురు, నలుగురు మాత్రమే లోపలికి వెళ్లాలి. కానీ, నిబంధనలు ఉల్లంఘించి దౌర్జన్యంగా ప్రవర్తించారు. మహిళా నాయకులే ఇలా ఉంటే మిగతా వారి పరిస్థితి ఏంటి?" అని ఆయన నిలదీశారు. అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారమే పనిచేస్తున్నారని, వారి విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

చంద్రబాబు నాయుడు గ్రామ స్థాయి నుంచి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని నమ్ముతారని, బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటే.. జగన్ కోర్టుల ద్వారా దానిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని వర్మ ఆరోపించారు. 'చెప్పింది చేస్తాం' అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల సంపూర్ణ మద్దతు తమకే ఉందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో పోలీసు వ్యవస్థ బలంగా పనిచేస్తోందని, వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా స్థానిక ఎన్నికలు ప్రశాంతంగానే ముగుస్తాయని ఆయన పునరుద్ఘాటించారు.

# కడపలో వైసీపీకి ఎదురుదెబ్బ!

(మొదటి పేజీ తరువాయి)

పరిణామాల ప్రకారం... ప్రొద్దుటూరు, బద్వేల్, జమ్మలమడుగు, రాయచోటి, రాజంపేట, కమలాపురం మున్సిపల్ ఛైర్మన్ పీఠాలను టీడీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. ముఖ్యంగా రాయచోటిలోని మొత్తం 44 వార్డులను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకోవడం విశేషం. మిత్రపక్షమైన బీజేపీకి ఎర్రగుంట్ల మున్సిపాలిటీని కేటాయించి కూటమి ఐక్యతను చాటుకుంది. అంతేకాకుండా, జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల మున్సిపాలిటీపై కూడా టీడీపీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. అయితే, ఈ ఏకగ్రీవాలపై వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. అధికార కూటమి అక్రమాలు, దౌర్జన్యాలతో తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుందని, కొన్నిచోట్ల నామినేషన్ పత్రాలను అక్రమంగా తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దాడులు, బెదిరింపులతో తమను ఎన్నికల నుంచి తప్పించలేరని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ విజయాలపై కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి స్పందిస్తూ... ఉమ్మడి కడప జిల్లాలో ప్రజలు సరికొత్త రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పరిణామాలు చూస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు కడప జిల్లా రాజకీయ సమీకరణాల్లో కీలక మార్పులకు సంకేతంగా నిలుస్తున్నాయి.

# నన్ను క్షమించండి!

(మొదటి పేజీ తరువాయి)

కేతిరెడ్డి, భోగాతి నారాయణ రెడ్డిలను అస్సలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫ్యాక్షన్ గొడవలకు, ప్రలోభాలకు దూరంగా ఉండాలని ప్రజలకు ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... "భోగాతి నారాయణ రెడ్డి నాకు అత్యంత సన్నిహితుడై నప్పటికీ, రాజకీయాల విషయంలో ఆయన్ను నమ్మొద్దు. గతంలో ఫ్యాక్షన్ రాజకీయాల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో కుటుంబాలు నాశనమయ్యాయి. ఆ నష్టాన్ని తలుచుకుంటే ఇప్పుడు కూడా బాధ కలుగుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను చేసిన తప్పులకు ప్రజలు క్షమించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నాయకుల మధ్య ఉండే వ్యక్తిగత విభేదాలు శత్రుత్వానికి దారితీయకూడదని, వాటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని జేసీ అన్నారు. "నాయకులు రాజకీయంగా పోటీ పడండి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో తలపడండి. అంతేగానీ, అనవసర గొడవల్లోకి ప్రజలను లాగవద్దు. ఎన్నికల ద్వారానే ప్రజల మద్దతు పొందండి" అని ఆయన నాయకులకు సూచించారు. నాయకుల మధ్య వివాదాలతో సామాన్యులు నష్టపోకూడదనేదే తన ఉద్దేశమని జేసీ స్పష్టం చేశారు.

# వైసీపీ నేతల ఆస్తులే..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయని అవినాశ్ రెడ్డి తెలిపారు. నాలుగు రోజుల క్రితం పులివెందులలో ఓ చికెన్ సెంటర్‌ను తగలబెట్టారని, ఈ ఘటనలో టీడీపీ నేతలు విజయ్ కుమార్ రెడ్డి, షమీర్‌ల ప్రమేయం స్పష్టంగా ఉన్నప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అలాగే, కౌన్సిల్ అభ్యర్థి నిరంజన్ రెడ్డికి చెందిన చెక్ బుక్కులను కూడా కాల్చివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల గురించి స్పష్టమైన సమాచారం ఉన్నా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఘటనల సమయంలో పోలీసులు అక్కడే ఉండి హింసను ప్రోత్సహిస్తున్నారనే అనుమానం కలుగుతోందని అన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద జరిగిన ఘటనకు సంబంధిం చి 900కి పైగా కేసులు నమోదు చేశారని, సంబంధం లేని వారిని కూడా అరెస్టు చేస్తున్నారని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. భయాందోళనలు సృష్టిస్తే వైసీపీ కార్యకర్తలు ప్రచారానికి రారని అధికార పక్షం భావిస్తోందని విమర్శించారు. పోలీసు, పరిపాలన యంత్రాంగంతో ఈ విధమైన బుల్డోజర్ పాలన అవసరమా? అని ఆయన ప్రశ్నించారు. ఓ ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టే ప్రయత్నం చేయడం, అభివృద్ధి పనుల కోసం కేటాయించిన బైక్‌ను తగలబెట్టడం వంటి ఘటనలు కూడా జరిగాయని చెప్పారు. అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసి, ప్రచారం చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# టెర్రరిస్టులకు నిధులు..

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. తజికిస్థాన్ రాజధాని దుషాంబేలో నిర్వహించిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) దేశాల ప్రభుత్వాధినేతల మండలి సమావేశంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన రాజ్‌నాథ్ సింగ్.. ఉగ్రవాదులకు నిధులు సమకూర్చేవారు, వారికి మద్దతుగా నిలిచేవారు, ఆశ్రయం కల్పించే శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఉగ్రవాదం కేవలం అమాయకుల ప్రాణాలను బలి తీసుకోవడమే కాకుండా, విదేశీ పెట్టుబడులు, అంతర్జాతీయ వాణిజ్యానికి తీవ్ర ఆటంకంగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సమాజాన్ని తీవ్రవాదం వైపు మళ్లించి, యువత ఉజ్వల భవిష్యత్తును, అవకాశాలను దెబ్బతీస్తుందని ఆయన వివరించారు. పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి ఇషాక్ దార్ సమక్షంలోనే రాజ్‌నాథ్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా, భారత్ ఆతిథ్యమివ్వనున్న తొలి 'ఎస్‌సీవో సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్'కు సభ్య దేశాలన్నింటినీ రాజ్‌నాథ్ సింగ్ సాదరంగా ఆహ్వానించారు. సభ్య దేశాల మధ్య ప్రజల సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, ప్రాచీన నాగరికతలు, కళలు, సాహిత్యం, సంప్రదాయాల విశిష్టతను ప్రపంచ వేదికపై చాటిచెప్పడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో ఈ ఫోరమ్‌ను ప్రతిపాదించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# 'చెప్పాం..చేస్తున్నాం'

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని, అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజల ఆశీర్వాదం పొందాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తుచేశారు. 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమగ్రంగా వివరించాలని ఆయన నేతలకు పిలుపునిచ్చారు. కూటమిలోని జనసేన, బీజేపీ పార్టీలతో పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాఫీగా, సామరస్యపూర్వకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిత్రధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని, జనసేన, బీజేపీలకు కేటాయించిన స్థానాల్లో కూడా రెబెల్స్ లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నొక్కిచెప్పారు. టికెట్లు ఆశించి భంగపడిన నేతలకు భవిష్యత్తులో నామినేటెడ్ పదవుల ద్వారా న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి రెబెల్స్‌గా నామినేషన్లు వేస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి వారు వెంటనే తమ నామినేషన్లను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. ప్రజలకు సేవ చేసే మంచి అభ్యర్థులను ఎంపిక చేయాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

# సుప్రీం ఆదేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలలో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేసి గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ... నామినేషన్ల ప్రక్రియలో వైసీపీ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. తమ వారిని నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకోవడం, గందరగోళం సృష్టించడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు. అదే సమయంలో టీడీపీ నేతలు సులభంగా నామినేషన్లు వేసేందుకు పోలీసులు సహకరించారని విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసి, నోటీసులు జారీ చేస్తున్నారని పెద్దిరెడ్డి ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డిని ఐదు కేసుల్లో ఏ-1గా చేర్చారని ఆయన తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కేసులు పెట్టినా తమ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు జోక్యంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామని, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించి, అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# మా దేశంలో అస్థిరతకు..

(మొదటి పేజీ తరువాయి)

చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది. "దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం" అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌ను ప్రస్తావిస్తూ "డోభాల్ డాక్ట్రిన్"ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001-2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు. భారత్ అణు విధానాన్ని కూడా జమిల్ తీవ్రంగా విమర్శించారు. భారత్ ప్రకటించిన 'నో ఫస్ట్ యూజ్' (మొదటగా అణ్వస్త్రాలను ప్రయోగించం) విధానం కేవలం ఒక దౌత్యపరమైన బూటకమని కొట్టిపారేశారు. గతేడాది 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత్.. అణు, సంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల బ్రహ్మోస్ క్షిపణులను ఉపయోగిం చిందని ఆరోపించారు. పురాణాలను జాతీయ శక్తితో ముడిపెట్టే ప్రమాదకరమైన భావజాలం భారత సైనిక ఆలోచనా విధానంలో ఉందన్నారు.

# అమరవీరుల..

(మొదటి పేజీ తరువాయి)

స్మారక పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. సమాజ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ ఏడాది 155 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. తీసుకుంటోందని సీఎం వెల్లడించారు. 4,773 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని, మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. మిగిలిన ఖాళీలను విడతలవారీగా భర్తీ చేస్తామని, 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను పూర్తి చేస్తామని ప్రకటించారు. 112 మంది డీఎస్పీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమించినట్లు వివరించారు. పోలీసు అమరవీరుల ఎక్స్‌గ్రేషియాను హోదా ఆధారంగా కోటి రూపాయలకు పైగా పెంచామని చెప్పారు. పోలీసు సిబ్బంది పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత డ్రగ్స్‌కు బానిసలవడం ఆందోళనకరమని రేవంత్ రెడ్డి అన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఈ విషయంలో పోలీసు శాఖ పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. ఆహార కల్తీని నియంత్రించేందుకు టీజీ సేఫ్ ద్వారా కఠిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్లకు బాధ్యతలు అప్పగించడం సాహసోపేత నిర్ణయమని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరస్థులతో స్నేహంగా ఉండటం కాదని సీఎం స్పష్టం చేశారు. బాధితులు, సామాన్యులు, అమాయకుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే.. నేరస్థులు, భూకబ్జాదారులు, డ్రగ్స్ వ్యాపారులపై కఠినంగా ఉండాలని పోలీసులకు సూచించారు. అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# తుది జాబితా..

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులను అడ్డుకుంటు న్నారనే ఆరోపణలు, విజ్ఞప్తులపై విచారణ జరిపిన కోర్టు.. స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ బాధ్యత రాష్ట్ర ఎన్నికల సంఘానిదే అని స్పష్టం చేసింది. నామినేషన్లు దాఖలు చేయలేకపోయిన అభ్యర్థుల కోసం సమయాన్ని పొడిగించేలా చర్యలు తీసుకోవాలని, పోటీ చేసేందుకు కనీసం 48 గంటల గడువు కల్పించాలని ఆదేశించింది. నామినేషన్లు వేయలేని వారి కోసం ఏం చేయాలనే దానిపై అక్టోబర్ 22వ తేదీలోగా ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అభ్యర్థుల మనస్సుల్లో ఉన్న భయాలు, అపోహలను తొలగించేలా జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా కేంద్రాల్లో నామినేషన్లు దాఖలు చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించింది. నామినేషన్లు దాఖలు చేసే ప్రతీ అభ్యర్థికి, వారి ప్రతిపాదకులకు తగిన పోలీసు భద్రత కల్పించాలని డీజీపీని ఆదేశించింది. శాంతిభద్రతలను కాపాడుతూ అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేసింది. పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా విడుదల ప్రక్రియను అక్టోబర్ 25 వరకు వాయిదా వేయాలని ఆదేశించింది. కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుపై తీసుకున్న చర్యలతో కూడిన నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ వ్యవహారంపై తదుపరి విచారణను సుప్రీంకోర్టు అక్టోబర్ 27 వాయిదా వేసింది. ఎన్నికల్లో పోటీ చేసే హక్కు రాజ్యాంగబద్ధమైనదని, నామినేషన్లను అడ్డుకుంటున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు చూస్తూ ఊరుకోదని జస్టిస్ బాబ్జి జస్టిస్ మోహన ధర్మ స్పష్టం చేసింది. రాజ్యాంగం కల్పించిన న్యాయసమీక్ష అధికారం కింద పారదర్శక వాతావరణం కోసం ఈ ఆదేశాలు ఇస్తున్నా మన్నారు. లా అండ్ ఆర్డర్ కాపాడుతూ, పోలీసులు అధికారులు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది నిర్ణయాలు తీసుకుని, తదనుగుణంగా కొత్త ఏర్పాట్లు చేయనుంది. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అత్యున్నత న్యాయస్థానం కోరింది.

# అమెరికా నుంచి..

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకోవాలని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రధాని నరేంద్ మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక సోషల్ మీడియా పోస్టులో తన అభిప్రాయాలను పంచుకున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొచ్చిన నూతన విధానాల కారణంగా ఇప్పటికే 12,700 మందికి పైగా భారతీయ ఐటీ నిపుణులు స్వదేశానికి తిరిగి వచ్చారని, ఈ సంఖ్య ఇంకా పెరుగుతోందని విజయసాయి రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. ఇది కేవలం రివర్స్ మైగ్రేషన్ కాదని, ఎంతో విలువైన ప్రపంచ స్థాయి అనుభవం, మేధో సంపద తిరిగిరావడంగా చూడాలని ఆయన అన్నారు. ఈ పరిణామం భారత్‌కు ఒక గొప్ప అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఒక వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించాలని కోరారు.

## గ్రాట్యుటీపై పన్ను మినహాయింపు ఎలా వర్తిస్తుంది?




ప్రైవేట్ ఉద్యోగుల ముఖ్యమైన ప్రయోజనం గ్రాట్యుటీపై పన్ను మినహాయింపు రూ.20 లక్షల పరిమితిపై ఉన్న సందిగ్ధతకు ఈ కథనం స్పష్టతనిస్తుంది. ఈ మినహాయింపు ఒక ఉద్యోగికి మొత్తం కెరీర్‌కు వర్తిస్తుందని, ప్రతి కంపెనీకి విడిగా కాదని నిపుణులు చెబుతున్నారు. గ్రాట్యుటీ లెక్కింపు, అర్హత, చెల్లింపుల చట్టం, గత మినహాయింపులను ట్రాక్ చేయాల్సిన ప్రాముఖ్యతను వివరిస్తుంది.

ప్రైవేట్ ఉద్యోగులు పదవీ విరమణ సమయంలో పొందే ముఖ్యమైన ఆర్థిక ప్రయోజనాల్లో గ్రాట్యుటీ ఒకటి. అయితే గ్రాట్యుటీపై పన్ను మినహాయింపు విషయంలో చాలా మందికి సందేహాలు ఉంటాయి. ముఖ్యంగా ఉద్యోగాలు మారుతూ ఉండే ఉద్యోగులు రూ.20 లక్షల పన్ను మినహాయింపు ప్రతి కంపెనీకి వేర్వేరుగా వర్తిస్తుందా? లేక మొత్తం కెరీర్‌కు ఒక్కసారేనా? అనే ప్రశ్నలు ఎక్కువగా అడుగుతున్నారు. పన్ను నిపుణుల ప్రకారం ఈ మినహాయింపు ప్రతి యజమానికి విడిగా కాకుండా ఉద్యోగి మొత్తం కెరీర్‌కు కలిపి వర్తిస్తుంది.

గ్రాట్యుటీ అనేది యజమాని తన ఉద్యోగికి సేవలకు గుర్తింపుగా ఇచ్చే పదవీ విరమణ ప్రయోజనం. ఇది 1972 గ్రాట్యుటీ చెల్లింపుల చట్టం కింద అమలులో ఉంటుంది. ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు, రాజీనామా చేసినప్పుడు, లేదా మరణం, అంగవైకల్యం వంటి పరిస్థితుల్లో ఈ మొత్తాన్ని చెల్లిస్తారు. సాధారణంగా ఒకే సంస్థలో కనీసం ఐదు సంవత్సరాల నిరంతర సేవ పూర్తి చేసిన ఉద్యోగులు గ్రాట్యుటీకి అర్హులు అవుతారు. అయితే నిర్ణీత కాల ఉద్యోగులు (ఖీజులు), కాంట్రాక్ట్ కార్మికులకు కొన్ని ప్రత్యేక నిబంధనలు వర్తిస్తాయి.

గ్రాట్యుటీ లెక్కింపు కోసం సాధారణంగా ఈ ఫార్ములాను ఉపయోగిస్తారు

గ్రాట్యుటీ = (చివరి జీతం ఐ 15 ఐ సేవా సంవత్సరాలు)¸ 26

ఇక్కడ చివరి జీతంలో బేసిక్ జీతం, డీఏ కలిపి పరిగణిస్తారు. ప్రతి సేవా సంవత్సరానికి 15 రోజుల జీతాన్ని ఆధారంగా తీసుకుంటారు.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10(10) ప్రకారం రూ.20 లక్షల వరకు గ్రాట్యుటీపై పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ ఇది ప్రతి ఉద్యోగానికి కొత్తగా లభించే పరిమితి కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక ఉద్యోగి గతంలో ఏదైనా సంస్థలో గ్రాట్యుటీ మినహాయింపును ఇప్పటికే వినియోగించుకుని ఉంటే, తదుపరి ఉద్యోగంలో మిగిలిన పరిమితి మాత్రమే వర్తిస్తుంది. ఉదాహరణకు ఒక ఉద్యోగి మొదటి కంపెనీలో రూ.8 లక్షల గ్రాట్యుటీపై పూర్తి పన్ను మినహాయింపు పొందాడనుకుందాం.

తర్వాత మరో సంస్థలో పదవీ విరమణ సమయంలో రూ.18 లక్షల గ్రాట్యుటీ పొందితే, అతనికి మిగిలిన మినహాయింపు రూ.12 లక్షలు మాత్రమే ఉంటుంది. అంటే మిగిలిన రూ.6 లక్షలపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అందువల్ల ఉద్యోగులు తమ గత సంస్థల నుండి పొందిన గ్రాట్యుటీ, క్లెయిమ్ చేసిన పన్ను మినహాయింపుల వివరాలను భద్రంగా ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ఉద్యోగ మార్పులు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఈ అవగాహన ఎంతో అవసరమని చెబుతున్నారు.

## ఆధార్ కార్డు వినియోగించేవారికి బిగ్ అలర్ట్.. యాప్ సేవలు బంద్..




కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎంఆధార్ యాప్‌ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ యాప్ స్థానంలో వచ్చిన కొత్త ఆధార్ యాప్‌ను అందరూ ఉపయోగించాలని సూచించింది. ఇక నుంచి అందరూ కొత్త యాప్‌ను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. కొత్త యాప్ రావడం తో పాత యాప్‌ను నిలిపివేసింది.

ఆధార్ కార్డు ఉన్నవారికి బిగ్ అలర్ట్. యూఐడీఏఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంఆధార్ యాప్‌ను పూర్తిగా నిలిపివేసింది. యాప్ సేవలను పూర్తిస్థాయిలో నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి కొత్త ఆధార్ యాప్‌ను మాత్రమే ఉపయోగించాలని సూచించింది. కొత్త ఆధార్ యాప్ అందరూ వాడాలని యూఐడీఏఐ సిఫార్సు చేసింది. కొత్త యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది. కేంద్రం గత ఏడాది డిసెంబర్‌లో ఆధార్ కొత్త యాప్‌ను ప్రారంభించింది. ఆ యాప్‌లో అన్నీ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఎంఆధార్ యాప్ సేవలను నిలిపివేశారు.

కొత్త ఆధార్ యాప్

"ఎంఆధార్ యాప్ త్వరలో నిలిపివేయబడుతోంది. ఇప్పుడు కొత్త ఆధార్ యాప్‌తో మరింత స్మార్ట్, వేగవంతం, సురక్షితమైన డిజిటల్ ప్రయాణాన్ని అనుభవించండి. సురక్షితమైన ాు= ఆధారిత ఆధార్ షేరింగ్ నుండి మెరుగైన గోప్యతా నియంత్రణలు, ఆధార్ సేవలకు నిరంతరాయ యాక్సెస్ వరకు.. మీ డిజిటల్ గుర్తింపు అనుభవాన్ని సరళతరం చేయడానికి ఈ కొత్త యాప్ రూపొందించబడింది. ఆధార్ యాప్‌ను ఇప్పుడే డౌన్‌లోడ్ చేసుకోండి" అంటూ యూఐడీఏఐ పేర్కొంది.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే..

ఈ ఏడాది జనవరి 28న ఆధార్ యాప్ కొత్త వెర్షన్‌ను కేంద్రం విడుదల చేసింది. ఇందులో మరిన్ని ఫీచర్లను జోడించింది. ఈ యాప్‌లో మీరు ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా వివరాలను అప్డేట్ చేసుకోవచ్చు. అంతేకాకుండా మీ ఆధార్‌లో ఏ వివరాలు అయితే అవసరమో వాటిని మాత్రమే ఇతరులతో షేర్ చేసుకోవచ్చు. గతంలో ఆధార్ కార్డులను డిజిటల్‌గా నిల్వ చేసుకునేందుకు ఎంఆధార్ యాప్ ఉపయోగించేవారు. అయితే ఈ యాప్ ద్వారా ఎలాంటి సమాచారాన్ని అప్డేట్ చేసుకోవడం కుదరదు. కొత్త ఆధార్ యాప్‌లో అన్నీ సేవలు ఒకేచోట లభిస్తున్నాయి. దీంతో ఎంఆధార్ యాప్‌ను నిలిపివేశారు. అయితే కొత్త యాప్‌లో క్యూఆర్ కోడ్ గుర్తింపు ధృవీకరణ ఫీచర్ అందుబాటులో ఉంది. అంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఆధార్ ధృవీకరణ పూర్తవుతుంది. దీంతో మీరు జిరాక్స్ కాపీ ఇవ్వాల్సిన అవసరం లేకుండా ఆధార్ యాప్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. మీరు సిమ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్, హోటళ్లు, దేవాలయాల్లో అవసరమైన చోట సులువుగా ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయొచ్చు.

## ఇక హైవేలపై హైటెక్ సైన్ బోర్డులు.. వీటితో ఇన్ని ప్రయోజనాలా?

హైవేల వెంట టోల్ ప్లాజాలు, ట్రక్ పార్కింగ్ స్థలాలు, విశ్రాంతి ప్రాంతాలు, వే ప్రారంభ/ముగింపు పాయింట్ల వద్ద %QR% కోడ్ బోర్డులను ఏర్పాటు చేస్తారు. ఇది ప్రయాణికు వారి ప్రయాణ సమయంలో సహాయపడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సమాచారాన్ని అందిస్తుంది. హైవే భద్రతను పెంచుతుంది..

దేశవ్యాప్తంగా హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయబోతోంది. కొత్త హైవేలు నిర్మించడమే కాకుండా ప్రభుత్వం పాత రోడ్లను అప్‌గ్రేడ్ చేసి, వాటికి హైటెక్ సౌకర్యాలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా హైవేలను మరింత స్మార్ట్‌గా మార్చే దిశగా భారత జాతీయ రహదారుల అథారిటీ ఇప్పుడు ఒక పెద్ద అడుగు వేయాలని నిర్ణయించింది. త్వరలో హైవేలపై %QR% కోడ్‌లను కలిగి ఉన్న హైటెక్ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. ఒక ప్రయాణికుడు ఈ %ాు=% కోడ్‌లను తమ మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేసినప్పుడల్లా వారికి అవసరమైన పూర్తి సమాచారం తక్షణమే అందుతుంది. హైవేల వెంట టోల్ ప్లాజాలు, ట్రక్ పార్కింగ్ స్థలాలు, విశ్రాంతి ప్రాంతాలు, వే ప్రారంభ/ముగింపు పాయింట్ల వద్ద %ాు=% కోడ్ బోర్డులను ఏర్పాటు చేస్తారు. ఇది ప్రయాణికు వారి ప్రయాణ సమయంలో సహాయపడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సమాచారాన్ని అందిస్తుంది. హైవే భద్రతను పెంచుతుంది.

ప్రస్తుతం ప్రజలు తమ ప్రయాణాల గురించి సమాచారం కోసం ఇంటర్నెట్‌లో శోధిస్తారు. కొన్నిసార్లు, అత్యవసర నంబర్‌లు లేదా ఇతర సమాచారం కోసం శోధిస్తున్నప్పుడు వారు సైబర్ మోసానికి గురవుతారు. కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అంత సమాచారాన్ని పొందడం డ్రైవర్లకు గొప్ప ప్రయోజనం చేకూరుస్తుంది. హైవే సైన్ బోర్డుపై %ాు=% కోడ్‌ను స్కాన్ చేయడం వల్ల మీకు హైవే, దానిలోని అన్ని సౌకర్యాల సమాచారం పొందవచ్చు. ఈ సంకేతాలను స్కాన్ చేయడం వల్ల ప్రయాణికులకు హైవే ప్రాజెక్ట్ గురించి కీలక సమాచారం లభిస్తుంది. హైవే నంబర్, రోడ్డు పొడవు, అది ఎప్పుడు నిర్మించారు? ప్రస్తుతం మరమ్మత్తులో ఉందా లేదా అనేది. ముఖ్యమైన ఫోన్ నంబర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. కోడ్‌ను స్కాన్ చేయడం వల్ల హైవే పెట్రోల్, టోల్ మేనేజర్, ప్రాజెక్ట్ ఇంజనీర్, 1033 అత్యవసర హెల్ప్‌లైన్, %NHAI% కార్యాలయాల నంబర్‌లు మీకు లభిస్తాయి.




అదనంగా %ాు=% కోడ్ సమీపంలోని సౌకర్యాల గురించి సమాచారాన్ని కూడా అందిస్తుంది. ఉదాహరణకు ఆసుపత్రులు, పెట్రోల్ పంపులు, విశ్రాంతి గదులు, పోలీస్ స్టేషన్లు, హోటళ్ళు, రెస్టారెంట్లు, టోల్ ప్లాజాల స్థానం, దూరం. %QR% కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాత ట్రక్ పార్కింగ్, పంక్చర్ రిపేర్, ఇ-ఛార్జింగ్ స్టేషన్ల చిరునామా, స్థానం మీ మొబైల్ ఫోన్‌లో కూడా కనిపిస్తాయి.

## సీనియర్లకు ఇదే బెస్ట్ ఆప్షన్.. ఏకంగా 8.15 శాతం వడ్డీ.. రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది?

రిస్క్ లేని స్థిరమైన ఆదాయం కోసం చూస్తున్నారా? సీనియర్ సిటిజన్లకు పలు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు గరిష్ఠ వడ్డీ రేటు అందిస్తున్నాయి. ఏకంగా 8.15 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే వడ్డీ రేట్లను మరోసారి యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశంగా చెప్పవచ్చు. రూ.5లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత ఎంతొస్తుందో తెలుసుకుందాం.

60 సంవత్సరాల వయసు దాటిన సీనియర్ సిటిజన్లు సాధారణంగా ఎలాంటి రిస్క్ లేని స్థిరమైన ఆదాయం అందించే మార్గాల కోసం చూస్తారు. పదవీ విరమణ తర్వాత అందే నగదుతో తమ అవసరాలకు సరిపడా నెల నెలా ఆదాయం వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలనుకుంటారు. అందులో చాలా మంది బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకుంటారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాదిలో రెపో రేటును భారీగా కోత పెట్టింది. ఆ తర్వాత యథాతథంగా కొనసాగిస్తోంది. దీంతో చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను తగ్గించాయి. ఇప్పుడు అధిక వడ్డీ కోరుకునే వారికి పలు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు అధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 3 సంవత్సరాల మెచ్యూరిటీ టెన్యూర్ గల ఫిక్స్?డ్ డిపాజిట్లప గరిష్టంగా 8.15 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ టెన్యూర్‌పై ఒక సీనియర్ సిటిజన్ రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి అసలు, వడ్డీ కలిపి రూ. 6,21,830 వరకు వస్తాయి.



కూరగాయలు కోసే కత్తితో తల్లి గొంతు కోసి.. ఈడ్చుకెళ్లి బయట పడేసి.. టీవీ చూస్తూ కూర్చున్న కొడుకు.. కారణమదేనా?

స్లైస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 18 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు టెన్యూర్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ అందిస్తోంది. ఇందులో సీనియర్ సిటిజన్ రూ.5 లక్షలు జమ చేస్తే 3 ఏళ్ల నాటికి చేతికి అసలు వడ్డీ కలిపి రూ. 6,15,850 వరకు వస్తుంది.

జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం 2 ఏళ్ల నుంచి 3 సంవత్సరాల వరకు మెచ్యూరిటీ ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఏకంగా 8 శాతం వడ్డీ ఇస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే సీనియర్ సిటిజన్లకు ఈ వడ్డీ వర్తిస్తుంది. మరి 3 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత అసలు, వడ్డీ మొత్తం రూ. 6,19,600 వరకు వస్తాయి.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం 3 ఏళ్ల టర్మ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.50 శాతం మేర వడ్డీ అందిస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేసినట్లయితే మెచ్యూరిటీ తర్వాత చేతికి మొత్తం రూ. 6,12,000 పైన అందుతాయి.

చాలా మంది స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెనకడుగు వేస్తారు. అయితే, వీటిల్లోనూ డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత బీమా కవరేజీ ఉంటుంది. రూ. 5 లక్షల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

## దేశంలో మొట్టమొదటి క్రెడిట్ కార్డు ఏ బ్యాంకు జారీ చేసిందో తెలుసా..? 45 ఏళ్ల చరిత్ర!

దేశంలో మొట్టమొదటి క్రెడిట్ కార్డు ఏ బ్యాంకు జారీ చేసిందో తెలుసా..? 45 ఏళ్ల చరిత్ర!

ఇటీవలి రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం.. భారతదేశంలో 110 మిలియన్లకు పైగా క్రెడిట్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డులు సాధారణ కార్డులు, ట్రావెల్ కార్డులు, జీవనశైలి కార్డులు, ఇంధన కార్డులు, సెక్యూర్డ్ కార్డులు, యూపీఐ కార్డుల వరకు ఉంటాయి. వినియోగదారులు వారి అవసరాలు..

ఈ రోజుల్లో చాలా మంది ఉద్యోగస్తులు క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. నెలాఖరు అయినా లేదా కొనుగోలు అయినా, వారు వాటిని ఉపయోగిస్తారు. క్రెడిట్ కార్డులు చాలా మందికి జీవితాన్ని సులభతరం చేశాయి. కానీ భారతదేశంలో క్రెడిట్ కార్డులు ఎప్పుడు ప్రవేశపెట్టబడ్డాయో, ఏ బ్యాంకు మొదటి క్రెడిట్ కార్డును జారీ చేసిందో మీకు తెలుసా? 1980లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మొదటి క్రెడిట్ కార్డును జారీ చేసినప్పుడు భారతదేశంలో క్రెడిట్ కార్డ్ ప్రయాణం ప్రారంభమైంది. దీనిని సెంట్రల్ కార్డ్ అని పిలిచేవారు. ఇది వీసా నెట్‌వర్క్ కింద ఉండేది. అప్పటి నుండి చెల్లింపు వ్యవస్థ %ఖూ×%-లింక్డ్ డిజిటల్ కార్డుల నుండి నేటి వరకు గణనీయంగా అభివృద్ధి చెందింది.

దేశంలో 110 మిలియన్లకుపైగా క్రెడిట్ కార్డులు:

ఇటీవలి రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం..

భారతదేశంలో 110 మిలియన్లకు పైగా క్రెడిట్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డులు సాధారణ కార్డులు, ట్రావెల్ కార్డులు, జీవనశైలి కార్డులు, ఇంధన కార్డులు, సెక్యూర్డ్ కార్డులు, యూపీఐ కార్డుల వరకు ఉంటాయి. వినియోగదారులు వారి అవసరాలు, ప్రాధాన్యతల ఆధారంగా కార్డులను ఎంచుకుంటారు.

పెద్ద బ్యాంకుల నుండి చిన్న ఫైనాన్స్ బ్యాంకుల వరకు.. గతంలో పెద్ద బ్యాంకులు అధిక క్రెడిట్ స్కోర్లు ఉన్న వ్యక్తులకు మాత్రమే క్రెడిట్ కార్డులను జారీ చేసేవి. కానీ ఇప్పుడు %ూఖ% స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వంటి చిన్న ఫైనాన్స్ బ్యాంకులు కూడా క్రెడిట్ కార్డులను జారీ చేస్తున్నాయి. భారతదేశంలో క్రెడిట్ కార్డ్ కస్టమర్ల ప్రొఫైల్ గత కొన్ని సంవత్సరాలుగా గణనీయంగా విస్తరించింది. గతంలో ఇది పెద్ద బ్యాంకుల కోసం ప్రత్యేకంగా ఒక ఉత్పత్తి. కానీ ఇప్పుడు ఇది అన్ని విభాగాలలో అందుబాటులో ఉంది. చిన్న ఫైనాన్స్ బ్యాంకులు కూడా కార్డులను జారీ చేస్తున్నాయి. టైర్-2, టైర్-3 నగరాల్లో కొత్త కస్టమర్లను చేరుకుంటున్నాయి.

క్రెడిట్ కార్డ్ ప్రయాణ చరిత్ర:

1980: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మొదటి క్రెడిట్ కార్డును జారీ చేసింది.




1990–2000: 1991 ఆర్థిక సరళీకరణ ప్రపంచ బ్యాంకింగ్ సంస్థలు భారతదేశంలోకి ప్రవేశించడానికి అనుమతించింది. ఈ కాలంలో బీమా, మోసానికి జీరో బాధ్యత, రివార్డ్ పాయింట్ వ్యవస్థ వంటి లక్షణాలు ప్రవేశపెట్టాయి.

2000–2010: ఇంటర్నెట్ విప్లవంతో క్రెడిట్ కార్డులు ఆన్‌లైన్ షాపింగ్‌లో కీలక భాగంగా మారాయి. IRCTC (2002), (2005), మరియు (2007) కార్డు చెల్లింపులను సాధారణ పద్ధతిగా మార్చాయి.

2010–2020: %చీూజ×% 2012లో %=భూఖఎ%ని ప్రారంభించింది. ఇది టైర్-2, టైర్-3 నగరాల్లో కార్డుల పరిధిని పెంచింది.

2020 తర్వాత: సెప్టెంబర్ 2022 నాటికి మార్కెట్లో 100 మిలియన్ కార్డులు ఉన్నాయి. అలాగే మే 2025 నాటికి, బ్యాంకింగ్ వ్యవస్థలో 111.2 మిలియన్ యాక్టివ్ క్రెడిట్ కార్డులు ఉన్నాయి.

## భారతీయ రైళ్లలో సీట్లు నీలం రంగులోనే ఎందుకు ఉంటాయో తెలుసా?

రైలు సీట్లు నీలం రంగులో ఎందుకు ఉంటాయి: ప్రతిరోజూ లక్షలాది మంది భారతీయ రైల్వేలో ప్రయాణిస్తారు. అది సుదూర ఎక్స్‌ప్రెస్ రైలు అయినా, రోజువారీ ప్యాసింజర్ రైలు అయినా, దాదాపు ప్రతి కోచ్‌లో ఒక విషయం సాధారణంగా కనిపిస్తుంది. అదే సీట్ల నీలం రంగు. బహుశా మీరు రైలులో ప్రయాణిస్తున్నప్పుడు, రైల్వే తన సీట్లకు నీలం రంగును ఎందుకు ఎంచుకుందో అని తరచుగా ఆలోచించి ఉంటారు. ఇది కేవలం డిజైన్, ప్రదర్శన కోసమా, లేక దీని వెనుక ఏదైనా ప్రత్యేక కారణం ఉందా?

మనం రైలు ప్రయాణం చేసేటప్పుడు ఎప్పుడైనా గమనించారా? స్లీపర్ క్లాస్ నుండి థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ వరకు దాదాపు అన్ని రైళ్లలోనూ సీట్లు లేదా బెర్త్‌లు నీలం రంగు (దీశ్రీబవ జశీశ్రీశీతీ) లోనే ఉంటాయి. కేవలం భారతీయ రైల్వేలే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ప్రసిద్ధ ఎయిర్‌లైన్స్ కూడా తమ విమాన సీట్లకు నీలం రంగునే ఉపయోగిస్తాయి. రైల్వే శాఖ కేవలం ఏదో ఒక రంగు వేయాలి కదా అని కాకుండా, దీని వెనుక ఉన్న సైంటిఫిక్ అండ్ సైకలాజికల్ లాజిక్‌ను బేస్ చేసుకుని ఈ నిర్ణయం తీసుకుంది. కలర్ సైకాలజీ ప్రకారం దీని వెనుక అసలు కారణం ఏంటో వివరాల్లోకి వెళితే...

ఒత్తిడిని తగ్గించే బ్లూ మ్యాజిక్: రైలు ప్రయాణాలు కొన్ని గంటల నుండి రోజుల తరబడి సాగుతుంటాయి. ఎక్కువ సమయం ప్రయాణించడం వల్ల ప్రయాణికుల్లో అలసట, చిరాకు రావడం సహజం. కలర్ సైకాలజీ (రంగుల శాస్త్రం) ప్రకారం, నీలం రంగు మనుషుల మెదడుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఇది గుండె వేగాన్ని, రక్తపోటును నియంత్రణలో ఉంచి, మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. ప్రయాణికులు ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతంగా ప్రయాణించడానికి ఈ రంగు ఎంతగానో దోహదపడుతుంది.

మురికి, మరకలను దాచేస్తుంది: భారతీయ రైళ్లలో ప్రతిరోజూ కోట్ల మంది ప్రయాణిస్తుంటారు. ప్రయాణంలో సీట్లపై కూర్చోవడం, పడుకోవడం, ఆహార పదార్థాలు, టీ/కాఫీలు వలకబోయడం సాధారణం. ఒకవేళ సీట్లు తెలుపు లేదా ఇతర లేత రంగుల్లో ఉంటే చిన్న మరక పడినా అసహ్యంగా కనిపిస్తుంది. కానీ నీలం రంగు ముదురు రంగు కావడం వల్ల దీనిపై మురికి, దుమ్ము అంత త్వరగా ప్రయాణికుల కంటికి కనిపించవు. ఇది రైల్వేలకు మెయింటెనెన్స్ (నిర్వహణ) భారాన్ని కూడా తగ్గిస్తుంది.

ఇరుకుదనాన్ని దూరం చేస్తుంది: భారతదేశంలో రైలు బోగీలు చాలావరకు ప్రయాణికులతో నిండిపోతుంటాయి. తక్కువ స్థలంలో ఎక్కువ మంది ఉన్నప్పుడు కొంతమందికి ఊపిరాడనట్లు ఆందోళనగా అనిపిస్తుంది. శాస్త్రవేత్తల ప్రకారం, నీలం రంగు కళ్లకు విశాలమైన అనుభూతిని



(ఆకాశం లేదా సముద్రం లాంటి పెద్ద స్థలాన్ని) గుర్తుచేస్తుంది. ఇది బోగీ లోపల ఇరుకుగా ఉందనే భావనను మానసికంగా తగ్గిస్తుంది.

కేవలం అందం కోసం మాత్రమే కాకుండా, ప్రయాణికుల మానసిక ఆరోగ్యం, భద్రత, రైల్వే నిర్వహణ సౌలభ్యం వంటి అన్ని కోణాలను ఆలోచించి భారతీయ రైల్వే ఈ బ్లూ కలర్ ను స్టాండర్డ్ రంగుగా మార్చింది. ఈ రంగు కారణంగా తక్కువ నిర్వహణ ఖర్చుతో సీట్లు ఎక్కువ కాలం శుభ్రంగా కనిపిస్తాయి. అందుకే రైల్వేలు, విమానయాన సంస్థలు కూడా ఈ రంగుకే ప్రాధాన్యత ఇస్తాయి.

# సంపాదకీయం

## తెల్ల ఏనుగులు ఈ డేటా సెంటర్లు

'అవి ఊహాజనిత వాదనలు!' శీర్షికన గూగుల్ డేటా సెంటర్ గురించి నవంబర్ 19 నాడు నేను రాసిన జవాబు వ్యాసానికి ప్రతిగా లింగమనేని శివరామప్రసాద్ గారు డిసెంబర్ 2న రాసిన వ్యాసంలో అనేక అవాస్తవాలు, ప్రభుత్వ ప్రచార ప్రకటనలు ఉన్నాయి.




అదానీ కానీ ఎయిర్‌టెల్ కానీ ఈ ప్రాజెక్టులో భాగస్వాములు కాదు, కేవలం సహాయకులే (ఎనేబ్లర్స్) అన్నారు వ్యాసకర్త. అయితే, గూగుల్ సంస్థ (అనుబంధ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా) రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలోనే 3 అదానీ సంస్థలు, 3 ఎయిర్‌టెల్ సంస్థలు తన నోటిఫైడ్ పార్టనర్స్ అని పేర్కొంది. తనకి ఇచ్చిన రాయితీలే వాటికీ ఇమ్మని, భూమి కేటాయించమని అడిగింది. ప్రభుత్వం కూడా గూగుల్ సంస్థకి ఇస్తున్న రాయితీలే ఈ రెండు సంస్థలకీ ఇస్తున్నామని ప్రకటించింది. ఆ ప్రకారమే విశాఖపట్టణం, అనకాపల్లి జిల్లాలలో గూగుల్ సంస్థకి కేటాయిస్తున్నామని చెప్పిన 480 ఎకరాలను అదానీ, ఎయిర్‌టెల్ సంస్థలకి కేటాయించింది. అదానీ, ఎయిర్‌టెల్ సంస్థలు డేటా సెంటర్ నిర్మిస్తే గూగుల్ అందులో ఉండే సర్వర్స్‌ని వాడుకుంటుంది. భాగస్వామ్యం అనేదానికి ఇంతకన్నా అర్థం ఏం ఉంటుంది? వ్యాసకర్త అమెరికా, ఐరోపా, చైనా డేటా సెంటర్ల గురించి చెప్పారు. అయితే ఆయన సాధారణ డేటా సెంటర్‌కి, ఏఐ డేటా సెంటర్‌కి మధ్య తేడా గమనించినట్టు లేరు. విశాఖపట్టణంలో పెడతామంటున్నది ఏఐ డేటా సెంటర్. ఇంకా నిర్దిష్టంగా చెప్పాలంటే ఏఐ యాక్సలరేటెడ్ (బహుశా) 8 ప్రాసెసర్ హైపర్ స్కేల్ డేటా సెంటర్. బహుశా అని ఎందుకు అన్నామంటే దీని గురించి ఏ సమాచారాన్నీ ప్రభుత్వం అందుబాటులో ఉంచలేదు. ఇక మన డేటా వేరే దేశాల్లో ఉండకూడదు అని ప్రభుత్వం నియమం విధించింది అని వ్యాసకర్త తెలిపారు. అటువంటి నియమమేమీ ఏ చట్టంలోనూ లేదుబీ ఏదో కొన్ని రకాల వ్యక్తిగత, సంస్థల డేటా తప్ప.

గూగుల్ డేటా సెంటర్‌కి విశాఖపట్టణం మొత్తానికి అవసరమైన దాంట్లో 11శాతం నీరు అవసరం అని నేను చెప్పిన విషయం సత్యదూరం అని అంటున్న వ్యాసకర్త సత్యం ఏమిటో చెప్పలేదు. పోలవరం పనులు రెండు నెలలలో పూర్తి అవుతాయి అనే ప్రభుత్వ ప్రచారాన్ని వల్లెవేయడం తప్ప. ఈ డేటా సెంటర్ ద్వారా 1,88,000 ఉద్యోగాల కల్పన జరుగుతుంది అనే రీతిలోనే 0.5 టీఎంసీ నీరు అవసరం అనేది కూడా ప్రభుత్వం ప్రచారంలో పెట్టిన సంఖ్యే. దీనికి పునాది ఏంటో ఎవరికీ తెలియదు. ఇక గూగుల్ వాడే కూలింగ్ సాంకేతికత కారణంగా నీటి వినియోగం, విద్యుత్తు వినియోగం 20శాతం తగ్గుతుంది అని వ్యాసకర్త తెలిపారు. దీనికి కూడా ఆధారం ఏ?మిటో తెలియదు. డెలాయిట్ లాంటి సంస్థల అంచనాల ప్రకారమే 5 ఎకరాల ఏఐ డేటా సెంటర్‌కి 50 మెగావాట్ల విద్యుత్తు అవసరం. ఆ లెక్కన 500 ఎకరాలకి ఎంత? విశాఖపట్టణం మొత్తం విద్యుత్తు వినియోగం ఎంత? వ్యాసకర్త చెప్పిన లెక్కల ప్రకారం 2030 నాటికి మొత్తం రాష్ట్ర విద్యుత్తు ఉత్పత్తి 31,000 మెగావాట్లు. అందులో 5,000 మెగావాట్లు ఈ సెంటర్ ఒక్కదానికే ఇస్తారా? ప్రాథమిక స్థాయి లీనియర్ ఎక్స్‌ట్రాపొలేషన్ చేసి చెబుతున్న సంఖ్య ఇది. ఇది కూడా సర్వర్, స్టోరేజ్, నెట్వర్క్ ప్రాసెసర్, కూలింగ్ పద్ధతి లాంటి అనేక అంశాల మీద ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు విశాఖపట్టణంలో రిలయెన్స్ సంస్థ 1 గిగావాట్ డేటా సెంటర్‌కి కూడా అనుమతి ఇచ్చారు. వీటి సంచిత ప్రభావం ఎంత? ఇరవైనాలుగు గంటలు పనిచేసే వీటికి గ్రిడ్ అనుసంధానం ఎలా? ఈ ప్రశ్నలన్నీ ఉన్నాయి. ఇక వ్యాసకర్త కాలుష్యం గురించి ఏమీ మాట్లాడలేదు.

ఉద్యోగాల గురించి వ్యాసకర్త ఉటంకించిన వర్జీనియా రాష్ట్ర 'జాయింట్ లెజిస్లేటివ్ ఆడిట్, రివ్యూ కమీషన్ రిపోర్ట్' నుండే చూద్దాం. ఆ నివేదికలో చాలా స్పష్టంగా చెప్పింది ఏమిటంటే 'డేటా సెంటర్‌ల వల్ల కలిగే ఆర్థిక లాభాలలో అత్యధిక శాతం వాటి ఆపరేషన్ ఫేజ్‌లో కన్నా నిర్మాణ సమయంలోనే ఉంటాయి', 'మిగతా పరిశ్రమలతో పోలిస్తే డేటా సెంటర్లు తక్కువ మందికి ఉద్యోగాలు ఇస్తాయి, ఆ ఇచ్చే ఉద్యోగాలు పై స్థాయివి అయి ఉంటాయి'. ఈ రెండో విషయాన్ని గూగుల్ కూడా ఈ డేటా సెంటర్ గురించి ఇచ్చిన ప్రకటనలో పరోక్షంగా తెలిపింది. అంటే కాంట్రాక్ట్ తట్ట పని, మట్టి పని అని అర్థం చేసుకోవాలా? ఇక కేబుల్ ల్యాండింగ్ సెంటర్ ఇత్యాది వల్ల వచ్చే ఉద్యోగాలు స్వల్పం. డేటా సెంటర్లతో ఇతర సంస్థలు రెక్కలు కట్టుకుని వాలిపోతే వర్జీనియా ఈ పాటికి సిలికాన్ వ్యాలీని తలదన్నేసి ఉండాలి.

వ్యాసకర్త ప్రభుత్వ ప్రచారాన్ని ఉటంకిస్తూ ఈ డేటా సెంటర్ వల్ల ఏటా 10,588 కోట్ల ఆదాయం వస్తుంది అని చెప్పారు. ఇది తయారీ పరిశ్రమ కాదు, ఎకో సిస్టమ్ ఉన్న పరిశ్రమ కాదు కాబట్టి ఉద్యోగాల నుండి రాదు. ఈ సంస్థ కట్టే పన్నుల నుండి కూడా రాదు, పూర్తి మినహాయింపు ప్రభుత్వం ఎప్పుడో ఇచ్చేసింది. అనేక దేశాలు తమ దగ్గర వద్దు అంటే, మూడవ ప్రపంచ దేశం కాబట్టి, అన్ని ఉచితంగా ఇస్తున్నాము కాబట్టి మనమీద రుద్దుతున్న తెల్ల ఏనుగు ఇది.

## మరో పదేళ్లకు నిశ్శబ్ద విప్లవానికి విజయమేనా

వాస్తవాలకూ భావాలకూ మధ్య సంబంధం ఎప్పుడూ సంక్లిష్టమైనదే. ఏదో కారణంతో ఎప్పుడో ఒకప్పుడు ఏర్పరచుకున్న భావాలను ఒకపట్టాన మార్చుకోలేం. వాస్తవాలు మారినప్పుడు వాటి ఆధారంగా ఏర్పడిన భావాలూ మారాలి. అదంత తేలికకాదనే సంగతి ఏ సమాజ చరిత్రను చూసినా అర్థమవుతుంది. భౌతిక, జీవ, రసాయన విజ్ఞానాల విషయంలో భావాలను మార్చుకోటానికి అందరమూ సంసిద్ధంగానే ఉంటాం. సామాజిక వాస్తవాల దగ్గరికి వచ్చేటప్పటికి అంతటి సంసిద్ధతను వ్యక్తంచేయలేం. అసలు కొన్ని సామాజిక వాస్తవాలను అంగీకరించటానికి కూడా మనం ఇష్టపడం. ప్రతిభ అనేది పూర్తిగా పుట్టుకతో రాదనీ దానికీ మనం అనుభవించే సామాజిక హోదాలకూ, లభ్యమయ్యే వెసులుబాట్లకూ సంబంధం ఉందంటే.. కాదని చెప్పేందుకు ఆధునిక, సనాతన సిద్ధాంతాలు చాలా ఉన్నాయి. సమాజ కట్టుబాట్ల కారణంగా కొన్ని సామాజిక వర్గాలు వివిధ రంగాల్లో వెనుకబడి ఉన్నాయన్న విషయాన్ని అంగీకరించని పరిస్థితి నిన్నమొన్నటివరకూ ఉండేది. అట్లాగే కొన్ని సామాజిక వర్గాలు ఇటీవల గణనీయంగానే ముందంజ వేస్తున్నాయంటే కాదని వాదించే పరిస్థితీ ఉంది. మారుతున్న సామాజిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని భావాలను సరిచూసుకోవటమూ, సరిదిద్దుకోవటమూ ఎంతో సంఘర్షణతో కూడుకున్నది. కష్టమైనా, నష్టమైనా ఆ సంఘర్షణను ఎల్లకాలమూ వాయిదా వేయలేం. మారుతున్న సామాజిక వాస్తవాలు ఏదోరూపంలో బలంగా ముందుకు తోసుకువస్తూనే ఉంటాయి. అవి పెట్టే రాపిడితో పాతకాలం నాటి వాస్తవాల ఆధారంగా ఏర్పరచుకున్న భావాలను మార్చుకోక తప్పనిసరి పరిస్థితీ ఎదురవుతుంది.

ఉన్నత విద్యారంగంలో అగ్రకులాలు అగ్రభాగాన ఉన్నారంటే ఎవ్వరికీ సందేహం రాదు. మన సామాజిక వాస్తవం అలాంటిది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ 2011%-%12 సంవత్సరం వరకూ ఇదే పరిస్థితి ఉంది. జనాభాలో పావువంతుకు కాస్త అటుఇటుగా ఉండే అగ్రకులాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యారంగంలో 57.1శాతం ఆనాటికి ఉన్నారు. ఆ తర్వాత పరిస్థితి మారింది. 2022%-%2023 సంవత్సరానికి వచ్చేటప్పటికీ మార్పు కొట్టొచ్చినట్లుగా కనపడింది. 2011%-%12 నాటికి ఉన్నత విద్యారంగంలో 42.9 శాతం మాత్రమే ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సంఖ్య 2022%-%23కు వచ్చేసరికి 60.9 శాతానికి చేరింది. దీనికి భిన్నంగా మరో విచిత్రం కూడా జరుగుతోంది. ఉన్నత విద్యారంగంలో అగ్రకుల (ఓసీలు) విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఇదొక నమ్మలేని నిజం! 2011-12 పోల్చితే ఆ తర్వాత 13 ఏళ్లల్లో ఉన్నత విద్యారంగం బాగా విస్తరించింది. ఈ విస్తరణతో ఓసీ విద్యార్థుల సంఖ్య మొత్తంగా ఎంతోకొంత పెరగాలి. కానీ ఆ కాలంలో 11 లక్షల మంది ఓసీ విద్యార్థులు తగ్గారు. 2010%-%11లో 1.83 కోట్ల ఓసీ విద్యార్థులు ఉన్నత విద్యారంగంలో ఉంటే 2022%-%23 నాటికి ఆ సంఖ్య 1.72 కోట్లకు పడిపోయింది. ఓసీలకు మాత్రమే లబ్ధి చేకూర్చటానికి తీసుకువచ్చిన 10శాతం ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లు కూడా ఈ తరుగుదలను ఆపలేకపోయాయి.




ఉన్నత విద్యారంగంలో మార్పులు ఆషామాషీవి కావు. సమాజంలో మారుతున్న బలాబలాలకు ఉన్నత విద్యారంగం ఎప్పుడూ బలమైన సూచికగానే ఉంటుంది. విద్యారంగానికి తోడు ఉద్యోగ రంగంలో కూడా సామాజికవర్గాల వారీ ఖచ్చితమైన గణాంకాలు సేకరించినప్పుడు ఇప్పటికే వచ్చిన మార్పులూ సమీప భవిష్యత్తులో రానున్న మార్పులూ స్పష్టంగా తెలుస్తాయి. ఇప్పటికైతే ఉద్యోగాల గురించి దేశవ్యాప్త సమాచారం లేదు. ఉన్నత విద్యారంగం గురించి మాత్రం అటువంటి సమాచారమూ, దాని విశ్లేషణా అందుబాటులో ఉంది. ఉదయ్‌పూర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)కు సంబంధించిన 'సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్' విభాగం.. కేంద్ర విద్యాశాఖ ఏటా ప్రచురించే నివేదికలను విశ్లేషించి మారుతున్న సామాజిక చిత్రాన్ని మనకు అందించింది. కేంద్ర విద్యాశాఖ ప్రచురించే నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి కాబట్టి.. ఐఐఎంకు చెందిన ముగ్గురు అధ్యాపకులు వెంకటరామన్ కృష్ణమూర్తి, త్యాగరాజన్ జయరామన్, దీనా బెనర్జీలు అంకెల విషయంలో చాలా జాగ్రత్త వహించారు. పేజీపేజీకి అధికారిక అంకెలనూ వాటి మూలాలనూ స్పష్టంగా పేర్కొన్నారు.

పదమూడు ఏళ్లలో దేశంలో రిజర్వేషన్ల శాతాల్లో పెద్దగా మార్పులు రాలేదు. వాటిని పెంచటానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకువచ్చినా అవి కోర్టుల జోక్యంతో అమలుకాలేదు. ఈశాన్య ప్రాంతాలు, తమిళనాడు లాంటి ఒకటిరెండు పెద్ద రాష్ట్రాలు మినహా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 50శాతం రిజర్వేషన్లే అమలవుతున్నాయి. అంటే ఉన్నత విద్యారంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థుల ఎదుగుదలకు ఆర్థిక పరిస్థితుల్లో వచ్చిన మార్పులే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. 50శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలయ్యే ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థలకే ఈ ఎదుగుదల పరిమితం కాలేదు. ప్రభుత్వ సహాయం లభించని ప్రైవేటురంగంలోని విద్యాసంస్థల్లోనూ అది స్పష్టంగా కనపడుతోంది. ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సంఖ్య 62.2 శాతం ఉంటే ప్రైవేటురంగంలో అది 60శాతంగా నమోదైంది. పోనీ ఈ వర్గాల విద్యార్థులు సంప్రదాయక కోర్సులైన బీఏ, ఎంఏ, బీకాం లాంటి వాటికే పరిమితమయితే దాన్ని ఒకరకంగా వెనుకబాటుగానే పరిగణించొచ్చు. కానీ పరిస్థితి అలా లేదు. బీటెక్ (48.2శాతం), బీఈ(60.5శాతం), ఎంటెక్ (63శాతం), ఎంబీఏ (51,2శాతం), ఎంబీబీఎస్ (44.7శాతం), ఎండీ (40శాతం) లాంటి కోర్సుల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థుల ఎదుగుదల స్పష్టంగా కనపడుతోంది. సాంకేతిక, వైద్య, మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరికల సగటు ప్రగతిరేటు ఇతర కోర్సులతో పోల్చితే ఎక్కువగా ఉంటుంది. మున్ముందు ఈ కోర్సుల్లో కూడా ఈ వర్గాల విద్యార్థులు ఓసీ విద్యార్థులతో సమానస్థాయిని సాధించటం కష్టం కాదు. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే దాన్ని సాధించారు.

ఇక ఓసీ కేటగిరీ విద్యార్థుల సంఖ్య ఉన్నత విద్యారంగంలో తగ్గిపోవటం చాలా రాష్ట్రాల్లో జరుగుతోంది. దేశంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 36 ఉంటే 23 చోట్ల ఈ తగ్గుదల కన్పిస్తోంది. రెండేళ్లకు (2020%-21, 2021-%22) సంబంధించిన గణాంకాలను విశ్లేషిస్తే కొన్ని రాష్ట్రాల్లో పరిస్థితి అనూహ్యంగా ఉంది. తమిళనాడులో ఇంకాస్త ముందుకు వెళితే తగ్గుదల తీవ్రత స్పష్టంగా కనపడుతుంది. 2010%-%11లో అక్కడ ఉన్నత విద్యలో ఓసీ విద్యార్థులు 8,51,839 మంది ఉంటే 202122 నాటికి ఆ సంఖ్య 5,61,978కి పడిపోయింది. తెలంగాణలో అదే కాలంలో ఆ విభాగాల విద్యార్థుల సంఖ్య 5,55,430 నుంచి 4,65,812కి తగ్గింది. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కూడా ఇంచుమించు అలానే ఉంది. అక్కడ విద్యార్థుల సంఖ్య 7,12,663 నుంచీ 6,20,159లకు పడిపోయింది. కర్ణాటకలో 1,06,739 మంది విద్యార్థులు తగ్గిపోయారు. కేరళలో ఈ తగ్గుదల 11శాతం ఉంది. బహుశా ఈ వర్గాల జనాభా రేటు గణనీయంగా తగ్గటం కూడా దీనికి ప్రధాన కారణం కావొచ్చు.

రాష్ట్రాల మధ్య అసమానతలు మన దేశంలో కొత్తకాదు. ఇవి ఎంతోకొంత విద్యారంగ అభివృద్ధిలోనూ కనపడటం సహజం. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఎదుగుదలను ఉన్నత విద్యారంగంలో గణనీయంగా తగ్గించే పరిస్థితిని కలిగించని రీతిలోనే అవి ఉన్నట్లుగా గణాంకాలను చూస్తే అర్థం అవుతుంది. 17 రాష్ట్రాల్లో ఈ వర్గాల విద్యార్థులు మూడింట రెండు వంతులకు కాస్తపైగా ఉండటమే

## కాలుష్య కౌగిలి

తీవ్ర వాయుకాలుష్యం, పడిపోయిన ఉష్ణోగ్రతలు, దట్టమైన పొగమంచుతో దేశరాజధాని ఢిల్లీ పలు కష్టాల్లో మునిగిపోయింది. సోమవారం పెద్దసంఖ్యలో విమానాలు రద్దయ్యాయి, వాయిదాపడ్డాయి, ప్రధాని విదేశీ పర్యటన సైతం ప్రభావితమైంది. ఎదురుగా ఉన్న వాహనాలు కూడా కనబడక అనేక ప్రమాదాలూ జరిగాయి. గాలి నాణ్యతా సూచీ అతి ప్రమాదకర స్థాయిలో ఐదువందల వరకూ నమోదైంది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్‌ఏపీ) స్టేజ్ ఫోర్ మార్గదర్శకాల ప్రకారం భవన నిర్మాణపనులు, స్టోన్ క్రషింగ్, మైనింగ్ ఇత్యాదివి నిలిచిపోయాయి. కార్లు, భారీ వాహనాల రాకపోకలమీద ఆంక్షలు, స్కూళ్ళ మూసివేతతోపాటుగా యాభైశాతం ఉద్యోగులను ఇంటినుంచే పనిచేయమన్నారు. చివరకు రెస్టారెంట్లలో తందూరీ రోటీ తయారీని సైతం నిషేధించారట. పలుదేశాలు ఢిల్లీలో ఉంటున్న తమవారిని బయట తిరగవద్దని జాగ్రత్తలు చెప్పాయి. ఢిల్లీలో అత్యయిక స్థితి నెలకొని ఉంది.

విషపుగాలితో విలవిలలాడిపోతున్న ఢిల్లీ జనాలకు శ్వాసకోశశక్తిని ఏ విధంగా పెంచుకోవాలో రామ్‌దేవ్ బాబా సలహాలు చెబుతున్నారు. ముక్కుపుటాలు అదిరిపోతూ, కళ్ళు మండిపోతూ, ఊపిరందని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సామాన్యజనానికి వేరే దిక్కులేనప్పుడు వీరే దిక్కు. కొవిడ్ కాలంలో పేదలు ఆక్సిజన్ దొరకక రోడ్లమీదే ప్రాణాలు వదిలేస్తుంటే, ధనికులను ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు రక్షించిన గతం ఇప్పుడు చాలామందికి గుర్తుకు వస్తున్నది. చుట్టూ కమ్మేసిన విషపు గాలి తమను తాకకుండా ఎయిర్ ప్యూరిఫయిర్లు, డీహ్యూమిడిఫయర్లు, ఖరీదైన క్లీన్‌ఎయిర్ వ్యవస్థలతో ధనికులు తమ ఇళ్ళను శత్రుదుర్భేద్యమైన కోటల్లాగా ఎలా మార్చుకున్నారో మీడియా వివరిస్తోంది. మాస్కులు కూడా నిలువరించలేని స్థాయికి కాలుష్యం చేరుకున్నప్పుడు విషపుగాలిని దిగమింగడం వినా పేదలు చేయగలిగేదేమీ లేదు. ఢిల్లీ వాసులు ముప్ఫై సిగరెట్లు తాగినంత కాలుష్యాన్ని భరిస్తున్నారన్న లెక్కలు పేదలకు వర్తిస్తాయి తప్ప, ధనికులకు కాదు. స్వచ్ఛమైన గాలిపీల్చడం ప్రాథమిక హక్కు కావచ్చు గానీ, మిగతా హక్కులమాదిరిగా అది కూడా ఉన్నవాళ్ళకే దక్కుతుంది.



వాతావరణం అతివేగంగా దిగజారిపోవడం మనకు ఒక హెచ్చరిక. పిల్లలు, వృద్ధులనే కాదు, ఆరోగ్యవంతులను కూడా ఆస్పత్రుల్లో పడవేసేంత దుర్భరంగా పరిస్థితులు మారిపోయాయి. రేపటిరోజుల్లో కాస్తంత మెరుగుపడినప్పటికీ, ఢిల్లీ కాలుష్యం తాత్కాలిక, స్వల్పకాలిక చర్యలతో పరిష్కారం కాబోదన్నది నిజం. ప్రపంచ ఆరోగ్యసంస్థ విధించిన పరిమితికి ముప్ఫైరెట్ల కాలుష్యాన్ని రాజధాని వాసులు చవిచూస్తున్నప్పటికీ, ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ లేకపోవడం అమితాశ్చర్యం కలిగిస్తుంది. పదిరోజుల క్రితం పార్లమెంట్ ప్రాంగణంలో విపక్షాలు నిరసనప్రదర్శన నిర్వహిస్తూ, ఢిల్లీ కాలుష్యం వల్ల పసికందులు మరణిస్తున్నారని, పిల్లలూ వృద్ధులూ రోగానపడుతున్నారని, పరిష్కారాలమీద సభలో చర్చజరగాలని డిమాండ్ చేశాయి. ఇది రాజకీయాంశం కాదని, ప్రభుత్వం చర్చకు సిద్ధపడితే చర్యలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ హామీ కూడా ఇచ్చింది. దీనికి ఓ నాలుగురోజుల ముందు సుప్రీంకోర్టు ఢిల్లీ కాలుష్యంమీద తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తూ, పొరుగురాష్ట్రాల్లో రైతులు పంటవ్యర్థాలు తగలబెట్టడమే కాలుష్యానికి కారణమని కేంద్రం అంటున్నందుకు ఆగ్రహించింది. కరోనాకాలంలో ఢిల్లీ ఆకాశవీధులు స్వచ్ఛంగా, నీలంగా ఉన్నాయని, పంటవ్యర్థాల దహనం ఇప్పటికంటే అప్పుడు ఎంతో ఎక్కువగా ఉన్నప్పటికీ, గాలి నాణ్యతకు ఏ లోటూ రాలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కేంద్రానికి గుర్తుచేశారు. నెపం రైతులమీదకు నెట్టివేయకుండా సమస్య పరిష్కారాలను అన్వేషించమంటూ హితవు చెప్పారు. గత మూడేళ్ళలో పంటవ్యర్థాల దగ్ధం 90శాతం తగ్గిపోయిందని ఇటీవల సభాముఖంగా అంగీకరించిన కేంద్రం, అసలు కాలుష్య కారకాల మీద దృష్టిపెట్టడానికి సిద్ధపడటం లేదు. ఢిల్లీ సహా అన్ని ప్రధాన నగరాల్లో కోట్లాదిమంది ఉసురుతీస్తున్న కాలుష్యం మీద రాజకీయాలకు అతీతంగా సభలో చర్చించి, సమష్టి నిర్ణయాలు చేద్దామంటూ రాహుల్ సభాముఖంగా అభ్యర్థించినప్పటికీ, కేంద్రప్రభుత్వం ఊరుకుంది. వందేమాతరం మీద చర్చపేరిట సభలో అనేకగంటల పాటు నెహ్రూమీద అక్కసు తీర్చుకున్న పాలకులకు ప్రజలను పట్టిపీడిస్తున్న ఒక ప్రధాన సమస్య పట్టకపోవడం విచిత్రం, విషాదం.

## ఈపీఎస్ ప్రభుత్వ వైఫల్యం ఈపీఎఫ్ఓ నిర్లక్ష్యం

దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలిచిన లక్షలాది మంది కార్మికులకు, వృద్ధాప్యంలో భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్%-%1995), నేడు వారికే శాపంగా మారింది. అత్యున్నత స్థాయిలో ప్రభుత్వ వైఫల్యం, ఈపీఎఫ్ఓ మొండి బ్యూరోక్రటిక్ ప్రతిఘటన కారణంగా, ఈ పథకం కార్మికుల జీవన ప్రమాణాలను కాపాడాలనే ప్రాథమిక లక్ష్యాన్ని పూర్తిగా విస్మరించింది. వ్యవస్థాగత లోపాలు దేశంలోని శ్రామిక వర్గాన్ని వంచించాయి.

ప్రభుత్వ, బ్యూరోక్రటిక్ వైఫల్యాల కలయిక దేశ కార్మికులను మూడు విధాలుగా వంచించింది. అధిక వేతనంపై కాంట్రిబ్యూషన్ చేసిన వారికి, నిబంధనలు మార్చి పింఛను పొందే హక్కును హరించడానికి యత్నిస్తున్నారుబీ కనీస పింఛను రూ.వెయ్యికి పరిమితం చేసి, డీఏ అంశాన్ని విస్మరించడం ద్వారా, దశాబ్దాల పాటు కష్టపడిన వారి వృద్ధాప్య జీవితాన్ని దారిద్ర్యంలోకి నెట్టేశారు. ఆర్థిక భారం నుంచి తప్పించుకోవడానికి ఈపీఎఫ్ఓ బ్యూరోక్రసీని 'దోషి'గా చూపించి, రాజకీయంగా తప్పించుకునే ధోరణిని ప్రభుత్వం ప్రదర్శిస్తున్నది. ఈపీఎస్ రూపకల్పనలోనే కార్మికుల జీవన ప్రమాణాలను విస్మరించారు. ప్రస్తుతం ఈ పథకం కింద లభిస్తున్న కనీస పింఛను రూ. వెయ్యి మాత్రమే. ద్రవ్యోల్బణం, నేటి జీవన వ్యయాల దృష్ట్యా చూస్తే, ఈ మొత్తం కనీస అవసరాలను కూడా తీర్చలేదు. ఈ పథక రూపకల్పనలో జరిగిన అత్యంత పెద్ద లోపం%-% ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరిగే డీఏ (డియర్‌నెస్ అలవెన్స్) అంశాన్ని పూర్తిగా విస్మరించడం. ప్రభుత్వ ఉద్యోగులకు జీవన వ్యయానికి అనుగుణంగా పెరుగుతున్న పెన్షన్ లభిస్తుంది. కానీ ఈపీఎస్ పింఛనుదారులకు పెన్షన్ స్థిరంగా ఉంటుంది. దీనివల్ల ఒక వ్యక్తి 1995లో రిటైర్ అయినప్పుడు ఆ డబ్బుకు ఉన్న విలువ 2025 నాటికి తీవ్రంగా తగ్గిపోతుంది. ఇది కార్మికులను వృద్ధాప్యంలో దయనీయ స్థితికి నెడుతోంది.

ఉన్నత పింఛన్ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఈ సంక్షోభాన్ని మరింత పెంచాయి. చట్టపరమైన లోపంతో ఉన్నా, కార్మికులకు అధిక పింఛన్ పొందే హక్కును కల్పించిన పేరా 11(3) నిబంధనను, 2014 సవరణ ద్వారా వెనుకటి తేదీ నుంచి తొలగించడానికి ప్రభుత్వం యత్నించింది. ప్రాథమిక హక్కులను, ముందే ఇచ్చిన అవకాశాన్ని ఇలా తొలగించడం అన్యాయమని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చింది. చట్టాలను రూపొందించేటప్పుడే దీర్ఘకాలిక ఆర్థిక అంచనా వేయడంలో విఫలమై, ఆ వైఫల్యాన్ని సరిదిద్దడానికి రాజ్యాంగ విరుద్ధమైన మార్గాన్ని ఎంచుకోవడం ప్రభుత్వ విధాన రూపకల్పనలో లోపం. సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత కూడా ఈపీఎఫ్ఓ బ్యూరోక్రటిక్ యంత్రాంగం ఆ తీర్పు స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ప్రయత్నించింది. ఉన్నత పింఛన్ అమలుచేయడం వల్ల ఫండ్‌పై భారీ ఆర్థికభారం పడుతుందనే భయంతో, ఈపీఎఫ్ఓ అధికారులు ఉద్దేశపూర్వకంగా దరఖాస్తు ప్రక్రియలో సంక్లిష్టమైన, అసాధ్యమైన షరతులను (ఉదాహరణకు%-% ముప్పై ఏళ్ల క్రితం దాఖలు చేసిన పత్రాలను డిమాండ్ చేయడం) విధించారు. దీనివల్ల అర్హులైన పింఛనుదారులు, వృద్ధాప్యంలో కోర్టు ధిక్కార పిటిషన్లు వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ప్రతిఘటన%-% న్యాయస్థానం ఆదేశాలను కూడా అధికారులు గౌరవించకుండా తమ సంస్థాగత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చారని స్పష్టం చేస్తుంది.




కనీస పింఛన్, కనీస జీవన ప్రమాణాలను కూడా కల్పించలేని ఒక సామాజిక భద్రతా పథకం, దేశంలోని శ్రామికవర్గానికి తీరని అన్యాయం చేసింది. దీనిని సరిదిద్దాలంటే, కేవలం చట్టపరమైన మార్పులు కాకుండా, ప్రభుత్వం నుంచి బడ్జెట్ మద్దతు, నిర్ణయాత్మక రాజకీయ సంకల్పం అవసరం. కానీ ప్రభుత్వం ఈపీఎఫ్ఓ అధిక పెన్షన్ అమలుచేయడం లేదని అధికారులపై నెపం నెట్టడం హాస్యాస్పదం. ఉన్నత పింఛన్ విషయంలో ఈపీఎఫ్ఓ అధికారులు సుప్రీంకోర్టు ఆదేశాల స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహ రించినా, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోవడం, తొలగించకపోవడం చూస్తుంటే ఆర్థిక భారం నుంచి తప్పించుకోవడానికి ఆడుతున్న నాటకం అని తెలుస్తూనే ఉంది.




## ఓట్స్ తింటే రెండ్రోజుల్లోనే కొలెస్ట్రాల్ తగ్గుతుందా? డాక్టర్లు చెబుతున్న నిజాలు తెలిస్తే..

శరీరంలో కొవ్వు శాతాన్ని తగ్గించుకోవడానికి, సన్నగా మారడానికి చాలామంది రోజూ ఉదయం పూట ఓట్స్‌ను తమ ఆహారంలో భాగం చేసుకుంటుంటారు. ఓట్స్‌లో ఉండే అధిక పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, కడుపు నిండుగా ఉండేలా చేసి బరువు నియంత్రణలో సహాయపడుతుంది. అయితే, ఇటీవలి కాలంలో ఓట్స్‌కు సంబంధించి ఓ ఆసక్తికరమైన పరిశోధన తెరపైకి వచ్చింది. కేవలం రెండు రోజుల పాటు ఓట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుందని యూనివర్సిటీ ఆఫ్ బాన్ పరిశోధకులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అసలు ఈ అధ్యయనం ఏం చెబుతోంది? దీని వెనుక ఉన్న నిజానిజాలు ఏంటో వైద్యులు ఎలా వివరిస్తున్నారో ఇక్కడ తెలుసుకుందాం.యూనివర్సిటీ ఆఫ్ బాన్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనం ప్రకారం, కేవలం రెండు రోజుల పాటు తక్కువ కేలరీలు కలిగిన ఓట్స్ ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ దాదాపు 10 శాతం వరకు తగ్గినట్లు తేలింది. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం, మెటబాలిక్ సిండ్రోమ్‌తో బాధపడుతున్న కొందరిపై ఓట్స్‌ను ప్రయోగించారు. సుమారు 32 మంది పురుషులు, మహిళలు రెండు రోజుల పాటు రోజూ తినే సాధారణ కేలరీల్లో సగం మోతాదును, అంటే కేవలం ఉడికించిన ఓట్స్‌ను మాత్రమే తీసుకున్నారు. ఈ రెండ్రోజుల ఆహార ప్రయోగం తర్వాత వారిని పరీక్షించగా, వారి శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ సుమారు 10 శాతం వరకు తగ్గినట్లు గుర్తించారు. అంతేకాకుండా, వారు సగటున రెండు కిలోల వరకు బరువు కూడా తగ్గినట్లు పరిశోధకులు తేల్చారు.ఇది ఎలా పనిచేస్తుంది?ఓట్స్‌లో బీటా గ్లూకాన్ అనే ప్రత్యేకమైన ఫైబర్ మరియు పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి పేగుల్లోని సూక్ష్మజీవులతో కలిసి ఫెరులిక్ యాసిడ్ వంటి పదార్థాలను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియ వల్ల పేగుల్లోని కణాలకు శక్తి అంది జీవక్రియ మెరుగుపడుతుంది. ఆరు వారాల పాటు తక్కువ మోతాదులో ఓట్స్ తినడం కంటే, కేవలం రెండు రోజుల పాటు క్రమం తప్పకుండా ఓట్స్ ఆధారిత లో-కేలరీ ఆహారం తీసుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు కనిపిస్తాయని ఈ అధ్యయనం పేర్కొంది.కొలెస్ట్రాల్ పెరిగితే వచ్చే ముప్పులు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదు పెరిగితే అది రక్తనాళాల గోడలలో పేరుకుపోయి రక్త ప్రసరణకు అడ్డంకిగా మారుతుంది. ఒత్తిడి లేదా బీపీ పెరిగినప్పుడు ఈ కొవ్వు నిక్షేపాలు పగిలి రక్తం గడ్డకట్టే ప్రమాదం ఉంది. ఇది మునుముందుకు గుండెపోటు, పక్షవాతం వంటి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి,




కొలెస్ట్రాల్‌ను ప్రారంభ దశలోనే అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం.వైద్యుల హెచ్చరికలు, సలహా ఓట్స్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వైద్య నిపుణులు కొన్ని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఓట్స్ తీసుకున్నంత మాత్రానా వాటిని గుండె జబ్బుల మందులకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు. ఇది కేవలం మన శరీరానికి ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. మీ శరీర తత్వాన్ని బట్టి ఏ రకమైన ఆహారం లేదా డైట్ తీసుకోవాలనే దానిపై నిపుణులైన డైటీషియన్ లేదా వైద్యుల సలహా తీసుకోవడం ఎప్పుడూ ఉత్తమం.

## మెరిసే చర్మం కోసం శంఖు పువ్వు ఫేస్ ప్యాక్స్..యవ్వనం ఎప్పుడూ మీ వెంటే..!

ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని పొందడానికి రసాయనాలతో కూడిన క్రీమ్‌లకు బదులుగా ఆయుర్వేద, సహజసిద్ధమైన పదార్థాలను వాడటం ఎంతో మేలు. అటువంటి వాటిలో శంఖు పువ్వు అగ్రస్థానంలో ఉంటుంది. ఆకర్షణీయమైన నీలి రంగులో ఉండే ఈ పూలలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, యవ్వనంగా ఉంచుతాయి. చర్మ సౌందర్యానికి శంఖు పువ్వును ఉపయోగించి తయారు చేసుకునే 4 సులువైన ఫేస్ ప్యాక్‌లు ఇక్కడ ఉన్నాయి.సహజసిద్ధమైన సౌందర్య సాధనాలలో శంఖు పువ్వు కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉండే ఈ పువ్వులు చర్మానికి అద్భుతమైన నిగారింపును ఇస్తాయి. వృద్ధాప్య లక్షణాలను తగ్గించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేయడంలో ఇది చాలా సహాయపడుతుంది. క్రమం తప్పకుండా ఈ శంకు పువ్వు ఫేస్ ప్యాక్స్‌ను ముఖానికి వేసుకోవడం ద్వారా మొటిమలు తగ్గి, ముఖం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది.శంఖు పువ్వు, తేనె ఫేస్ ప్యాక్:కొన్ని తాజా శంఖు పువ్వులను మెత్తగా పేస్ట్ చేసి, అందులో ఒక స్పూన్ స్వచ్ఛమైన తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించి 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. తేనె చర్మానికి తగిన తేమను అందించి కాంతివంతం చేస్తుంది.అలోవెరా జెల్, శంఖు పువ్వు ప్యాక్:శంఖు పువ్వుల పొడి లేదా రసంలో కొద్దిగా కలబంద జెల్ కలపాలి. దీన్ని ముఖానికి రాసుకుని మర్దన చేసుకోవాలి. ఎండ వల్ల దెబ్బతిన్న చర్మాన్ని ఇది ప్రశాంతపరుస్తుంది. మొటిమలు, మంటను తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది.పెరుగు, శంఖు పువ్వు ప్యాక్:శంఖు పువ్వుల రసాన్ని రెండు స్పూన్ల తాజా పెరుగుతో కలపాలి. పెరుగులోని లాక్టిక్ ఆమ్లం చర్మంపై ఉన్న మృతకణాలను తొలగిస్తుంది. శంఖు పువ్వులోని యాంటీ ఆక్సిడెంట్లు ముఖంపై ముడతలు రాకుండా అడ్డుకుంటాయి.ముల్తానీ మట్టి, శంఖు పువ్వు ప్యాక్:జిడ్డు చర్మం ఉన్నవారికి ఇది చాలా మంచిది. ముతానీ మట్టిలో శంఖు పువ్వుల కషాయం లేదా పొడి కలిపి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి రాసి పూర్తిగా ఆరిన తర్వాత కడిగేయాలి. ఇది అదనపు నూనెను తొలగించి, రంధ్రాలను శుభ్రం చేస్తుంది.సహజసిద్ధమైన ఈ శంఖు పువ్వు ఫేస్ ప్యాక్స్‌ను వారానికి ఒకటి లేదా రెండుసార్లు క్రమం తప్పకుండా వాడుతుంటే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మీ చర్మం సహజంగా, కాంతివంతంగా మెరుస్తుంది!




## మెరిసే చర్మం కోసం శంఖు పువ్వు ఫేస్ ప్యాక్స్..యవ్వనం ఎప్పుడూ మీ వెంటే..!

ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని పొందడానికి రసాయనాలతో కూడిన క్రీమ్‌లకు బదులుగా ఆయుర్వేద, సహజసిద్ధమైన పదార్థాలను వాడటం ఎంతో మేలు. అటువంటి వాటిలో శంఖు పువ్వు అగ్రస్థానంలో ఉంటుంది. ఆకర్షణీయమైన నీలి రంగులో ఉండే ఈ పూలలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, యవ్వనంగా ఉంచుతాయి. చర్మ సౌందర్యానికి శంఖు పువ్వును ఉపయోగించి తయారు చేసుకునే 4 సులువైన ఫేస్ ప్యాక్‌లు ఇక్కడ ఉన్నాయి.సహజసిద్ధమైన సౌందర్య సాధనాలలో శంఖు పువ్వు కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉండే ఈ పువ్వులు చర్మానికి అద్భుతమైన నిగారింపును ఇస్తాయి. వృద్ధాప్య లక్షణాలను తగ్గించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేయడంలో ఇది చాలా సహాయపడుతుంది. క్రమం తప్పకుండా ఈ శంకు పువ్వు ఫేస్ ప్యాక్స్‌ను ముఖానికి వేసుకోవడం ద్వారా మొటిమలు తగ్గి, ముఖం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది.శంఖు పువ్వు, తేనె ఫేస్ ప్యాక్:కొన్ని తాజా శంఖు పువ్వులను మెత్తగా పేస్ట్ చేసి, అందులో ఒక స్పూన్ స్వచ్ఛమైన తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించి 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. తేనె చర్మానికి తగిన తేమను అందించి కాంతివంతం చేస్తుంది.అలోవెరా జెల్, శంఖు పువ్వు ప్యాక్:శంఖు పువ్వుల పొడి లేదా రసంలో కొద్దిగా కలబంద జెల్ కలపాలి. దీన్ని ముఖానికి రాసుకుని మర్దన చేసుకోవాలి. ఎండ వల్ల దెబ్బతిన్న చర్మాన్ని ఇది ప్రశాంతపరుస్తుంది. మొటిమలు, మంటను తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది.ఆరోగ్య ప్రదాయిని నోని.. సర్వరోగాలను నయం చేసే అమృతం!పెరుగు, శంఖు పువ్వు ప్యాక్:శంఖు పువ్వుల రసాన్ని రెండు స్పూన్ల తాజా పెరుగుతో కలపాలి. పెరుగులోని లాక్టిక్ ఆమ్లం చర్మంపై ఉన్న మృతకణాలను తొలగిస్తుంది. శంఖు పువ్వులోని యాంటీ ఆక్సిడెంట్లు ముఖంపై ముడతలు రాకుండా అడ్డుకుంటాయి.ముల్తానీ మట్టి, శంఖు పువ్వు ప్యాక్:జిడ్డు చర్మం ఉన్నవారికి ఇది చాలా మంచిది. ముతానీ మట్టిలో శంఖు పువ్వుల కషాయం లేదా పొడి కలిపి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి రాసి పూర్తిగా ఆరిన తర్వాత కడిగేయాలి. ఇది అదనపు నూనెను తొలగించి, రంధ్రాలను శుభ్రం చేస్తుంది.సహజసిద్ధమైన ఈ శంఖు పువ్వు ఫేస్ ప్యాక్స్‌ను వారానికి ఒకటి లేదా రెండుసార్లు క్రమం తప్పకుండా వాడుతుంటే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మీ చర్మం సహజంగా, కాంతివంతంగా మెరుస్తుంది!




## ఇవి రోజూ గుప్పెడు తింటే కళ్లజోడుకు బైబై.. అరకిలో మీటర్ లో ఉన్న మనిషిని గుర్తుపడతారు

ఆధునిక జీవనశైలిలో సెల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర స్క్రీన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. దీని ప్రభావం కంటిచూపుపై తీవ్రంగా పడుతోంది. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అనేక మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారు, తరచుగా కళ్ళజోడు పవర్ మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.విటమిన్ సి (300-500 మిల్లీగ్రాములు): రోజుకు 50-100 మిల్లీగ్రాముల విటమిన్ సి శరీరానికి సరిపోతుంది. కానీ కంటి రెటీనా లేదా మ్యాకులా సమస్యలు ఉన్నవారు వీటిని రిపేర్ చేయడానికి 300-500 మిల్లీగ్రాములు తీసుకోవడం అవసరం. 100 గ్రాముల జామకాయలో సుమారు 200 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. రోజుకు రెండు జామకాయలు, పెద్ద ఉసిరికాయ ముక్కలు తినడం వలన అవసరమైన మోతాదును సులభంగా పొందవచ్చు.ల్యూటిన్, జియోగ్జాంతిన్ (12 మిల్లీగ్రాములు): కంటికి అత్యవసరమైన ఈ రెండు పోషకాలు కలిసి రోజుకు 12 మిల్లీగ్రాములు కావాలి. 100 గ్రాముల పాలకూరలో 11.3 మిల్లీగ్రాములు ల్యూటిన్, జియోగ్జాంతిన్ ఉంటాయి. పచ్చి బఠానీలు (4 మిల్లీగ్రాములు), బ్రోకలీ (1.1 మిల్లీగ్రామ్) కూడా వీటిని అందిస్తాయి. ముఖ్యంగా, పిస్తా పప్పులో అధిక మొత్తంలో (2903 మిల్లీగ్రాములు) ఈ పోషకాలు ఉన్నాయని చెబుతున్నారు.జింక్ (80 మిల్లీగ్రాములు): శరీరానికి 8.8 మిల్లీగ్రాముల జింక్ అవసరం కాగా, కంటి సమస్యలు ఉన్నవారు 80 మిల్లీగ్రాములు తీసుకోవాలని సిఫార్సు చేయబడింది. గుమ్మడి గింజల పప్పు జింక్‌కు అద్భుతమైన వనరు. వీటిని కారప్పొడి రూపంలో, నానబెట్టి లేదా పేస్ట్ చేసి వంటల్లో వాడటం మంచిది.విటమిన్ ఎ (900 మైక్రోగ్రాములు): సాధారణంగా 600 మైక్రోగ్రాముల విటమిన్ ఎ



సరిపోతుంది. కానీ కంటి సమస్యలు ఉన్నవారు 900 మైక్రోగ్రాములు అందించాలి. ఆకుకూరలు, ముఖ్యంగా కొత్తిమీర, మునగాకు, కరివేపాకు, అలాగే క్యారెట్ జ్యూస్ వంటివి విటమిన్ ఎ (బీటా కెరోటిన్ రూపంలో) అందించి, శరీరంలోకి వెళ్ళాక విటమిన్ ఎగా మారుతుంది.

## తేనె మంచిదని ఎక్కువగా తీసుకుంటున్నారా..? ఇప్పుడు చెప్పే ప్రాబ్లమ్స్‌ని కోరి తెచ్చుకున్నట్లే..!

తేనెను చాలా కాలం నుంచి ఒక దివ్యౌషధంగా, ఆరోగ్యకరమైన ఆహార పదార్థంగా భావిస్తున్నారు. దగ్గు, జలుబు తగ్గడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, బరువు తగ్గించే ప్రయత్నాలలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా తేనెను విస్తృతంగా ఉపయోగిస్తుంటాం. గోరువెచ్చని నీటిలో తేనె కలుపుకుని తాగడం మనలో చాలామందికి నిత్య అలవాటు. అయితే, సహజ సిద్ధమైనదానితో ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదని భావించడం పొరపాటవుతుంది. తేనెను మోతాదుకు మించి తీసుకుంటే శరీరంపై అనేక ప్రతికూల ప్రభావాలు పడతాయి.తేనె ఆరోగ్యానికి ఎంతో మంచిదని భావించి చాలామంది దీన్ని ప్రతిరోజూ అధిక మొత్తంలో తీసుకుంటుంటారు. అయితే, ఇందులో సహజమైన చక్కెరలతో పాటు కేలరీలు కూడా అధికంగా ఉంటాయి. తేనెను మోతాదుకు మించి తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవేంటో వివరంగా చూద్దాం..రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతేనెలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వంటి సహజ చక్కెరలు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందించినప్పటికీ, దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరుగుతాయి. ముఖ్యంగా మధుమేహం వ్యాధితో బాధపడేవారు తేనెను సహజమైనదే కదా అని విచక్షణారహితంగా తీసుకుంటే అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.బరువు పెరిగే అవకాశంచక్కెరతో పోలిస్తే తేనె కొంత మేలు చేస్తుందనే అపోహతో కొందరు దీనిని అధికంగా వాడుతుంటారు. కానీ, తేనెలో కూడా తగినన్ని కేలరీలు ఉంటాయి. రోజువారీ ఆహారంలో ఇప్పటికే అందాల్సిన దానికంటే ఎక్కువ కేలరీలు అందుతుంటే, అదనంగా తేనెను కూడా జోడించడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోయి బరువు సులభంగా పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలనుకునేవారు కూడా తేనెను మితంగానే తీసుకోవాలి.దంతాల ఆరోగ్యం దెబ్బతినడంతేనెలో ఉండే అంటుకునే స్వభావం, అధిక చక్కెరల శాతం దంతక్షయానికి కారణం కావచ్చు. తేనె తిన్న తర్వాత లేదా రాత్రి నిద్రపోయే ముందు దంతాలను సరిగ్గా శుభ్రం చేసుకోకపోతే, నోటిలోని బ్యాక్టీరియా ఆ



చక్కెరలతో చర్య జరిపి దంతాల ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది.జీర్ణ సంబంధిత సమస్యలుతేనెలో ఉండే ఫ్రక్టోజ్ కంటెంట్ కొందరిలో సరిగ్గా జీర్ణం కాకపోవచ్చు. దీనివల్ల కడుపులో ఉబ్బరం, గ్యాస్ ఏర్పడటం, కడుపునొప్పి లేదా విరేచనాలు వంటి జీర్ణ సంబంధిత అసౌకర్యాలు తలెత్తుతాయి. సున్నితమైన జీర్ణవ్యవస్థ కలిగినవారు తేనె విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.అలర్జీలు, శిశువులకు ప్రమాదం కొంతమందిలో తేనె లేదా దానిలోని పుప్పొడి రేణువులు అలర్జీ ప్రతిచర్యలను కలిగిస్తాయి. దీనివల్ల చర్మంపై దద్దుర్లు, దురద వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతకంటే ముఖ్యంగా, ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పసిపిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తేనె ఇవ్వకూడదు. ఇందులో ఉండే కొన్ని బ్యాక్టీరియా రేణువులు శిశువులలో ప్రాణాంతకమైన ఇన్ఫాంట్ బాటులిజం అనే తీవ్రమైన వ్యాధికి దారితీస్తాయి.తేనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నది వాస్తవమే అయినప్పటికీ, ఏదైనా అతిగా వాడితే అనర్థమే. సమతుల్యమైన జీవనశైలి కోసం తేనెను రోజువారీ ఆహారంలో కేవలం పరిమిత మోతాదులో మాత్రమే భాగం చేసుకోవడం ఉత్తమం. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల లేదా నిపుణుల సలహా తీసుకోవడం ఎప్పుడూ మంచిది.

## పండగల అలసటను పోగొట్టుకుని కొత్త ఉత్సాహాన్ని పొందడం ఎలా?.. ఈ సింపుల్ టిప్స్ పాటిస్తే సరి..

మన సంప్రదాయ పండగలు అంటేనే ఇళ్లు శుభ్రం చేయడం, పిండివంటలు చేయడం, బంధువులతో గడపడం, పూజలు, షాపింగ్‌లతో ఎంతో హడావుడిగా గడిచిపోతాయి. ఈ వేడుకలు మనకు అంతులేని ఆనందాన్ని ఇస్తాయడంలో సందేహం లేదు. కానీ, ఈ హడావుడి ముగిసేసరికి శరీరం, మనసు తీవ్రమైన అలసట బారిన పడతాయి. దీనినే ఫెస్టివ్ బర్న్‌అవుట్ అంటారు. పండగలు ముగిసిన తర్వాత శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి, ఉత్సాహంగా మారడానికి కొన్ని సులభమైన జీవనశైలి చిట్కాలను పాటించడం చాలా అవసరం.పండగలు సంతోషాన్ని తెచ్చినప్పటికీ, నిరంతర పనులు, నిద్రలేమి కారణంగా శారీరకంగా, మానసికంగా తీవ్రమైన అలసట కలుగుతుంది. ఈ అలసటను అధిగమించడానికి పండగ ముగిసిన వెంటనే ఏం చేయాలి..? అలసట, నీరసం తగ్గాలంటే ఏం చేయాలి..? నిపుణులు చెప్పే ఆ చిట్కాలేంటో వివరాల్లోకి వెళితే..
ఒక రోజు పూర్తి విశ్రాంతి తీసుకోవడం పండగల సమయంలో రాత్రి నిద్ర సరిగా లేకపోవడం, అధిక పనిభారం




వల్ల శరీరం నీరసించిపోతుంది. కాబట్టి, పండగలు ముగిసిన వెంటనే వచ్చే రోజును పూర్తిగా విశ్రాంతికే కేటాయించాలి. ఎలాంటి హడావుడి పనులు పెట్టుకోకుండా శరీరానికి తగినంత నిద్ర, విశ్రాంతి ఇవ్వడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. హృదయ స్పందన రేటు సాధారణ స్థితికి చేరుకుంటుంది.తేలికపాటి ఆహారం, హైడ్రేషన్ పండగ రోజుల్లో నూనెతో చేసిన వంటకాలు, స్వీట్లు, చక్కెర పదార్థాలు ఎక్కువగా తింటుంటాం. దీనివల్ల జీర్ణవ్యవస్థపై అదనపు భారం పడుతుంది. పండగ తర్వాత కొద్ది రోజుల పాటు ఆయిల్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పీచు పదార్థాలు ఉండే తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే, పండగ పనుల్లో నీళ్లు తాగడం మర్చిపోతుంటాం కాబట్టి శరీరం డీహైడ్రేట్ అవుతుంది. రోజూ తగినన్ని నీళ్లు, కొబ్బరి నీరు లేదా మజ్జిగ తీసుకోవడం ద్వారా శరీరం హైడ్రేట్‌గా ఉండి శక్తి అందుతుంది.కండరాల నొప్పులకు స్ట్రెచింగ్ గంటల తరబడి పూజలు చేయడం, నిలబడటం లేదా ప్రత్యేక నృత్యాలు, వేడుకలలో పాల్గొనడం వల్ల కండరాలు బిగుసుకుపోయి నొప్పులు వస్తాయి. ఈ సమయంలో శరీరం తేలికగా ఉండేలా చిన్నపాటి స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడం వల్ల కండరాల నొప్పులు తగ్గుతాయి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.ప్రశాంతమైన వాతావరణం, మానసిక ప్రశాంతత అధిక జనం, బంధువుల రాకపోకలు, పనుల ఒత్తిడి వల్ల మానసికంగా కూడా అలసిపోతాం. పండగలు అయిపోయాక కాస్త ప్రశాంతమైన వాతావరణంలో, ఒంటరిగా లేదా మీకు ఇష్టమైన పుస్తకాలు చదువుతూ కొంత సమయం గడపండి. ఇది మీ మనసును ప్రశాంతపరుస్తుంది. మానసిక ఒత్తిడిని పూర్తిగా మాయం చేస్తుంది.పండగలు సంతోషంగా ముగిసినా, శరీరం కోలుకోవడం కూడా అంతే ముఖ్యం. చిన్నపాటి విశ్రాంతి, సరైన ఆహారపు అలవాట్లతో పండగ అలసటను ఇట్టే తరిమికొట్టి, మరుసటి రోజు నుంచి మీ పనుల్లో మరింత ఏకాగ్రతతో, ఉత్సాహంగా పాల్గొనవచ్చు.

## తమిళ పాలిటిక్స్‌లోకి మరో సినీ సంచలనం రాబోతోందా ?

తమిళనాడు రాజకీయాల్లో మరో సినీ సంచలనం రాబోతోందా? వెండితెరపై తనదైన ముద్ర వేసిన ధనుష్.. ఇప్పుడు పొలిటికల్ తెరపైకి అడుగుపెట్టబోతున్నారా? రాజకీయాలపై ధనుష్ ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోయినా, అభిమానుల సంఘం హడావుడితో కొత్త ఊహాగానాలకు తెరలేపాయి. మరి ధనుష్ ఫ్యాన్ క్లబ్, అభిమాన సంఘం కార్యకలాపాలకే పరిమితమా.? లేక రాజకీయ ప్రయాణానికి తొలి అడుగా..? ధనుష్ రాకపై సీఎం విజయ్ పార్టీ రియాక్షన్ ఏంటి ?తమిళ రాజకీయాల్లో సినీ గ్లామర్‌కు, పొలిటికల్ పవర్‌కు మధ్య విడదీయలేని బంధం ఉంది. వెండితెరపై స్టార్‌డమ్ సంపాదించి.. ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి.. ఏకంగా సీఎం పీఠాన్ని అధిరోహించిన చరిత్ర తమిళనాడుది. ఇప్పుడు విజయ్ ప్రస్థానం ఆ చరిత్రకు మరో అధ్యాయాన్ని జోడించింది. సినిమా కెరీర్‌ను పక్కనపెట్టి.. రాజకీయాలే టార్గెట్‌గా మార్చుకున్న విజయ్, ఏకంగా ముఖ్యమంత్రి స్థాయికి చేరారు. ఇప్పుడు మరో సినీ స్టార్ ధనుష్ చుట్టూ రాజకీయ ఊహాగానాలు మొదలయ్యాయి. అభిమాన సంఘం పేరును 'ధనుష్ నర్పణి ఇయక్కం'గా మార్చడం.. కోయంబత్తూరులో వేలాది మంది ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం.. త్వరలోనే ధనుష్ రాజకీయ ఆరంగేట్రం ఉంటుందన్న ప్రచారం ఊహందుకుంది.ధనుష్ అభిమాన సంఘం ఇప్పుడు 'ధనుష్ నర్పణి ఇయక్కం. అంటే ధనుష్ సంక్షేమ ఉద్యమమని అర్థం. కోయంబత్తూరులో నిర్వహించిన సమావేశానికి సుమారు 3 వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. క్రమశిక్షణ.. సామాజిక సేవ.. ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించారు. మాజీ జర్నలిస్ట్, మాజీ అన్నాడీఎంకే ఎంపీ రబీ బెర్నార్డ్ కూడా సమావేశంలో ప్రసంగించారు. అయితే ఈ సమావేశానికి ధనుష్ హాజరుకాలేదు. రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన ప్రకటించనూ లేదు. అయినా అభిమాన సంఘాల హడావుడి మాత్రం మొదలైంది.మరోవైపు ధనుష్ రీ ఎంట్రీపై టీవీకే సంచలన వ్యాఖ్యలు చేసింది. ధనుష్ రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తామని, కానీ తమ అధినేత విజయ్‌లా ఫస్ట్ అటెంప్ట్‌లోనే సీఎం కావడం అసాధ్యమంటోంది. టీవీకే ఎంతోమందికి స్ఫూర్తినిచ్చిందని, అయితే విజయ్ రాజకీయ సక్సెస్ వన్‌డేలో రాలేదని చెప్పుకొచ్చింది. నిజానికి విజయ్ రాజకీయ ప్రస్థానం వెనుక అభిమాన సంఘాల పాత్ర కీలకం. ఒకప్పుడు అభిమాన సంఘాలుగా ఉన్న నెట్‌వర్క్‌ను.. క్రమంగా సేవా కార్యక్రమాల వేదికగా మార్చారు. ఉచితంగా ఆహారం పంపిణీ చేయడం.. లైబ్రరీలు ఏర్పాటు చేయడం..వంటి కార్యక్రమాలతో ప్రజలకు విజయ్ బాగా దగ్గరయ్యారు.ఇప్పుడు ధనుష్ అభిమాన



సంఘం కూడా సంక్షేమ కార్యకలాపాలపై దృష్టి పెట్టడంతో.. విజయ్ మోడల్‌తో పొలిటికల్ ఎంట్రీ ఇవ్వోతున్నారా అన్న చర్చ మదలైంది. అయితే ఇదంత ఈజీ వే కాదంటోంది టీవీకే. రాజకీయ పార్టీని నడపడం.. ఎన్నికల్లో విజయం సాధించడం అనుకున్నంత సులువు కాదంటూ ధనుష్ రాజకీయ ఎంట్రీపై ఇన్‌డైరెక్ట్‌గా చురకలు అంటిస్తోంది టీవీకే.మొత్తానికి విజయ్ సీఎం పీఠాన్ని అధిరోహించిన తర్వాత.. తమిళనాట సినీ తారల పొలిటికల్ ఫ్యూచర్‌పై రోజుకో న్యూస్ బయటకు వస్తోంది. ప్రస్తుతానికి ధనుష్ పొలిటికల్ ఎంట్రీపై అభిమానుల హడావుడి తప్ప దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అధికారికంగా ధనుష్ ఎక్కడా రాజకీయాల్లోకి వస్తున్నట్లు చెప్పలేదు. మరి కేవలం ఊహాగానాలకే టీవీకే నుంచి ఆరేంజ్ రియాక్షన్ వచ్చిదంటే, రియల్‌గానే రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందోనన్న ఆసక్తికర చర్చ తిమిళనాడు వ్యాప్తంగా జరుగుతోంది.

## JEE Main 2027 రిజిస్ట్రేషన్‌పై వీడని ఉత్కంఠ.

జేఈఈ మెయిన్ 2027 మొదటి సెషన్ పరీక్షలు జనవరి 22 నుంచి 30 వరకు జరగనున్నాయి. ఎన్‌టీఏ ఇంకా రిజిస్ట్రేషన్ తేదీని ప్రకటించలేదు. గత సంవత్సరాల ట్రెండ్ ప్రకారం అక్టోబరు చివరి వారంలో దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అభ్యర్థులు తాజా అప్‌డేట్ల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలిస్తూ, అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలి..హైదరాబాద్, అక్టోబర్ 20: దేశవ్యాప్తంగా ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులకు జేఈఈ మెయిన్ (JEE Main) కీలకమైన పరీక్ష. 2027 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి సెషన్ పరీక్షల తేదీలపై ప్రకటన వెలువడిన నేపథ్యంలో, ఇప్పుడు అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభ తేదీ కోసం ఎదురుచూస్తున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, జేఈఈ మెయిన్ 2027 మొదటి సెషన్ పరీక్షలు జనవరి 22 నుంచి 30 వరకు జరగనున్నాయి. జేఈఈ మెయిన్ 2027 సెషన్-1 ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభ తేదీపై ఎన్‌టీఏ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అయితే గత సంవత్సరాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభమైన తేదీలను పరిశీలిస్తే, ఈసారి కూడా అక్టోబరు చివరి వారంలో దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారిక ప్రకటన కోసం ఎదురుచూడాలి. రిజిస్ట్రేషన్ తేదీపై వచ్చే అంచనాలను అధికారిక ప్రకటనగా భావించకూడదు.జేఈఈ మెయిన్ 2027 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి.గత సంవత్సరాల్లో ఎప్పుడు పారంభమయ్యాయి?గత సంవత్సరాల రిజిస్ట్రేషన్ తేదీలను పరిశీలిస్తే అక్టోబరు చివరి వారంలో దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలుస్తోంది.100 కిలోల కుండను తాకకుండా కదిలించాలి.. ఎలా? చిక్కుప్రశ్నJEE Main 2026: అక్టోబరు 31న రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి.JEE Main 2025: అక్టోబరు 28న దరఖాస్తుల స్వీకరణ మొదలైంది.ఈ నేపథ్యంలో జేఈఈ మెయిన్ 2027 దరఖాస్తుల ప్రక్రియ కూడా అక్టోబరు చివరి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే ఖచ్చితమైన తేదీని ఎన్‌టీఏ అధికారికంగా ప్రకటించిన తర్వాతే నిర్ధారించుకోవాలి. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదురుకాకుండా విద్యార్థులు ముందుగానే అవసరమైన వివరాలను సిద్ధం చేసుకోవడం మంచిది. ఆధార్ కార్డు లేదా సూచించిన గుర్తింపు పత్రాలు, పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్హతలకు సంబంధించిన వివరాలు, చెల్లుబాటులో ఉన్న మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, అవసరమైన ఫొటో, సంతకం, ఇతర డిజిటల్ పత్రాలు, ఆన్‌లైన్ ఫీజు చెల్లింపునకు అవసరమైన ఏర్పాట్లు, దరఖాస్తు సమయంలో ఎన్‌టీఏ జారీ చేసే అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న సూచనలు, ఫొటో పరిమాణం, పత్రాల ఫార్మాట్, అర్హత ప్రమాణాలను తప్పనిసరిగా పరిశీలించాలి.జేఈఈ మెయిన్ 2027 రిజిస్ట్రేషన్ తేదీ, దరఖాస్తు విధానం, అర్హతలు, పరీక్షకు సంబంధించిన ఇతర వివరాల కోసం అభ్యర్థులు ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా పరిశీలించాలి. జేఈఈ మెయిన్ 2027 మొదటి సెషన్ పరీక్షలు జనవరి 22 నుంచి 30 వరకు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులు ఇప్పటి నుంచే పరీక్షా సన్నద్ధతతో పాటు దరఖాస్తుకు అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ల ప్రారంభ తేదీపై అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే వెబ్‌సైట్‌లో వివరాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.




## BSF హెడ్ కానిస్టేబుల్ RO,RM పరీక్షల షెడ్యూల్ విడుదల..

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF) హెడ్ కానిస్టేబుల్ రేడియో ఆపరేటర్ (RO), రేడియో మెకానిక్ (RM) పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT) 2026 నవంబర్ 2న రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నారు. శారీరక సామర్థ్య పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు అక్టోబర్ 22 నుంచి అధికారిక వెబ్‌సైట్ తీవష్.ఎంట.స్త్రశీజ.ఱఅ ద్వారా అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..హైదరాబాద్, అక్టోబర్ 20: బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF) హెడ్ కానిస్టేబుల్ (రేడియో ఆపరేటర్), హెడ్ కానిస్టేబుల్ (రేడియో మెకానిక్) పోస్టుల భర్తీకి సంబంధించి కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ పోస్టులకు ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించే కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT) తేదీని ప్రకటించింది. అధికారిక నోటీసు ప్రకారం, ఈ పరీక్షలు 2026 నవంబర్ 2న రెండు షిఫ్టుల్లో జరగనున్నాయి. శారీరక సామర్థ్య పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు అక్టోబర్ 22 నుంచి తమ ఈ-అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. BSF విడుదల చేసిన పరీక్షల షెడ్యూల్ ప్రకారం.. హెడ్ కానిస్టేబుల్ (రేడియో ఆపరేటర్) పోస్టుకు మొదటి షిఫ్టులో, హెడ్ కానిస్టేబుల్ (రేడియో మెకానిక్) పోస్టుకు రెండో షిఫ్టులో పరీక్ష నిర్వహించనున్నారు.పరీక్ష తేదీ: నవంబర్ 2, 2026 మొదటి షిఫ్ట్: ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు రెండో షిఫ్ట్: మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు అడ్మిట్ కార్డుల విడుదల: అక్టోబర్ 22, 2026 నుంచిఅక్టోబర్ 22 నుంచి అడ్మిట్ కార్డులు శారీరక సామర్థ్య పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు రిక్రూట్‌మెంట్ పోర్టల్ ద్వారా ఈ-అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అడ్మిట్ కార్డు అందుబాటులోకి వచ్చినట్లు అభ్యర్థుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, ఈ-మెయిల్‌కు సమాచారం పంపించనున్నారు. అడ్మిట్ కార్డులను పోస్టు ద్వారా పంపించరు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అడ్మిట్ కార్డులో పేర్కొన్న సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. అధికారిక నోటీసు ప్రకారం, మొదటి షిఫ్ట్ అభ్యర్థులు ఉదయం 7:30 గంటలకు, రెండో షిఫ్ట్ అభ్యర్థులు ఉదయం 11:30 గంటలకు రిపోర్ట్ చేయాలి.పరీక్షకు వెళ్లే ముందు ఈ విషయాలు గుర్తుంచుకోండిఅభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లేటప్పుడు ఈ-అడ్మిట్ కార్డు ప్రింట్ కాపీతో పాటు, అడ్మిట్ కార్డులో సూచించిన ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకెళ్లాలి. ఈ పత్రాలు లేకపోతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. పరీక్ష పూర్తయిన తర్వాత అడ్మిట్ కార్డును అధికారులు తీసుకుంటారు కాబట్టి, భవిష్యత్తు అవసరాల కోసం ముందుగానే అదనపు కాపీని ఉంచుకోవాలి. పరీక్ష కేంద్రం వివరాలను అడ్మిట్ కార్డులో జాగ్రత్తగా పరిశీలించాలి.




# జాతీయం అంతర్జాతీయం

National&International

## కిమ్ జోంగ్ ఉన్‌కు బ్రెయిన్ హ్యామరేజ్ కోమాలోకి వెళ్లారా...?

ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఆరోగ్యంపై మరోసారి తీవ్ర ఊహాగానాలు మొదలయ్యాయి. బ్రెయిన్ హ్యామరేజ్, కోమాలోకి వెళ్ళడం, మృతి వంటి వార్తలు వైరల్ అయ్యాయి. అయితే, ఈ వదంతులను ఖండిస్తూ ఉత్తర కొరియా అధికార మీడియా కిమ్ ఓ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ఫోటోలను విడుదల చేసింది. చైనా అసమ్మతివాది చేసిన పోస్టుల ద్వారా ఈ పుకార్లు వ్యాపించాయి.ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఆరోగ్యంపై మరోసారి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు మొదలయ్యాయి. ఆయనకు బ్రెయిన్ హ్యామరేజ్ అయిందని, కోమాలోకి వెళ్లి మృతి చెందారని నిరాధార వార్తలు సామాజిక మాధ్యమాల్లో తీవ్రంగా ప్రచారమయ్యాయి. ఈ పుకార్ల నేపథ్యంలో, ఉత్తర కొరియా అధికార మీడియా స్పందిస్తూ, కిమ్ జోంగ్ ఉన్ ఓ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ఫోటోలను విడుదల చేయడం ద్వారా ఈ వదంతులను ఖండించే ప్రయత్నం చేసింది. గతంలో కూడా ఆయన ఆరోగ్యానికి సంబంధించిన వదంతులు పలుమార్లు వెలుగులోకి వచ్చాయి. తాజాగా, ఆయన మృతి చెందారన్న వార్తలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వేళ, కిమ్ పబ్లిక్‌లో కనిపించారు.ఉత్తర కొరియా అధికారిక వార్తా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (KCNA) సోమవారం ఆయన ఓ గార్మెంట్ ఫుట్‌వేర్ ఎగ్జిబిషన్‌ను సందర్శించినట్లు వెల్లడించింది. అందుకు సంబంధించిన చిత్రాలను కూడా విడుదల చేసింది. పిల్లల బూట్లను పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు ఇస్తున్నట్లు చిత్రాల్లో స్పష్టంగా ఉంది. ఒక ఫోటోలో చిన్న గులాబీ రంగు షూను వంగిమరీ చూస్తుండగా, మరో చిత్రంలో చేతులు చాచి అధికారులతో మాట్లాడుతున్నట్లు ఉంది. ఇంకొక ఫోటోలో దమ్మికి వేసి ఉన్న మహిళల కోటును పరిశీలిస్తున్నారు. ఈ తాజా పుకార్లకు మూలం అమెరికాలో ఉంటున్న చైనా డెమోక్రసీ పార్టీకి చెందిన అసమ్మతివాది వాంజున్ జియా. ఆదివారం ఆయన ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా వరుస పోస్టులు పెట్టడంతో కిమ్ ఆరోగ్యంపై ఊహాగానాలు మొదలయ్యాయి. జియా తన పోస్టులలో, కిమ్ మృతి చెందారని, వారసత్వ పోరు తలెత్తకుండా చైనా 9,000 మంది సైనికులను ప్యాంగాంగ్‌కు పంపిందని పేర్కొన్నారు. మెదడులో రక్తస్రావం సమస్యతో బాధపడుతున్న కిమ్‌కు చికిత్స చేసేందుకు బీజింగ్‌లోని పెకింగ్ యూనియన్ మెడికల్ కాలేజ్‌కు చెందిన ప్రత్యేక వైద్య బృందం ఉత్తర కొరియా వెళ్లిందని ఆయన ఆరోపించారు. కోమాలోకి వెళ్ళిన కిమ్‌ను మెరుగైన చికిత్స కోసం బీజింగ్‌కు తరలించారని, అయితే వైద్యులు ఆయన్ను కాపాడలేకపోయారని జియా పేర్కొన్నారు. మృతి చెందిన అనంతరం కిమ్ మృతదేహాన్ని



రహస్యంగా ఉత్తర కొరియాకు తరలించారని జియా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్‌గా మారాయి.ఉత్తర కొరియా నేతల ఆరోగ్య పరిస్థితిపై అంతర్జాతీయ సమాజానికి ఎప్పుడూ ఆసక్తి ఉంటుంది, ఎందుకంటే ఈ సమాచారం దేశ రాజకీయ స్థిరత్వం, భవిష్యత్ దిశపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. అధికారిక మీడియా ఫోటోల ద్వారా పుకార్లను తిప్పికొట్టే ప్రయత్నం చేసినప్పటికీ, ఉత్తర కొరియా సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచే విధానం వల్ల ఇలాంటి ఊహాగానాలు తరచుగా తలెత్తుతాయి. అంతర్జాతీయ మీడియా ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తోంది.

## మరణం గురించి మాట్లాడిన ఫాదర్.. గోడకు ఉన్న భారీ శిలువ కూలి మృతి.. !

ఈక్వెడార్ చర్చిలో విషాదం చోటుచేసుకుంది. ప్రార్థనలు నిర్వహిస్తూ మరణం, జీవితం గురించి సందేశం ఇస్తున్న ఓ క్యాథలిక్ పాస్టర్.. కొద్ది క్షణాలకే ప్రాణాలు విడిచారు. వెనుక గోడకు అమర్చిన భారీ శిలువ హఠాత్తుగా ఊడి తలపై పడటంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటన చర్చిలో ప్రత్యక్ష ప్రసారం అవుతుండగా కెమెరాలో కార్డైంది.ఈక్వెడార్ చర్చిలో విషాదం చోటుచేసుకుంది. ప్రార్థనలు నిర్వహిస్తూ మరణం, జీవితం గురించి సందేశం ఇస్తున్న ఓ క్యాథలిక్ పాస్టర్.. కొద్ది క్షణాలకే ప్రాణాలు విడిచారు. వెనుక గోడకు అమర్చిన భారీ శిలువ హఠాత్తుగా ఊడి తలపై పడటంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటన చర్చిలో ప్రత్యక్ష ప్రసారం అవుతుండగా కెమెరాలో రికార్డైంది. మరణం గురించి మాట్లాడిన కొద్దిసేపటికే విషాదం ఈక్వెడార్ దేశం గుయాక్విల్‌లోని చర్చిలో ఫాదర్ పాట్రిసియో ఆల్ఫ్రెడో సాంచెజ్ మోలినారి ప్రార్థనలు నిర్వహిస్తుండగా ప్రమాదం జరిగింది. ప్రార్థనలో భాగంగా ఆయన జీవితం విలువ, మరణం గురించి వివరించారు. మనిషి జీవితం శాశ్వతం కాదని, ఏదో ఒక రోజు ప్రతి ఒక్కరూ మరణించాల్సిందేనని చెప్పారు.'ఒక రోజు ఇక్కడ ఉన్న మనం అందరం కూడా మరణిస్తాం. కొన్నిసార్లు మనం కొన్ని పనుల కోసం కేటాయించే సమయం కంటే దేవుడితో గడిపే సమయమే ఎక్కువ అర్థవంతమైంది' అన్నారు. ఆ తర్వాత అందరినీ ఆశీర్వదించాలని దేవుడిని ప్రార్థించేందుకు సిద్ధమయ్యారు. అంతలోనే ఆయన వెనుక గోడకు అమర్చిన భారీ శిలువ ఒక్కసారిగా ఊడి ముందుకు పడింది.కుప్పకూలిన ఫాదర్.. తలపై పడిన భారీ శిలువ..ఆ సమయంలో ఫాదర్ మోలినారి బలిపీఠం వెనుక నిలబడి భక్తుల వైపు చూస్తున్నారు. తన వెనుక జరుగుతున్న ప్రమాదాన్ని ఆయన గుర్తించలేకపోయారు. అకస్మాత్తుగా శిలువ ఆయన తల వెనుక భాగంపై పడటంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. శిలువ పడిన తర్వాత ఆయన తిరిగి లేవలేదు. ఈ దృశ్యాన్ని చూసిన భక్తులు భయంతో కేకలు వేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. కొందరు వెంటనే ఆయన వద్దకు పరుగెత్తి సహాయం కోసం ప్రయత్నించగా, మరికొందరు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అత్యవసర వైద్య సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. అయితే, అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయారు. చర్చిలో ప్రార్థనలు ప్రత్యక్ష ప్రసారం అవుతుండటంతో ఈ ప్రమాదం కెమెరాలో రికార్డైంది. అనంతరం ఆ లైవ్‌స్ట్రీమ్‌ను తొలగించారు.ఫాదర్ మృతిపై చర్చి సంతాపం ఫాదర్ మోలినారి మృతిపై గుయాక్విల్ ఆర్చ్ డయోసిస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఆయన జ్ఞాపకార్థం ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసింది. గోడకు అమర్చిన భారీ శిలువ ఎందుకు ఊడిపోయిందనే విషయం తెలియలేదు. ఈ ప్రమాదానికి గల కారణాలపై చర్చి అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. మరణం గురించి భక్తులకు బోధించిన కొద్దిసేపటికే ఫాదర్ ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేస్తోంది. ఈ విషాద ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



## 12వ అంతస్తు నుంచి వేలాడిన మూడేళ్ల చిన్నారి..

చైనాలో ఓ మూడేళ్ల చిన్నారి 12వ అంతస్తులోని ఫ్లాట్ కిటికీ గ్రిల్ నుంచి బయటకు వేలాడుతూ కనిపించింది. తల కిటికీకి ఉన్న ఇనుప గ్రిల్ మధ్యలో ఇరుక్కుపోవడంతో చిన్నారి కింద పడిపోయే ప్రమాదం ఏర్పడింది. అక్కడికి చేరుకున్న పొరుగువారు, సెక్యూరిటీ సిబ్బంది చిన్నారి శరీరానికి కింద నుంచి స్టూల్‌ను సపోర్టుగా పెట్టి, అగ్నిమాపక సిబ్బంది వచ్చే వరకు చిన్నారి పడిపోకుండా కాపాడారు.చైనాలో ఓ మూడేళ్ల చిన్నారి 12వ అంతస్తులోని ఫ్లాట్ కిటికీ గ్రిల్ నుంచి బయటకు వేలాడుతూ కనిపించింది. తల కిటికీకి ఉన్న ఇనుప గ్రిల్ మధ్యలో ఇరుక్కుపోవడంతో చిన్నారి కింద పడిపోయే ప్రమాదం ఏర్పడింది. అక్కడికి చేరుకున్న పొరుగువారు, సెక్యూరిటీ సిబ్బంది చిన్నారి శరీరానికి కింద నుంచి స్టూల్‌ను సపోర్టుగా పెట్టి, అగ్నిమాపక సిబ్బంది వచ్చే వరకు చిన్నారి పడిపోకుండా కాపాడారు. మూడేళ్ల బాలిక ఇంట్లో ఒంటరిగా ఉంది. చిన్నారి తండ్రి పనికి వెళ్లగా.తల్లి నిద్రపోతున్న కుమార్తెను ఇంట్లోనే వదిలి సరుకులు కొనడానికి బయటకు వెళ్లింది. ఆ సమయంలో చిన్నారి నిద్రలేచి కిటికీ దగ్గరకు వెళ్లింది.



అక్కడి ఇనుప గ్రిల్‌ను దాటి బయటకు వెళ్లే ప్రయత్నంలో ఆమె తల రెండు ఇనుప కడ్డీల మధ్య ఇరుక్కుపోయింది. దీంతో చిన్నారి శరీరం మొత్తం కిటికీ బయటకు వేలాడుతూ ఉండిపోయింది.స్టూల్‌తో చిన్నారికి అండగా నిలిచిన పొరుగువారు12వ అంతస్తు నుంచి చిన్నారి వేలాడుతూ ఉండటాన్ని గమనించిన ఓ స్థానిక నివాసి వెంటనే అప్రమత్తమయ్యారు.




# పర్సనల్ లోన్ ఈఎంఐ మిస్ చేశారా..? ఒక్క నెల మిస్ చేసినా భారీ మూల్యం తప్పదు..



ఇప్పటి రోజుల్లో చాలామంది తమ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు వ్యక్తిగత రుణం తీసుకుంటున్నారు. ఈ లోన్‌కు ఎలాంటి ఆస్తులు తాకట్టు పెట్టాల్సిన అవసరం ఉండదు. కేవలం మీ శాలరీ స్లిప్, ఆదాయ వనరుల ఆధారంగా అందిస్తారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైతే అనేక పర్యావసానాలు ఉంటాయి.ఆర్థిక అవసరాల కారణంగా నగదు అత్యవసరమైనప్పుడు చాలామంది పర్సనల్ లోన్ వైపు మొగ్గు చూపుతారు. కేవలం ఉద్యోగం, వ్యాపారులు చేసేవారికి మాత్రమే ఈ లోన్ మంజూరు చేస్తారు. ఉద్యోగులు తమ శాలరీ స్లిప్, వ్యాపారులు తమ ఆదాయానికి సంబంధించిన రుజువులు సమర్పించాల్సి ఉంటుంది. ఏదైనా స్థిరమైన ఆదాయం ఉంటేనే వ్యక్తిగత రుణం మంజూరవుతుంది. మీకు సిబిల్ స్కోర్ మెరుగ్గా ఉంటే వెంటనే పర్సనల్ లోన్ పొందవచ్చు.కొన్నిసార్లు జీతం ఆలస్యంగా జమ కావడం, బ్యాంకింగ్ సిస్టమ్‌లో టెక్నికల్ సమస్యలు, ఆటో డెబిట్ ఫెయిల్ కావడం వంటి కారణాలతో ఈఎంఐ చెల్లించడం ఆలస్యం కావొచ్చు. కొంతమంది ఒక్క ఈఎంఐ లేట్ అయితే ఏమీ కాదని పొరపడుతుంటారు. కానీ ఈఎంఐ చెల్లించడంలో ఆలస్యం జరిగితే భారీగా పెనాల్టీలు పడతాయి. ఆలస్యపు రుసుంలు, పెనాల్టీలు పెద్ద మొత్తంలో కట్టాల్సి వస్తుంది. దీంతో పాటు మీ క్రెడిట్ స్కోర్ కూడా దెబ్బతింటుంది.లేట్ ఛార్జీలు, జరిమానా వడ్డీల వల్ల మీరు కట్టాల్సిన మొత్తం పెరుగుతుంది. వారానికి ఒకసారి క్రెడిట్ రిపోర్టును బ్యాంకులు ఏజెన్సీలకు నివేదిస్తాయి. దీంతో మీరు ఈఎంఐ చెల్లించడం ఆలస్యమైతే మీ క్రెడిట్ రిపోర్టుపై తక్షణం ప్రభావం చూపిస్తుంది. దీని వల్ల భవిష్యత్తులో మీకు రుణాలు అందే అవకాశాలు తగ్గుతాయి.ఈఎంఐ చెల్లించడంలో ఆలస్యం చేస్తే ఆర్థిక సంస్థలు మీకు ఆటోమేటెడ్ రిమైండర్లు పంపడంతో పాటు కాల్స్ చేస్తారు. కాల్స్‌ను తిరస్కరించడం కంటే సమాధానం ఇవ్వడం ఉత్తమం. ఎందుకంటే మీ సమస్యకు ఆర్థిక సంస్థలు పరిష్కారాన్ని చూపించవచ్చు. పెనాల్టీలు తొలగించడం లాంటివి చేసే ఆస్కారం ఉంటుంది. తిరిగి చెల్లింపు పరిష్కారాలకు మీకు సహాయం చేసే ఛాన్స్ ఉంటుంది.ఒక నెల ఈఎంఐను తర్వాతి నెలకు వాయిదా వేయడం వల్ల ఒకేసారి రెండు ఈఎంఐలు చెల్లించడం భారమవుతుంది. దీని వల్ల మీరు చెల్లించాల్సిన మొత్తం పెరుగుతూ ఉంటుంది. వెంటనే చెల్లించడం వల్ల పెనాల్టీల భారం తగ్గుతుంది. దీంతో మీరు కొన్ని నెలలకు ఈఎంఐ చెల్లించడానికి కావాల్సిన నిధులను సిద్ధం చేసి పెట్టుకోండి. అత్యవసర నిధిని ఉంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. మీ దగ్గర అత్యవసర నిధులు ఉంచుకోవడం ఊహించని ఘటనల వల్ల ఈఎంఐ చెల్లించలేని పరిస్థితుల్లో అవి ఉపయోగపడతాయి.

# మీకు తెలియకుండా బ్యాంక్ అకౌంట్లో డబ్బులు కట్ అయ్యాయా..? ఇలా చేస్తే రీఫండ్ పొందవచ్చు..

మీకు తెలియకుండా బ్యాంక్ నుంచి డబ్బులు కట్ అయ్యాయా.. సైబర్ మోసానికి మీరు గురయ్యారా.. అయితే కొన్న పరిస్థితుల్లో మీరు బ్యాంక్ నుంచి పూర్తి రీఫండ్ పొందవచ్చు. ఈ మేరకు ఆర్బీఐ కొన్ని రూల్స్ తీసుకొచ్చింది. మీరు సైబర్ మోసానికి గురైనప్పుడు ఏం చేయాలనేది ఇప్పుడు చూద్దాం. మీకు తెలియకుండా బ్యాంక్ అకౌంట్లో డబ్బులు కట్ అయ్యాయా..? ఇలా చేస్తే రీఫండ్ పొందవచ్చు.. అస్సలు మిస్సవ్వకండి..ప్రస్తుతం సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మనకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్లోని సొమ్మును వివిధ పద్ధతుల ద్వారా సైబర్ మోసగాళ్లు కాజేస్తున్నారు. స్పామ్ లింక్స్, మాల్ వేర్ల ద్వారా బ్యాంక్ ఓటీపీలు తెలుసుకుని ఖాతా ఖాళీ చేస్తున్నారు. మన అకౌంట్ నుంచి డబ్బులు డెబిట్ అయినట్లు మెస్సేజ్ వస్తే కానీ సైబర్ మోసానికి గురైనట్లు మనకు తెలియదు. మీ ప్రమేయం లేకుండా మీ అకౌంట్ నుంచి డబ్బులు కట్ అయినట్లు మెస్సేజ్ వస్తే వెంటనే అప్రమత్తం అవ్వాలి. కొన్ని పరిస్థితుల్లో మీరు కోల్పోయిన సొమ్మును తిరిగి రాబట్టుకోవచ్చు. అయితే మోసం జరిగిన తీరును బట్టి ఇది ఉంటుంది. మీ తప్పిదం వల్ల జరిగితే బ్యాంకులు ఏమీ చేయలేదు. మీరే దానికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. బ్యాంక్ తప్పిదం వల్ల జరిగితే మీకు పూర్తి రీఫండ్ అందుతుంది. ఇటీవల సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న క్రమంలో రీఫండ్‌కు సంబంధించి ఆర్బీఐ కొన్ని రూల్స్ ప్రవేశపెట్టింది.రీఫండ్ మీకు భిస్తుందా..?ఆర్బీఐ నిబంధనల ప్రకారం బ్యాంక్ తప్పిదం వల్ల వినియోగదారుడు నగదు కోల్పోతే బ్యాంక్ పూర్తి రీఫండ్ అందించాల్సి ఉంటుంది. మీ ఖాతా నుంచి డబ్బులు పోయినప్పుడు ముందుగా మోసం ఎలా జరిగిందో తెలుసుకోండి. అనంతరం బ్యాంక్ సిబ్బందిని సంప్రదించి ఫ్రాడ్ జరిగినట్లు ఫిర్యాదు చేయండి. మీ బ్యాంక్ అకౌంట్ నుంచి ఇతర లావాదేవీలు, యూపీఐ చెల్లింపులు



జరగకుండా నిలిపివేయని కోరండి. లావాదేవీ ఐడీ, మోసం జరిగిన తేదీ, జరిగిన లావాదేవీలకు సంబంధించిన రికార్డులను భద్రపర్చుకోండి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి కంప్లైంట్ చేయండి. బ్యాంక్ వ్యవస్థలోని లోపం కారణంగా మీరు డబ్బులు కోల్పోయినట్లయితే బ్యాంక్‌నే బాధ్యత వహించాల్సి ఉంటుంది. థర్డ్ పార్టీ భద్రతా ఉల్లంఘన వల్ల నష్టం జరిగితే 3 రోజుల్లోపు వినియోగదారుడు ఫిర్యాదు చేయాలి. ఇలాంటప్పుడు కూడా మీరు రీఫండ్ పొందవచ్చు.రీఫండ్ ఎలా అందుతుంది..?బ్యాంక్ తప్పిదం వల్ల జరిగితే 10 రోజుల్లోపు షాడో రివర్సల్ విధానం ద్వారా వినియోగదారుడికి రీఫండ్ చేయాలి. అలాగే మోసంపై బ్యాంక్ దర్యాప్తు కొనసాగించాలి. మీరు 4 నుంచి 7 పనిదినాల్లోపు ఫిర్యాదు చేస్తే రీఫండ్ అనేది ఆర్బీఐ నిర్దేశించి విధానం ద్వారా జరుగుతుంది. ఇక ఏడు రోజుల తర్వాత ఫిర్యాదు చేస్తే వాపస్ బ్యాంక్ విధానంపై ఆధారపడి ఉంటుంది. దీంతో మోసం ఎలా జరిగినా సరే మీరు ఫిర్యాదు చేయడం మాత్రం మర్చిపోవద్దు. వీలైనంత త్వరగా ఫిర్యాదు చేయడం వల్ల మీకు వెంటనే రీఫండ్ అందే అవకాశం ఉంటుంది. అలాగే మీ కేసును బ్యాంక్ త్వరగా పరిష్కరించే ఛాన్స్ ఉంటుంది. ఫిర్యాదు చేయడంలో ఆలస్యం చేస్తే రీఫండ్ అందకపోవచ్చు.

# తగ్గుతున్న బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతుందంటే..

Gold Rate Today:

**అక్టోబర్ 21న బంగారం, వెండి ధరల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,46,070గా, 22 క్యారెట్ల ధర రూ.1,33,890గా ఉంది. హైదరాబాద్, విజయవాడ, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాల్లో తాజా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.బులియన్ మార్కెట్‌లో గత కొంతకాలం నుంచి ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా బంగారం, వెండి ధరలు భారీగా పెరిగి..** ఆ తర్వాత కాస్త తగ్గిన విషయం తెలిసిందే.. ముఖ్యంగా.. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు.. సౌదీ-హౌతీల దాడులు.. ఇలా అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మార్కెట్ ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. కాగా.. మంగళవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి.. దాదాపు వేయి వరకు ధర తగ్గింది. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా బుధవారం (అక్టోబర్ 21) ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా




ఉన్నాయి. తాజాగా.. స్వల్పంగా ధరలు పెరిగాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.10 మేర తగ్గి.. రూ.1,46,070 గా ఉంది.22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర 10 తగ్గి.. రూ.1,33,890 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 మేర తగ్గి.. రూ.2,29,900 లుగా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,46,070, 22 క్యారెట్ల ధర రూ.1,33,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,48,050 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,35,710 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,46,070, 22 క్యారెట్ల ధర రూ.1,33,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,29,900 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,46,070, 22 క్యారెట్ల ధర రూ.1,33,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,29,900 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,47,160, 22 క్యారెట్ల ధర రూ.1,34,890 ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రా ధర రూ.1,46,070, 22 క్యారెట్ల ధర రూ.1,33,890 ఉంది. వెండి కిలో ధర రూ.2,29,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి.

# క్రెడిట్ కార్డ్ ద్వారా షాపింగ్ చేసి క్యాన్సిల్ చేస్తే రీఫండ్ ఎలా వస్తుంది..?

ప్రస్తుతం క్రెడిట్ కార్డులు ఉపయోగించేవారు ఎక్కువమంది ఉన్నారు. వీటి ద్వారా ఈ-కామర్స్ ఫ్లాట్‌ఫామ్స్‌లో ఎక్కువగా షాపింగ్ చేస్తూ ఉంటారు. ఒక్కోసారి షాపింగ్ చేశాక ఆర్డర్ క్యాన్సిల్ చేస్తూ ఉంటారు. ఇలాంటి సమయంలో క్రెడిట్ కార్డులకు రీఫండ్ ఎలా వస్తుందనేది ఇందులో తెలుసుకుందాం.క్రెడిట్ కార్డు అనేది చాలామంది ప్రస్తుత రోజుల్లో వాడుతున్నారు. ఎవరి చేతుల్లో చూసినా ఏదొక బ్యాంక్ క్రెడిట్ కార్డు కనిపిస్తుంది. ఒకప్పుడు ఉద్యోగస్తులు, వ్యాపారులు మాత్రమే కార్డు ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు విద్యార్థులతో పాటు సామాన్యులు కూడా వినియోగిస్తున్నారు. క్రెడిట్ కార్డు కొనుగోళ్లపై ఈ-కామర్స్ ఫ్లాట్ ఫామ్స్ అనేక ఆఫర్లను అందుబాటులో ఉంచుతాయి. దీంతో ఈ ఆఫర్ల కోసం చాలామంది క్రెడిట్ కార్డులు తీసుకుంటూ ఉంటారు. అలాగే అత్యవసరంగా నగదు అవసరమైనప్పుడు ఉపయోగపడుతుందనే కారణంతో కూడా ఎక్కువమంది తీసుకుంటూ ఉంటారు. కొంతమంది ఎక్కువగా వాడి బిల్లులు కట్టలేక అప్పులపాలవుతూ ఉంటారు. అయితే క్రెడిట్ కార్డు ద్వారా ఏదైనా ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్స్‌లో షాపింగ్ చేసి ఆ తర్వాత క్యాన్సిల్ చేస్తే రీఫండ్ ఎలా వస్తుందనే ప్రశ్నకు సమాధానాలు ఇందులో చూద్దాం.క్రెడిట్ కార్డు రీఫండ్ ఎలా పనిచేస్తుంది.ఆన్‌లైన్‌లో ఏదైనా ఆర్డర్ చేసి క్రెడిట్ కార్డు ద్వారా పేమెంట్ చేసి ఆ తర్వాత క్యాన్సిల్ చేశారనుకుందాం. ఇలాంటి సమయంలో స్టోర్ పాలసీని బట్టి రీఫండ్ ఉంటుంది. కస్టమర్ ఎంచుకున్న రీఫండ్ పాలసీ ప్రకారం డబ్బులు రీఫండ్ అవుతాయి. అయితే క్రెడిట్ కార్డు రీఫండ్ కోసం ఎక్కువ రోజులు సమయం పడుతుంది. 5 నుంచి 14 రోజుల పాటు సమయం పట్టే అవకాశముంది. క్రెడిట్ కార్డు బిల్లు పేమెంట్ సైకిల్‌ను బట్టి ఉంటుంది. మీ కార్డు సైకిల్ లోపు రీఫండ్ వస్తే క్రెడిట్ కార్డు బిల్లు అప్డేట్ అవుతుంది. అప్డేట్ అవ్వకపోతే మీరు క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. లేకపోతే అదనపు ఛార్జీలు, ఆలస్య ఫీజులు పడే అవకాశముంటుంది. దీని వల్ల మీకు భారీగా నష్టం జరుగుతూ ఉంటుంది. అయితే చాలామందికి ఈ విషయం గురించి తెలియక వెంటనే రీఫండ్ అవుతుందని అనుకుంటారు. కొన్నిసార్లు వెంటనే రీఫండ్ అవుతుంది. కొన్ని సమయాల్లో ఆలస్యం కావొచ్చు. దీని వల్ల మీరు జాగ్రత్త పడటం మంచిది.రీఫండ్ స్టేటస్ చెక్ చేసుకోండి..క్రెడిట్ కార్డు వాడేటప్పుడు ప్రతీఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. రీఫండ్ స్టేటస్ చెక్ చేసుకుంటూ ఉండాలి. 14 రోజుల్లోగా రీఫండ్ అవ్వకపోతే బ్యాంక్ సిబ్బందిని సంప్రదించండి. దీంతో బ్యాంక్ సిబ్బంది మీ సమస్యను పరిష్కరిస్తారు. ఒకవేళ ఈ-కామర్స్ ఫ్లాట్‌ఫామ్ నుంచి సమస్య ఉంటే కస్టమర్ కేర్ సిబ్బందిని సంప్రదించి మీ సమస్యను క్లియర్ చేసుకోండి. ఇటీవల ఈ-కామర్స్ ఫ్లాట్ ఫామ్‌లలో చాలామంది క్రెడిట్ కార్డు ట్రాన్సాక్షన్లు చేస్తున్నారు. దీంతో ఈ కొత్త రూల్స్ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.




# రైల్వే టికెట్ల బుకింగ్స్‌లో భారీ మార్పు.. దీపావళికి ముందే అమల్లోకి.. రైల్వేశాఖ కొత్త నిబంధనలు..

రైల్వే ప్రయాణికులకు బిగ్ అలర్ట్. అక్టోబర్ 27వ తేదీ టికెట్ల బుకింగ్స్‌కు కొత్త రూల్ అమల్లోకి రానుంది. దీపావళికి ముందు రైల్వే టికెట్‌లో కొత్త మార్పులు వస్తున్నాయి. దీంతో ఈ మార్పుల గురించి ప్రయాణికులందరూ తెలుసుకోవాలి. ఈ కొత్త నిబంధనలు ఏంటనేది చూద్దాం.రైలు ప్రయాణాలు చేసేవారందరూ తెలుసుకోవాల్సిన విషయమిది. ఎందుకంటే దీపావళికి ముందే రైలు టికెట్ నిబంధనలు మారుతున్నాయి. మీరు ట్రైన్లో ప్రయాణించేందుకు టికెట్ తీసుకునేటప్పుడు దీనిని తప్పనిసరిగా చెక్ చేసుకోవాలి. అక్టోబర్ 27వ తేదీ నుంచి టికెట్లకు కొత్త నిబంధన అమల్లోకి వస్తోంది. రైల్వేశాఖ ఒక పెద్ద మార్పు చేపడుతోంది. రైళ్లల్లో తరచూ లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. వీరి భద్రత దృష్ట్యా ఇండియన్ రైల్వే అనేక చర్యలు తీసుకుంటుంది. ప్రయాణికులకు బీమా సౌకర్యం కూడా కల్పిస్తోంది. రైలు ప్రయాణంలో ఏదైనా ప్రమాదం జరిగి నష్టం వాటిల్లినప్పుడు ఈ బీమా పొందవచ్చు. అయితే ఇప్పటివరకు ఆన్‌లైన్ టికెట్లకు మాత్రమే అందుబాటులో ఉన్న బీమా సౌకర్యం.. ఇక నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకునే ప్రయాణికులకు కూడా అందుబాటులోకి రానుంది.ఆన్‌లైన్‌లో ఐఆర్‌సీటీసీ వెబ్ సైట్ లేదా యాప్ ద్వారా ట్రైన్ టికెట్ బుక్ చేసుకుంటే ప్రయాణ బీమాను ఎంచుకునే ఆప్షన్ కనిపిస్తుంది. దీనిని ఎంచుకున్న ప్రయాణికులకు బీమా వర్తిస్తుంది. ఒకవేళ రైలు ప్రయాణంలో అనుకోని ఘటన జరిగి ప్రయాణికుడు మరణిస్తే కుటుంబసభ్యులకు బీమా కవరేజీ అందిస్తారు. ఇక ప్రయాణికుడు గాయపడినా బీమా సొమ్ము అందుతుంది. అయితే ఇప్పటివరకు ఆన్ లైన్లో టికెట్లు బుక్ చేసుకున్నవారికి మాత్రమే అందుబాటులో ఉన్న బీమా కవరేజీ.. ఇప్పుడు ఆఫ్‌లైన్ టికెట్లకు కూడా వర్తింపచేయనున్నారు. ఇక నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకున్నవారికి కూడా ప్రయాణ బీమా సౌకర్యం కల్పించనున్నారు. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకునేవారికి అక్టోబర్ 27వ తేదీ నుంచి బీమా కవరేజీ దక్కనుంది.ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల క్రమంలో రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. జూన్ 2023లో ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంపై సుప్రీంకోర్టులో ఒక కేసు నడుస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా అన్ని టికెట్లపై బీమా అమలు చేయాలని సుప్రీం ఆదేశించింది. ఈ ఆదేశాల ప్రకారం రైల్వేశాఖ ఇక నుకంచి ఆఫ్ లైన్ టికెట్లకు కూడా బీమా కవరేజీ కల్పించనుంది. ఈ బీమా కవరేజీ ప్రీమియం 45 పైసలు మాత్రమే ఉంటుంది. ప్రయాణికుడు మరణించినా, శాశ్వత వైకల్యం పొందినా రూ.10 లక్షల బీమా కవరేజీ లభిస్తుంది. ఇక పాక్షికంగా గాయపడినా బీమా వస్తుంది. టికెట్ ధరలతో పాటు ఈ ప్రీమియం సొమ్మును కూడా తీసుకుంటారు. మీరు ప్రీమియం చెల్లించిన తర్వాత మీ మొబైల్ లేదా మెయిల్ ఐడీకి పాలసీ వివరాలు అందుతాయి. ఆ వివరాల ఆధారంగా క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది.



# ఫోన్‌లో పెద్ద సౌండ్ పెట్టేవారికి రైల్వేశాఖ హెచ్చరిక.. రూల్స్ అన్నీ మారాయ్..

రైళ్లల్లో ప్రయాణించేటప్పుడు చాలామంది తమ ఫోన్‌లో పెద్దగా సౌండ్ పెట్టి వీడియోలు చూడటం, సాంగ్స్ వినడం చేస్తూ ఉంటారు. ఇలాంటివారికి రైల్వేశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇకపై పెద్దగా సౌండ్ పెట్టి తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే భారీగా జరిమానా విధిస్తామని హెచ్చరించింది. ఇండియాలో రైలు ప్రయాణం ఎక్కువమంది చేస్తుంటారు. తక్కువ ధరలతో దూర ప్రాంతాలకు సౌకర్యవంతంగా వీటిల్లో ప్రయాణించవచ్చు. రైలు ప్రయాణం చేసేటప్పుడు చాలామంది కాలక్షేపం కోసం సాంగ్స్ వినడం, సినిమాలు చూడటం, ఏవైనా వీడియోలు చూడటం లాంటివి సాధారణంగా చేస్తుంటారు. కొంతమంది ఇయర్ ఫోన్స్, ఇయర్ బడ్స్ లాంటివి వాడితే.. మరికొంతమంది అలాంటివేవీ ఉపయోగించకుండా ఫోన్ స్పీకర్లను ఉపయోగించుకుంటారు. ఫోన్ స్పీకర్లలో బిగ్గరగా సౌండ్ పెట్టడం వల్ల తోటి ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతారు.రైల్వేశాఖ కొత్త నిబంధలను అమల్లోకి తీసుకొచ్చింది. పెద్దగా ఫోన్ సౌండ్ పెట్టి తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేవారికి హెచ్చరికలు జారీ చేసింది. రూ.5 వేల వరకు జరిమానా విధిస్తారు. తొలిసారి రూ.వెయ్యి జరిమానా విధిస్తారు. ఇక పదే పదే నిబంధనలు ఉల్లంఘించేవారికి రూ.5 వేల జరిమానాతో పాటు 6 నెలల జైలుశిక్ష కూడా పడే అవకాశముంది.రైలు ప్రయాణం చేసే సమయంలో ఫోన్ స్పీకర్ల ద్వారా పెద్దగా సౌండ్ పెట్టి ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దని రైల్వేశాఖ సూచించింది. ఇతరుల సౌకర్యాలను గౌరవించాలని, వారి ప్రయాణానికి, విశ్రాంతికి ఆటంకం కలిగించవద్దని హెచ్చరించింది. ఇయర్ ఫోన్లు, ఇయర్ బడ్స్‌ను ఉపయోగించుకోవాలని, బిగ్గరగా సౌండ్లు పెట్టవద్దని సూచించింది. ట్రైన్లలోనే కాకుండా రైల్వే స్టేషన్లలో కూడా ఈ నిబంధనలు పాటించాలని కోరింది.రైల్వే స్టేషన్లు, ట్రైన్ల లోపల, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రయాణికులకు ఈ విషయాన్ని తెలియజేయాలని రైల్వే డివిజన్లకు రైల్వేశాఖ ఆదేశాలు జారీ చేసింది. మొబైల్ ఫోన్లలో పెద్దగా మాట్లాడవద్దని, పెద్ద రింగ్ టోన్‌ల ద్వారా ఇతర ప్రయాణికులను ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరికలు జారీ చేసింది. ప్రయాణికులు తమ ఫోన్‌లను సైలెంట్ లేదా వైబ్రేషన్ మోడ్‌లో ఉంచుకోవాలంది.రింగ్‌టోన్ వాల్యూమ్‌లను తగ్గించుకోవాలని, కాల్స్‌లో బిగ్గరగా మాట్లాడవద్దని రైల్వేశాఖ తెలిపింది. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే వ్యక్తిని రైల్వే స్టేషన్ నుంచి బయటకు పంపించవచ్చు. ఇక టికెట్‌ను కూడా స్వాధీనం చేసుకోవచ్చు. ఈ మేరకు రైల్వే అధికారులకు అధికారాలు అప్పగించింది.






## రెండో కూతురికి నామకరణం చేసిన దీపికా-రణ్‌వీర్.. ఏం పేరు పెట్టారో తెలుసా?

దసరా పండుగ ను పురస్కరించుకుని బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొణె-రణవీర్ సింగ్ ఒక శుభవార్త చెప్పారు. తమ రెండో కూతురికి నామకరణం చేసినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. దీంతో పాటు తమ కూతురికి సంబంధించిన అందమైన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసుకున్నారు.బాలీవుడ్ ప్రముఖ జంట దీపికా పదుకోన్, రణవీర్ సింగ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈ స్టార్ కపుల్ సోషల్ మీడియాలో పంచుకున్న ఒక ప్రత్యేక పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. దసరా పండుగ సందర్భంగా, రణవీర్, దీపికా తమ కుమార్తెను అందరికీ పరిచయం చేశారు. ఆమె ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సెప్టెంబర్ 19న రాధాష్టమి పవిత్ర దినాన ఆడబిడ్డకు జన్మనిచ్చిన దీపిక, ఇప్పుడు విజయదశమి (దసరా) పండుగ సందర్భంగా ఆ పాప పేరును అధికారికంగా ప్రకటించారు. ఈ స్టార్ జంట తమ రెండవ బిడ్డకు దేవి పదుకోన్ సింగ్ అని పేరు పెట్టారు. దసరా పండుగ సందర్భంగా ఐవరీ, గోల్డెన్ రంగు దుస్తులు ధరించిన దీపిక, రణ్‌వీర్‌ల అందమైన ఫ్యామిలీ ఫోటోను ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేశారు ' మా ప్రేమకు ప్రతీక... దేవి పదుకోన్ సింగ్' అనే క్యాప్షన్‌తో సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫోటో వైరల్ అయింది. కాగా ఈ ఫోటోలో దీపిక, రణ్ వీర్ లతో పాటు వారి ఇద్దరి పిల్లలు ఒకే రంగు దుస్తులలో ఎంతో చూడముచ్చటగా ఉన్నారు. అయితే ఈ ఫోటోలో కూడా దీపిక తన చిన్న కుమార్తె ఫేస్ కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు దీపికా పదకొణె దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అలాగే ఇద్దరు కూతుళ్లు చాలా క్యూట్ గా ఉన్నారని కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు.ఇంతకుముందు తమ మొదటి కుమార్తెకు దువా పదుకోన్ సింగ్ అని పేరు పెట్టిన ఈ జంట, ఇప్పుడు తమ రెండవ బిడ్డకు దేవి అని పేరు పెట్టారుజ భూమి పెడ్నేకర్, శర్వరి, సంజయ్ కపూర్, హుమా ఖురేషి తదితర బాలీవుడ్ ప్రముఖులు వారి పోస్ట్‌పై హార్ట్ ఎమోజీలను పంపి దీపికా-రణ్‌వీర్‌లకు శు




భాకాంక్షలు తెలిపారు. దీపికా పదుకోన్-రణవీర్ సింగ్ 2018 నవంబర్ 14 -15 తేదీలలో ఇటలీలోని లేక్ కోమోలో వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు 2024 సెప్టెంబర్ 8న దువా అనే మొదటి కుమార్తె జన్మించింది. ఈ ఏడాది సెప్టెంబర్ 19న రెండో కూతురు జన్మించింది.ఇక సినిమాల విషయానికి వస్తే, తన రెండవ బిడ్డ పుట్టడం వల్ల షూటింగ్‌కు కొద్దికాలం విరామం తీసుకున్న నటుడు రణవీర్ సింగ్, అక్టోబర్ 27 నుండి ముంబైలో ప్రారంభమయ్యే 'ప్రళయ' సినిమా షూటింగ్‌కు తిరిగి రానున్నారు. నివేదికల ప్రకారం, ఆయన కొన్ని రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొని, ఆ తర్వాత మళ్లీ విరామం తీసుకుంటారు. ఇక త్వరలోనే దీపిక కూడా మళ్లీ కెమెరా ముందుకు రానుందని తెలుస్తోంది.

## అందుకే ఆ ఫ్లాప్ తర్వాత ఆ డైరెక్టర్‌తో సినిమా చేయలేదు..



తెలుగు సినిమా ఇండస్ట్రీలో మోహన్ బాబుది ప్రత్యేక స్థానం. విలన్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన హీరోగా సక్సెస్ అయ్యాడు. ఏకంగా 500 కు పైగా చిత్రాల్లో నటించి మెప్పించాడు. తన నటనా ప్రతిభకు ప్రతీకగా ఎన్నో అవార్డులు, ప్రశంసలు అందుకున్నాడు. అలాగే డైలాగ్ కింగ్, కలెక్షన్ కింగ్ అనే బిరుదులు కూడా సొంతం చేసుకున్నాడు.మోహన్ బాబు గతంలో ఓ ఇంటర్వ్యూలో అనేక అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. దర్శకుడు వంశీ, పూరి జగన్నాథ్, దాసరి నారాయణరావు, కె. రాఘవేంద్రరావు వంటి ప్రముఖులతో తన అనుబంధం, కెరీర్‌లో ఎదుర్కొన్న ఆరోపణలు, దర్శకుల ఎంపికపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దర్శకుడు వంశీతో డిటెక్టివ్ నారద సినిమా పరాజయం పాలైన తర్వాత మళ్లీ ఆయన దర్శకత్వంలో నటించకపోవడంపై మోహన్ బాబు స్పందించారు. వంశీ ఒక సమర్థుడైన దర్శకుడని, ఆ సినిమా పరాజయం పాలైనప్పటికీ అతనిపై తన గౌరవం అలాగే ఉందని చెప్పారు. డిటెక్టివ్ నారద తర్వాత తన సొంత బ్యానర్‌లో వంశీతో మరో సినిమా చేసేందుకు డబ్బులు కూడా ఇచ్చానని, ఈరోజు కూడా వంశీని అడిగితే ఆ విషయం చెప్తాడని అన్నారు. అయితే, వ్యాపార కోణం నుంచే ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేదని, ఒక సినిమా పరాజయం పాలైతే దానిని కొనసాగించడం కష్టమని, తాను హీరోగా పనికి రానప్పుడు ఎవరూ పెట్టుకోరని స్పష్టం చేశారు.కొందరు దర్శకుల పట్ల మోహన్ బాబు కఠినంగా ప్రవర్తించారనే ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. మోహన్ బాబుకు సినిమాలోని 24 క్రాఫ్ట్స్‌పై కమాండ్ ఉందని, దర్శకుడిగా మారాలని ఎందుకు అనుకోలేదని ప్రశ్నించగా, 24 క్రాఫ్ట్స్ తనకు తెలుసని అనడం అవివేకమని అన్నారు. అలా తెలిసుంటే తన సినిమాలు పరాజయం పాలయ్యేవి కావని పేర్కొన్నారు. తమ గురువుగారైన దాసరి నారాయణరావుగారికి మాత్రమే అన్ని క్రాఫ్ట్స్ పై పట్టు ఉండేదని, ఆయన గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. దర్శకుడిగా పనిచేయడం చాలా కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.దాసరి నారాయణరావు, కె. రాఘవేంద్రరావుల మధ్య వృత్తిపరమైన వైరం ఉండేదనే అభిప్రాయాన్ని మోహన్ బాబు తోసిపుచ్చారు. ఇద్దరూ ఒకరినొకరు ప్రేమించుకునేవారని, తన మంచి తనం వల్లే ఇద్దరికీ తాను సన్నిహితుడిగా మారానని చెప్పారు. రాఘవేంద్రరావు దర్శకత్వంలో తాను నటించిన అల్లరి మొగుడు విజయం సాధించిందని గుర్తు చేశారు. దాసరి తన గురువు అని, దర్శకుడిగా ఆయనకు మొదటి స్థానం ఇస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుత జనరేషన్ దర్శకుల్లో ఎవరితో సినిమా చేయాలని ఉందనే ప్రశ్నకు, తనకు ఎవరితో సినిమా చేయాలనే కోరిక లేదని, అందరినీ గౌరవిస్తానని చెప్పారు. గత తరంలో కేఎస్ఆర్ దాస్, రవిరాజా పినిశెట్టి, బి. గోపాల్ వంటి దర్శకులంటే తనకు ఇష్టమని పేర్కొన్నారు.

## ఓ ఇంటివాడు కాబోతున్న తేజ సజ్జా..

హనుమాన్, మిరాయ్ సినిమాలతో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు తేజ సజ్జా. ఇప్పుడు హోస్ట్ గానూ అలరిస్తున్నాడీ యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హీరో. ఇదిలా ఉంటే ప్రస్తుతం సినిమాలు, టాక్ షోలతో బిజీగా ఉంటోన్న తేజ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నాడని తెలుస్తోంది.టాలీవుడ్ యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హీరో తేజ సజ్జా త్వరలోనే ఓ ఇంటివాడు కానున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్ కు ఎదిగిన ఈ హీరో సింగిల్ లైఫ్ కు బైబై చెప్పి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనున్నాడని వార్తలు వస్తున్నాయి. అనంతరం డిసెంబర్ లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ వేదికగా అత్యంత సన్నిహితులు, స్నేహితుల మధ్య వివాహం జరగనుందట. త్వరలోనే తేజ సజ్జానే స్వయంగా ఈ శుభవార్తను అభిమానులతో పంచుకోనున్నారట. ఇక తేజ సజ్జా పెళ్లి చేసుకోబోయే అమ్మాయి సినిమా ఇండస్ట్రీకి ఏమాత్రం సంబంధంలేదని తెలుస్తోంది. ఇక తేజ సజ్జాకు కాబోయే భార్య సాఫ్ట్ వేర్ ఉద్యోగినిగా పనిచేస్తున్నారని తెలుస్తోంది.తేజ సజ్జా చిన్నతనంలోనే మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్, సూపర్ స్టార్ మహేష్ బాబు వంటి స్టార్స్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. ఇక ఓ బేబీ, జాంబిరెడ్డి, ఇష్క్, అద్భుతం తదితర సినిమాలతో హీరోగానూ సక్సెస్ అయ్యాడు. ముఖ్యంగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా నటించిన హనుమాన్ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ చిత్రంతోనే తేజకు నేషనల్ వైడ్ గా గుర్తింపు వచ్చింది. దీని తర్వాత వచ్చిన మిరాయ్ కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది.. ప్రస్తుతం ఈ రియాలిటీ షో అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతుంది.






## 91 పరుగులతో అదరగొట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్.. కన్నీళ్లతో ఆసక్తికర వ్యాఖ్యలు..!

జింబాబ్వేతో రాయ్‌పూర్‌లో జరిగిన మూడో టీ20లో భారత మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకుంది. కేవలం 41 బంతుల్లో 91 పరుగులు చేసిన ఆమె.. 10 ఫోర్లు, 6 సిక్సర్లతో విరుచుకుపడింది. ఈ ఇన్నింగ్స్ అనంతరం ఇంటర్వ్యూలో హర్మన్‌ప్రీత్ భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకుంది. తన ఆటను ఆస్వాదించే అవకాశం దక్కడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది.రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ అంతర్జాతీయ స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన మూడో టీ20లో హర్మన్‌ప్రీత్ కౌర్ కేవలం 41 బంతుల్లో 91 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఆమె ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. హర్మన్‌ప్రీత్ ధనాధన్ బ్యాటింగ్‌కు తోడు షెఫాలీ వర్మ కూడా 69 పరుగులు చేయడంతో భారత్ భారీ స్కోరు సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 216 పరుగులు చేసింది.మళ్లీ ఫామ్‌లోకి హర్మన్‌ప్రీత్..ఈ నెల ప్రారంభంలో హర్మన్‌ప్రీత్ కౌర్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దాదాపు 10 ఏళ్ల పాటు టీ20 జట్టుకు నాయకత్వం వహించిన ఆమె.. ఎన్నో కీలక విజయాల్లో భారత జట్టును ముందుండి నడిపించింది. అయితే జింబాబ్వేతో జరిగిన ఈ మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్‌తో తిరిగి తన లయను అందుకుంది."నా ఆటను చాలా ఆస్వాదించాను"..ఇన్నింగ్స్ అనంతరం మాట్లాడిన హర్మన్‌ప్రీత్ తన బ్యాటింగ్ గురించి స్పందిస్తూ.. తాను చాలా సంతోషంగా ఉన్నానని చెప్పారు. క్రీజులో ఎక్కువ సమయం గడుపుతూ తన ఆటనుఆస్వాదించాలనుకున్నాన ని తెలిపింది."క్రీజులో ఎక్కువసేపు ఉండే అవకాశం దొరికింది. మైదానంలో నా ఆటను చాలా ఆస్వాదించాను. వీలైనంత ఎక్కువసేపు బ్యాటింగ్ చేయాలన్నదే నా ఉద్దేశం" అని హర్మన్‌ప్రీత్ చెప్పినట్లు సమాచారం.మాజీ కోచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు..తాను ఇష్టపడే విధంగా స్వేచ్ఛగా ఆడాలని రామన్ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ మాటలు



తనకు ఎంతో ఉపయోగపడ్డాయని చెప్పుకొచ్చింది. రెండు మ్యాచ్‌ల తర్వాత నెట్స్‌లో సాధనకు సమయం దొరికిందని, తన బ్యాటింగ్‌లో వచ్చిన మెరుగుదలకు హిమాంశు చేసిన కృషి కూడా కారణమనిచెప్పుకొచ్చింది.కెప్టెనీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాత హర్మన్‌ప్రీత్‌కు ఇదే తొలి ఇంటర్వ్యూ కావడంతో ఆమె భావోద్వేగ క్షణాలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి.

## పాండ్యా కోసం ఏకంగా 2,400 కిమీ నడిచిన అభిమాని..

హార్దిక్ పాండ్యాను కలవాలనే కోరికతో లక్నోకు చెందిన రవి కుమార్ రావత్ దాదాపు 2,390 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించాడు. ముంబైకి చేరాక హార్దిక్ బెంగళూరులో ఉన్నాడని తెలుసుకుని అక్కడికి వెళ్లాడు. చివరకు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన అభిమాన క్రికెటర్‌ను కలిశాడు. రవి పట్టుదలను మెచ్చుకున్న హార్దిక్, అతడి తిరుగు ప్రయాణానికి టికెట్లు ఏర్పాటు చేయడంతో ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సాధారణంగా తమ అభిమాన క్రికెటర్లను కలవాలని చాలామంది కోరుకుంటారు. ఫొటో దిగాలని, ఆటోగ్రాఫ్ తీసుకోవాలని ఆశపడతారు. కానీ అభిమానానికి హద్దులు ఉండవని నిరూపించాడు లక్నోకు చెందిన రవి కుమార్ రావత్. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను ఒక్కసారి డైరెక్టుగా కలవాలనే కోరికతో దాదాపు 2,390 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించాడు.అతడి ప్రయాణానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఉత్తరప్రదేశ్ లోని లక్నో నగరానికి చెందిన రవి అనే అభిమాని, హార్దిక్ పాండ్యాను వ్యక్తిగతంగా కలవాలనే బలమైన కోరికతో ఏకంగా 2,400 కిలోమీటర్ల దూరం కాలి నడకన ప్రయాణించాడు. ఈ సాహసం చూసి ఆల్ రౌండర్ పాండ్యాతో పాటు క్రీడా ప్రపంచం కూడా ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురైంది.లక్నో నుంచి ముంబై.. అక్కడి నుంచి బెంగళూరు వరకు హార్దిక్ పాండ్యాను కలవడానికి రవి ముందుగా లక్నో నుంచి ముంబై నగరానికి సుమారు 1,400 కిలోమీటర్లు నడిచి వెళ్లాడు. అయితే ముంబై చేరుకున్న తర్వాత పాండ్యా అక్కడ లేరని, రీహాబిలిటేషన్ కోసం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో ఉన్నారని రవి తెలుసుకున్నాడు. ఏమాత్రం అధైర్యపడకుండా ముంబై నుంచి బెంగళూరు వరకు మరో 990 కిలోమీటర్ల దూరం కాలి నడకనే




ప్రయాణించి మొత్తం 2,400 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్నాడు.పాండ్యాతో ఆత్మీయ కలయిక బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వద్దకు చేరుకున్న రవి చేతిలో ఒక ప్లకార్డ్ పట్టుకుని నిలబడ్డాడు. విషయం తెలుసుకున్న హార్దిక్ పాండ్యా బయటకు వచ్చి ఆ అభిమానిని ఆప్యాయంగా పలకరించాడు. రవితో కాసేపు మాట్లాడి అతనికి ఏమైనా సహాయం కావాలా అని అడిగాడు. "నీకు ఇంకేమైనా కావాలా? నీ కోసం నేను ఏమైనా చేయగలనా?" అని పాండ్యా ఎంతో ప్రేమగా అడిగాడు. ఆ తర్వాత రవి సురక్షితంగా తన సొంత ఊరు చేరుకోవడానికి రిటర్న్ ట్రైన్ టికెట్ కూడా స్వయంగా బుక్ చేసి ఇచ్చాడు.హార్దిక్ పాండ్యా ఉదారత హార్దిక్ పాండ్యా చూపించిన ఈ గొప్ప మనసు, ఆప్యాయతపై సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆ సంభాషణకు సంబంధించిన వీడియో ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రస్తుతం తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్న పాండ్యా, బెంగళూరులో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. తెలుపు బంతి క్రికెట్‌లో భారత జట్టుకు ఎంతో కీలకమైన ఈ స్టార్ ఆల్ రౌండర్, అభిమాని పట్ల చూపించిన గౌరవం అలాగే ఉదారత క్రీడాభిమానుల హృదయాలను గెలుచుకుంది.

## టెస్ట్ క్రికెట్‌లో హిస్టరీలోనే తొలిసారి.. ఆ స్పెషల్ రికార్డులో చేరిన మిచెల్ స్టార్క్..!

టెస్ట్ క్రికెట్‌లో 450 వికెట్లు తీసిన తొలి ఎడమచేతి వాటం బౌలర్‌గా మిచెల్ స్టార్క్ చరిత్ర సృష్టించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టులో ఈ మైలురాయిని చేరుకున్న అతను, ఆస్ట్రేలియా దిగ్గజాలైన వార్న్, లియాన్, మెక్‌గ్రాత్‌ల తర్వాత 450 వికెట్లు తీసిన నాల్గవ బౌలర్‌గా నిలిచాడు. స్టార్క్ 109 మ్యాచ్‌లలో ఈ ఘనతను సాధించి, ఆస్ట్రేలియా అత్యంత విజయవంతమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకరిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ క్రికెట్‌లో 450 వికెట్లు తీసిన తొలి ఎడమచేతి వాటం బౌలర్‌గా నిలిచాడు. దేశం తరపున టెస్ట్ క్రికెట్‌లో 450 వికెట్లు తీసిన నాల్గవ బౌలర్‌గా అతను నిలిచాడు. అతనికి ముందు, దిగ్గజ లెగ్-స్పిన్నర్ షేన్ వార్న్, ఆఫ్-స్పిన్నర్ నాథన్ లియాన్ మరియు మాజీ ఫాస్ట్ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ఈ ఘనతను సాధించారు.ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు, 450 వికెట్ల రికార్డునుచేరుకోవడానికి మిచెల్ స్టార్క్‌కు కేవలం రెండు వికెట్లు మాత్రమే వసరమయ్యాయి. ఇప్పటివరకు 109 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన స్టార్క్, దాదాపు 26 సగటుతో తన ఖాతాలో 450 వికెట్లు చేర్చాడు.టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన ఆస్ట్రేలియా బౌలర్ల జాబితాలో మిచెల్ స్టార్క్ మరో ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. అతని తర్వాత షేన్ వార్న్ (708 వికెట్లు), నాథన్ లియాన్ (573 వికెట్లు) మరియు గ్లెన్ మెక్‌గ్రాత్ (563 వికెట్లు) మాత్రమే ఉన్నారు. దీనితో, ఆస్ట్రేలియాలోని అత్యంత విజయవంతమైన ఫాస్ట్ బౌలర్లలో స్టార్క్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు.



Printed and Published by **Shaik Mahaboob Basha,** on behalf of Mana Pragathi Publications,Published at , and .Printed at **Sri Sesha Sai Enterprises,** Printers and Publishers Pvt. Ltd. **Editor : Shaik Mahaboob Basha.** PHONE NO. 08518 -232444

ఆంధ్ర అక్షర
కర్నూలు
గురువారం | అక్టోబర్ 22 | 2026

## పొరపాట్లకు తావివ్వకూడదు

**మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సింబల్ కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల ముద్రణలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి..జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

8లో



# వైభవంగా దేవరగట్టు జైత్రయాత్ర

## రమణీయంగా మద్దికేరలో అశ్వ పోటీలు

అక్షర న్యూస్ కర్నూల్ బ్యూరో కర్నూలు జిల్లాలో దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. దసరా పర్వదిన సందర్భంగా మంగళవారం సాయంత్రం ఉమ్మడి జిల్లా పట్టణ ప్రముఖులు, నగర ప్రముఖులు జమ్మి చెట్టుకు వెళ్లి పూజలు నిర్వహించి, జమ్మి పత్రాలను ఇంటికి తీసుకువచ్చి పెద్దలకు అందజేసి





ఆశీర్వాదం పొందారం. నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు ఇదిలా ఉండగా జిల్లాలో ప్రధానంగా హొలగుండ మండలం మాల మల్లేశ్వర స్వామి కర్రల జైత్రయాత్ర అత్యంత రమ్యంగా సాగింది . మంగళవారం అర్ధరాత్రి తర్వాత ప్రారంభమైన ఈ కార్యక్రమం ఉదయం వరకు సాగింది. ఉద్రిక్త గా సాగిన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు గాయపడ్డారు. గాయపడిన వారు వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. 100 మందికి పైగా భక్తులు గాయపడినట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. దేవరగట్టు లోని మాల మల్లేశ్వర స్వామిని కొండమీది నుంచి నేరనికి గ్రామ వరకు తీసుకువచ్చే సమయంలో ఇతర గ్రామాలు చెందిన అనేకమంది తమ గ్రామానికి ఉత్సవ మూర్తులను తరలించేందుకు కర్రలతో దాడి చేయడం, ఈ దాడిని ప్రతిఘటిస్తూ నేరనికి గ్రామస్తులు మాల మల్లేశ్వర స్వామిని తమ గ్రామానికి తీసుకువెళ్లడం ఇక్కడ ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజు జరుగుతున్న సాంప్రదాయం. ఇదిలా

మిగతా 2లో

## వైభవంగా దుర్గామాత నిమజ్జనం



అక్షర న్యూస్ కర్నూల్ బ్యూరో. కర్నూలు నగరంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన దుర్గ మాత విగ్రహాలను బుధవారం సాయంత్రం తుంగభద్ర నదిలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.సుమారు రెండు దశాబ్దాలకు పైగా కర్నూల్ నగరంలోని వివిధ ప్రాంతాలలో దుర్గామాత విగ్రహాలు ఏర్పాటు చేసి, నవరాత్రి

మిగతా 2లో



## నిబంధనలు పక్కాగా

# అమలు చేయాలి

## జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ

**అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి..జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

అక్షర న్యూస్, కర్నూలు, అక్టోబర్ 21:జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు పక్కాగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను, కర్నూలు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్..నామినేషన్ ఫారాల స్వీకరణ, వాటికి జతచేయాల్సిన ధ్రువపత్రాలు, అభ్యర్థులు సమర్పించిన వివరాలు, ప్రతిపాదకుల వివరాలు, సంతకాలు, అవసరమైన ధృవీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల్లో అభ్యర్థులు పేర్కొన్న వివరాలను జాగ్రత్తగా తనిఖీ చేయడంతో పాటు, సంబంధిత రిటర్నింగ్ అధికారులు నిర్దేశించిన విధానాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ పత్రాల



పరిశీలన (స్క్రూటినీ)కు అవసరమైన ఫారాలు, నమూనాలు, అభ్యర్థుల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నామినేషన్లకు సంబంధించిన తేదీలు, సమయాలు, రికార్డుల నిర్వహణలో స్పష్టత ఉండాలని, ప్రతి దశలో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని

మిగతా 2లో



# నిబంధనలు పక్కాగా..

మొదటి పేజీ తరువాయి

అధికారులకు సూచించారు. అభ్యర్థులు చెల్లించాల్సిన సెక్యూరిటీ డిపాజిట్ల స్వీకరణ, సంబంధిత రికార్డుల నిర్వహణ, నామినేషన్ పత్రాలపై అవసరమైన సంతకాలు, గెజిటెడ్ అధికారి ధృవీకరణ, ప్రతిపాదకుల వివరాల నమోదు తదితర అంశాల్లో నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. దరఖాస్తుల్లో అవసరమైన అన్ని వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి తదుపరి ఎన్నికల ప్రక్రియల వరకు ప్రతి అంశాన్ని నిబంధనల మేరకు నిర్వహించాలని, అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

## శ్రీశైలంలో ప్రవాస భారతీయులవిరాళం



అక్షర న్యూస్ శ్రీశైలం, వరికూటి దార్శిక, ప్రవాసభారతీయులు, కెనడా వారు బుధవారం అన్నప్రసాద వితరణ పథకానికి రూ. 1,00,116 /లు విరాళాన్ని విరాళంగా అంద జేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి బి.మల్లికార్జునరెడ్డికి అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు అందజేయబడ్డాయి.

## నేటి నుండి మున్సిపాలిటీలలో ప్రచార పర్వం ప్రారంభం

అక్షర న్యూస్ కర్నూల్ బ్యూరో.ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచార పర్వం గురు వారం నుంచి ప్రారంభం కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రధానంగా నగరపాలక, మున్సిపాలిటీఎన్నికల నామినేషన్ల ఘట్టం ఉపసంహరణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది .దీంతో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు గురువారం నుంచి తమ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పార్టీ టికెట్ దక్కని నాయకులు తిరుగుబాటు అభ్యర్థులుగా నామినేషన్ చేసినప్పటికీ టిడిపి అధిష్టాన వర్గం నుంచి ఆదేశాలు రావడంతో టిడిపి కూటమి తిరుగుబాటు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో ప్రధానంగా టిడిపి వైసిపి అభ్యర్థుల మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. కాగా ఇప్పటికే అనేక మంది అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారానికి సమయం తక్కువగా ఉండడంతో ప్రచార కార్యక్రమాన్ని కుమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూల్ కార్పొరేషన్ తోపాటు తొమ్మిది మున్సిపాలిటీలు, గూడూరు నగర పంచాయతీకి ఎన్నికలు జరగనున్నాయి. కర్నూల్ కార్పొరేషన్ లో ప్రధానంగా టిడిపి, వైసిపి అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. టిడిపి కూటమిఅభ్యర్థిగా విజయ ప్రత్యూష పోటీ చేస్తుండగా, వైసీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే మనీ గాంధీ సతీమణి సుశీలమ్మ పోటీ చేస్తున్నారు. అలాగే సిపిఎం నుంచి కూడా బి శ్యామల ఎన్నికల బరిలో దిగి ప్రచారం సాగిస్తున్నారు. ఆదోని మున్సిపాలిటీ నుంచి టిడిపి అభ్యర్థిగా నాగమణి, వైసిపి అభ్యర్థిగా ప్రణీత ఎన్నికల బరిలో ఉండగా, టిడిపి కూటమి తిరుగుబాటు అభ్యర్థిగా జనసేన పార్టీకి చెందిన స్వప్న ఎన్నికల బరిలో నిలిచారు ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో టిడిపి నుంచి మాచాని సునీత, వైసీపీ నుంచి కె ఎస్ రఘు ఎన్నికల బరిలో ఉన్నారు. ఆళ్లగడ్డలో టిడిపి నుంచి అనిషా,వైసీపీ నుంచి షరీఫ్ బాబి పోటీలో ఉన్నారు, ఎస్టీ రిజర్వేషన్ అభ్యర్థులు ఆత్మకూరు మున్సిపాలిటీలో డాక్టర్ గోవిందరాజులు టిడిపి నుంచి పోటీ చేస్తుండగా, వైసీపీ నుంచి డాక్టర్ ప్రియాంక భాయ్ ఎన్నికల బరిలో దిగారు. నంద్యాల మున్సిపాలిటీలో టిడిపి అభ్యర్థిగా బాబన్ ,,వైసీపీ అభ్యర్థిగా దాల్ అమీర్ భాష పోటీలో ఉన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో టిడిపి నుంచి ఏం సబీర్ , వైసీపీ నుంచి ఫాతిమాభి గట్టిగా తల పడుతున్నారు. గూడూరు నగర పంచాయతీ నుంచి టిడిపి నుంచి కూటమి అభ్యర్థి సునీత భాయ్ పోటీ చేస్తుండగా, వైసీపీ నుంచి ఎల్ పద్మావతి పోటీ చేస్తున్నారు. . డోన్ మున్సిపాలిటీ నుంచి టిడిపి కూటమి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పోటీ చేస్తుండగా, వైసీపీ నుంచి మాజీ మున్సిపల్ చైర్మన్ సుమిత్ర పోటీకి తలపడుతున్నారు .బేతంచెర్ల మున్సిపాలిటీలో టిడిపి నుంచి లోకేష్ గౌడ్ పోటీ తలపడుతున్నారు. దీంతో నగరపాలక మున్సిపాలిటీల ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి .



# వైభవంగా..

మొదటి పేజీ తరువాయి

ఉండగా వారం రోజులపాటు జరిగే ఈ దసరా ఉత్సవాలలో భాగంగా గురవయ్యల ఉత్సవం కూడా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. గురవయ్యల నృత్యం ఎంతగానో ఆకట్టుకుంటుంది .దసరా ఉత్సవ తర్వాత రెండు రోజులకు గురవయ్యలు నృత్యం చేస్తూ పాలు తాగడం, స్తంభానికి కట్టిన గొలుసు తెంపడం ఇక్కడ సాంప్రదాయంగా కొనసాగుతుంది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివస్తారు ..ఇదిలా ఉండగా పత్తికొండ నియోజకవర్గం లోని మద్దికేర గ్రామంలో ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా యాదవ రాజవంశ వారు గుర్రం స్వారి పోటీలు నిర్వహించడం సాంప్రదా యంగా జరుగుతోంది .ఈ ఉత్సవాన్ని కూడా తిలకించేందుకు ఉగాది పర్వదినం సందర్భంగా అనేకమంది తరలివచ్చారు

# వైభవంగా ..

మొదటి పేజీ తరువాయి







ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల తర్వాత కర్నూల్ సమీపంలోని తుంగభద్ర నదిలో నిమజ్జోత్సవం జరుగుతోంది కాగా కర్నూల్ నగరంలో జరుగుతున్న దుర్గ మాత నిమజ్జోత్సవం కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు టిజీ వెంకటేష్ ,. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ,కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.









## ఎన్నికల నియమావళి ఉల్లంఘన!

### ప్రభుత్వ పథకాల తోఉన్న పెక్సీలు తొలగించని అధికారులు !.. రిటర్నింగ్ అధికారి ఆదేశంతో తొలగింపు!

నందికొట్కూరు అక్షర న్యూస్ : పగిడ్యాల మండల కేంద్రంలోని సచివాలయం సాక్షిగా ఎన్నికల నియమావళి ఉల్లంఘించారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల వేస్తున్న చోటే ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రభుత్వ పథకాలతో ఉన్న ఫ్లెక్సీలు తొలగించకపోవడం చర్చనీ అంశమైంది. ఈ విషయాన్ని పాత్రికేయులు ఆర్వో నగేష్ దిష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన వెంటనే ప్రభుత్వ పథకాలతో ఉన్న ఫ్లక్సీలను వెయిట్ పెయింట్ వేయించారు.







## బనగానపల్లె అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

**వైఎస్సార్ సిపి నేతల అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా..రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తున్న పోలీస్‌ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు..పచ్చ కండువా కప్పుకొని విధులు నిర్వహిస్తున్న పోలీస్‌ల తీరుపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అభివృద్ధి చేశాను అని గొప్పలు చెప్పు కుంటున్నాడు మరి ఎన్నికలు అంటే ఎందుకు అంత భయం అని ప్రశ్నించిన రామి రెడ్డి**

అక్షర న్యూస్, బనగానపల్లె ప్రతినిధి, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే వైసీపీ పార్టీ ఖచ్చితంగా గెలుస్తుంది అనే ఉద్దేశ్యంతో నామినేషన్‌లు వేయకుండా పోలీసులతో మంత్రి బిసి అడ్డుకుంటు న్నారని వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తీరును ఎండకడుతూ బుధవారం ధర్నా చేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహిద్ హుస్సేన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అబ్దుల్ ఖైర్, జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవి కుమార్ రెడ్డి బనగానపల్లె మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు.

## ఎంపిటిసి నామినేషన్ల కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు




జూపాడు బంగ్లా జూపాడు బంగ్లా అక్షర న్యూస్ అక్టోబర్ 21 ఎంపీటీసీ నామినేషన్ల కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు కే మల్లికార్జున ఎస్సై జూపాడుబంగ్లా మండల కేంద్రమైన జూపాడుబంగ్ల లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీల నామినేషన్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ కె మల్లికార్జున తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థులు ఎటువంటి గొడవలకు ఘర్షణలకు తావు ఇవ్వకుండా సామరస్యంతో శాంతియుతంగా నామినేషన్లు వేసుకోవాలని సూచించారు ఎన్నికల కేంద్రం వద్ద కూడా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు కాబట్టి నామినేషన్ వేసే అభ్యర్థులు నిర్భయంగా వేయవచ్చని తెలిపారు మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి అలజడులకు ఘర్షణలకు పాటుపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు

# మారు నీళ్ల చెలిమే దేవస్థానంలో అభివృద్ధి పనులు

## ఆలయాన్ని సందర్శించిన బనగానపల్లె రూరల్ సీఐ దంపతులు

బనగానపల్లి అక్షర న్యూస్ ప్రతినిధి: యాగంటి క్షేత్రానికి అతి సమీపంలో ఉన్న మారునీళ్ళ చెలిమే దేవస్థానాన్ని బనగానపల్లి రూరల్ సిఐ మంజునాథరెడ్డి దంపతులు మంగళవారం నాడు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బత్తుల సుమ స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తుల రామకృష్ణారెడ్డి భక్తుల రామ్మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. గతంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేని ఈ ఆలయంలో ఆలయ చెలిమే డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ్మోహన్ రెడ్డి ఆలయ నిర్వాహకులు బత్తుల రామకృష్ణారెడ్డి బత్తుల రమణారెడ్డి ల ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి ఈ సందర్భంగా మంగళవారం చెలిమే డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ్మోహన్ రెడ్డి ఆంధ్ర అక్షర విలేకరితో మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు వచ్చే నెల 10వ తేదీ కార్తీక మాసం పురస్కరించుకొని ఇక్కడి ఆలయంలో ఏర్పాట్లతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు ముఖ్యంగా ఆలయంలో వంటశాలకు ఒక గది భక్తులు కూర్చుని భోజనం చేయడానికి అరుగులు చెట్ల పెరుగుదలకు మట్టి ఏర్పాటు జరిగిందని చెప్పారు తాగునీటి సమస్య తలెత్తినప్పుడు సొంత వాటర్ ట్యాంకర్ తో తాగునీటి సమస్య సౌకర్యం కూడా కల్పించడం జరుగుతున్నదని అన్నారు ముఖ్యంగా బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి ఆలయ అభివృద్ధి కోసం విశేషంగా కృషి సహకారం అందిస్తున్నారని అన్నారు ఈ ప్రాంతాన్ని ఒక ఆలయంగా తీర్చిదిద్దడమే కాక ఆలయ పరిసరాల్లో పూల మొక్కలు పండ్ల మొక్కలతో ఆహ్లాదకరంగా చేయడం





జరిగిందని అన్నారు అలాగే ఆసక్తి గల దాతలు విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పడాలని ఆయన కోరారు

## ఎంపీటీసీ అభ్యర్థిగా కొమ్ము చిట్టమ్మ

నందవరం అక్టోబర్ 21 ఆంధ్ర అక్షర న్యూస్, నందవరం మండలం కనకివీడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా కొమ్ము చిట్టమ్మ షేకమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆమె సంబంధిత ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జూపాడు బంగ్లా మండలం జడ్పిటిసిగా నామినేషన్ వేసిన శాంతకుమారి

జూపాడుబంగ్లా అక్షర న్యూస్ అక్టోబర్ 21 జూపాడు బంగ్లా మండలం జడ్పిటిసిగా జూపాడుబంగ్లా మండల పరిధిలోని పారుమంచాల గ్రామానికి చెందిన మాధవరం శాంతకుమారి ఈరోజు నంద్యాల జిల్లాలో జడ్పిటిసిగా నామినేషన్ చేశారు

## బిజెపి యువమోర్చా కోశాధికారి సస్పెండ్!

డోన్ రూరల్ అక్షరన్యూస్: నంద్యాల జిల్లా బిజెపి యువమోర్చా కోశాధికారి కమలేశ్ రాజ్ ఫుట్ ను సస్పెండ్ చేసినట్లు బిజెవైఎం జిల్లా అద్యక్షులు సిలివరి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కమలేశ్ రాజ్ ఫుట్ పార్టీ ఆదేశాలను పట్టించుకోకుండ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. బిజెపికి కమలేశ్ రాజ్ ఫుట్‌కు సంబంధం లేదని తెలిపారు.

## టిడిపి అభ్యర్థుల నామినేషన్



వెల్దుర్తి అక్షరన్యూస్: వెల్దుర్తి పట్టణంలోని ఒకటవ ఎంపిటిసి స్థానానికి టిడిపి అభ్యర్థిగా సుధాకర్ గౌడ్, రెండవ ఎంపిటిసి స్థానానికి టిడిపి అభ్యర్థిగారత్నపల్లి నాగమణి నామినేషన్లు వేశారు. మండల



కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. టిడిపి అభ్యర్థులు నామినేషన్ల పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీదేవికి అందించారు. నామినేషన్ల వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండ వెల్దుర్తి సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ లు బందోబస్తును ఏర్పాటు చేశారు. వెల్దుర్తిలో నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించి అధికారులకు పాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లోఎంపీడీవో చంద్రశేఖరరెడ్డి, రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని1లో మండలంలో మూడు నామినేషన్లు

అక్షర న్యూస్, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆదోని 1 మండలంలోని ఎంపిటిసిల స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో బుధవారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఆదోని మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించారు. నామినేషన్ల వివరాలను ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ , పద్మనాభ రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ నాగరాజు స్వామి వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా మొదటి రోజు జరిగిన నామినేషన్లు మండలం 1 పరిధిలోని గోనబావి ఎంపీటీసీ స్థానం నుండి 2 నామినేషన్లు అలాగే విరుపాపురం ఎంపీటీసీ స్థానం నుండి 1 నామినేషన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు దాఖలు చేసినట్లు ప్రకటించారు. నామినేషన్ల దాఖలకు ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నది ఈనెల 22 23వ తేదీలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ లో దాఖలు చేయాల్సి ఉంది.



# మంత్రి సమక్షంలో భారీగా టీడీపీలోకి చేరికలు

## వైసీపీకి వీడ్కోలు పలికి సైకిల్ ఎక్కిన సలీంనగర్ సీనియర్ నాయకులు, 150 మంది యువత







అక్షర న్యూస్ ప్రతినిధి-నంద్యాల, నంద్యాల పట్టణంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి, యువత నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. స్థానిక 42వ వార్డు సలీంనగర్‌కు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ మౌలాలి, షేక్ దాదావలి, సికిందర్ గార్ల నేతృత్వంలో సుమారు 150 మంది యువకులు నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. పార్టీలో చేరిన నాయకులకు, యువకులకు మంత్రి ఫరూక్ స్వయంగా పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు, ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు, ముఖ్యంగా యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి, పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం, గౌరవం ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్, 42 వార్డ్ ముఖ్య నాయకులు ఆర్.కె. హిదయిత్ ఖాన్, ఫరూక్ (మున్నా), నూర్ బాషా, సర్దార్ , నసీరా బేగం, మా బాషా, అలీ, జమాల్‌లతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## టీడీపీలోకి 7, 14 వార్డుల నేతలు

### పసుపు కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి ఫరూక్

అక్షర న్యూస్ ప్రతినిధి - నంద్యాల, నంద్యాల పట్టణంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతం అవుతోంది. పట్టణంలోని 7వ వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అబ్దుల్ కరీముల్లా, 14వ వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఖాజా మొహిద్దీన్ తమ అనుచరులతో కలిసి స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన వారికి మంత్రి ఫరూక్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ స్వయంగా పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలు చూసి వివిధ వార్డుల నుంచి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ వైపు వస్తున్నారని తెలిపారు. నంద్యాల పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆయన సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, మధుసాయి, రంగయ్య, అన్వర్, పలువురు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కొత్తపల్లె ఎంపీటీసీ అభ్యర్థి రాధా



అక్షర న్యూస్ ప్రతినిధి-నంద్యాల, నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా కూటమి ప్రభుత్వం బలపరిచిన తాతిరెడ్డి రాధా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం ఆమె నంద్యాల పట్టణంలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కు పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి రాధాకు మంత్రి ఫరూక్ అభినందనలు తెలియజేస్తూ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని మంత్రి ఫరూక్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ స్టేట్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, మనీష్ రెడ్డి, కూటమి నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ

అక్షర న్యూస్ ఆస్పరి, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బుధవారం ఆస్పరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆయా గ్రామాల ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 16 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ములుగుందం గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థులు, వారి అనుచరులు పెద్ద సంఖ్యలో మండల పరిషత్ కార్యాలయానికి తరలివచ్చారు. నామినేషన్ కేంద్రాన్ని పత్తికొండ ఆర్డీవో ఓబులేసు పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. సమయం తక్కువగా ఉండటంతో 14 మంది ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణను మరుసటి రోజుకు వాయిదా వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నామినేషన్ కేంద్రం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.









## ఆలూరులో ప్రశాంతంగా నామినేషన్ల దాఖలు ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డిఓ

అక్షర న్యూస్: ఆలూరు. ఆలూరులో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఉదయం 9:30 కు నామినేషన్ల కార్యక్రమం ప్రారంభమైంది. ఆలూరు మండలంలో మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలకు గాను వైయస్సార్సీపి నుంచి 14 నామినేషన్లు, టిడిపి నుంచి ఒకటి, ఇండిపెండెంట్లు ఒకరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనందరాజు తెలిపారు. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలించారు. అలాగే నామినేషన్ల ప్రక్రియ సంబంధించి ఏర్పాట్లను పత్తికొండ ఆర్డిఓ ఓబులేసు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలూరు ఎస్సై మన్మథ విజయ్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అలాగే హోళగుంద మండలంలో అత్యధికంగా 18 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. టిడిపి పార్టీ నుంచి 15 నామినేషన్లు, వైయస్సార్ పార్టీ నుంచి ఒకరు, జనసేన నుంచి ఒకరు, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరు నామినేషన్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే హాలహర్వి మండలంలో టిడిపి రెండు, వైసిపి ఒకటి, బీఎస్పీ ఒకటి నామినేషన్ దాఖలు అయ్యాయి. అలాగే చిప్పగిరి మండలంలో టిడిపి పార్టీ నుంచి రెండు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

## ఎంపీటీసీల నామినేషన్లు

జూపాడు బంగ్లా అక్షర న్యూస్ అక్టోబర్ 21 జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీటీసీల నామినేషన్లు మొదటిరోజు 15 నామినేషన్లు వేయడం జరిగిందని ఆర్ఓ రామాంజనేయ నాయక్ ఏ ఆర్ ఓ డి గోపికృష్ణ వి చంద్రశేఖర్ నాయక్ తెలిపారు వీటిలో తెలుగుదేశం పార్టీకి చెందిన 8 నామినేషన్లు వైఎస్సార్ సీపీకి చెందిన 7 నామినేషన్లు వేయడం జరిగిందని మొత్తం ఈరోజు 15 నామినేషన్లు వేయడం జరిగిందని తెలిపారు





# ఆదోనిలో హోరహోరిగా త్రిముఖ పోటీ!

### ఫలించని మంత్రుల , ప్రజాప్రతినిధుల రాయబారం?..ఇండిపెండెంట్ గా జనసేన ఇన్చార్జి సతీమణి స్వప్న!..అనేక వార్డుల్లో కూటమి పార్టీల మధ్య ఫ్రెండ్లీ పోటీ!..విజయం పై అంచనాలు వేసుకుంటున్న వైకాపా!








అక్షర న్యూస్ ఆదోని.. అందరూ అనుకున్నట్లుగానే ఆదోని మున్సిపాలిటీలో హోరాహోరీగా త్రిముఖ పోటీ ఏర్పడింది. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ లో ఏ పార్టీ నుండి గాని చైర్మన్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ లు ఇతరులు ఎవరు కూడా పోటీ నుండి విరమించుకోకపోవడంతో పోటీ తీవ్రంగా ఉంది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జి మల్లప్ప సతీమణి నామినేషన్ ఉపసంహరణకు కూటమి ప్రభుత్వ మంత్రులు, ప్రధాన నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. గత రెండు రోజులుగా జనసేన నేత మల్లప్ప సతీమణి స్వప్నమ్మ నామినేషన్ విత్ డ్రా చేసుకుంటారని కొంతమంది.. చేసుకోరని మరి కొంతమంది ఏర్పడిన ఉత్కంఠ తెరపడింది. ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో తన సతీమణి విజయం సాధిస్తారని ఆ నమ్మకం తనకు ఉందని ఇప్పటికే జనసేన ఇన్చార్జి మల్లప్ప ప్రకటించారు. పట్టణంలోని యువత ప్రత్యేకంగా అన్ని వర్గాల ప్రజలు తమ వెన్నంటి ఉన్నారని కచ్చితంగా భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని మల్లప్ప ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే మరోపక్క టిడిపి అభ్యర్థి నాగమణి సైతం తనకు టిడిపి పార్టీ గుర్తించి టికెట్ ఇచ్చిందని ఇప్పుడు ప్రజలు గుర్తించి తనకు ఓటు వేయాలని ఆదోని అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మరోవైపు వైకాపా అభ్యర్థి ప్రణీత సందీప్ రెడ్డి ఇప్పటికే ప్రచారం ముమ్మరం చేశారు. ప్రధానంగా పార్టీ తరపున 52 వార్డులో బలమైన అభ్యర్థులు పోటీలో ఉండడం మరోవైపు చైర్పర్సన్ అభ్యర్థిగా తాను పోటీలో ఉండడం రెండు చోట్ల ఫ్యాన్ గుర్తు ఉండడం ఓటర్లు ఓటు వేసేందుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని కచ్చితంగా భారీ మెజారిటీతో ప్రణీత చైర్పర్సన్ గా విజయం సాధిస్తారని అలాగే కౌన్సిల్లో కూడా అత్యధిక వార్డులో విజయం సాధిస్తామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పట్టణంలోని 52 వార్డులలో కూటమి పార్టీలోని టిడిపి బిజెపి జనసేన పార్టీల మధ్య పొత్తు చాలా వరకు లేకపోవడంతో సుమారు 10 నుంచి 15 వార్డులో మూడు పార్టీలు పోటీ చేస్తున్నాయి.

జనసేన పార్టీ 10 వార్డులలో పోటీ చేస్తుండగా, బిజెపి పార్టీ 15 వార్డులలో టిడిపి పార్టీ సుమారు 40 వార్డుల్లో పోటీపడంతో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. ప్రచారంలో కూటమి పార్టీల తీరు ఎలా ఉంటుందని అందరు చర్చించుకుంటున్నారు. కూటమి పార్టీలోనే పొత్తు బీటలు వాడడంతో విజయంపై వైకాపా భారీ ధీమాతో అంచనాలు వేసుకుంటున్నారు. ఏది ఏమైనా ఓటర్ దేవుళ్ళు ఈనెల 28న చెప్పే తీర్పు ఆదోని చరిత్రను మార్చే తీరుకొని విశ్లేషకులు ప్రముఖులు పేర్కొంటున్నారు.

## టిడిపి వైసిపి వర్గీల మధ్య పరస్పర దాడులు!

మంత్రాలయం ఆంధ్ర అక్షర న్యూస్ ,రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల నోటిఫికేషన్ వెలువడిన సందర్భంలో మంత్రాలయం మండలానికి సంబంధించిన వగరూరు గ్రామం నుంచి ఎంపీటీసీ అభ్యర్థి తరపున నామినేషన్ దాఖలు చేయడానికి వైయస్ఆర్ సీపీ మండల ఇంచార్జ్ సివి విశ్వనాథ రెడ్డి తన వర్గంతో నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం ఎంపీడీవో కార్యాలయానికి బయలు దేరుతుండగా మాద వరానికి సంబంధించిన టిడిపి నాయకులు అభ్యంతరం చెప్పడంతో వైఎస్ఆర్సిపి మరియు టిడిపి నాయకుల మధ్య వాగిద్వాగతం పెరిగి భౌతిక దాడుల దాకా దారితీసాయి. ఈ సంఘటనలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు సివి విశ్వనాథ రెడ్డి పైన టిడిపి నాయకులు భౌతిక దాడి చేసి ఆయన వ్యక్తిగత వాహనాన్ని ధ్వంసం చేశారు. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులో తెచ్చారు.





## పెద్దకడబూరు మండలంలో ఎంపీటీసీ నామినేషన్లు

### ఎట్టకేలకు చిన్నతుంబళం-2 నుంచి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు..మొదటి రోజు నామినేషన్లకు మందకొడి స్పందన.. రెండో రోజు భారీగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశం

అక్షరన్యూస్ పెద్దకడబూరు: మంత్రాలయం నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల పర్వం బుధవారం ప్రారంభం కాగా, పెద్దకడబూరు మండలంలో మాత్రం మొదటి రోజు కేవలం ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడం విశేషం. మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలతో పాటు ఒక జెడ్పీటీసీ స్థానానికి సంబంధించి ఈ నెల 19న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. అయితే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఉండటంతో నామినేషన్లు దాఖలు చేయాలనుకునే ఆశావహులు కుల ధ్రువీకరణ పత్రాలు, నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసీ) తదితర అవసరమైన పత్రాలను సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. దీంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజున పెద్దకడబూరు మండలంలోని చిన్నతుంబళం-2 ఎంపీటీసీ స్థానానికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. మొదటి రోజు నామినేషన్ల దాఖలు మందకొడిగా సాగినప్పటికీ, రెండో రోజు నుంచి ఆశావహుల సంఖ్య పెరిగి నామినేషన్ల ప్రక్రియ వేగవంతమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రెండో రోజు నాటికి నామినేషన్ల దాఖలు ప్రక్రియలో 70 నుంచి 80 శాతం వరకు పూర్తయ్యే అవకాశ ముందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు మండలంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు పోలీసు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు.

## కర్నూలు అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి

అక్షర న్యూస్, కర్నూలు: కర్నూలు నగర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కర్నూలు నగరంలోని 4, 5వ వార్డుల్లో కూటమి మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషతో కలిసి మంత్రి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కర్నూలు, పాణ్యం నియోజకవర్గాల నుంచి వైసీపీకి మేయర్ అభ్యర్థి దొరకలేదా? అని ప్రశ్నించారు. వైసీపీ కార్పొరేటర్లు గెలిచినా చేసేదేమీ లేదని విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీకి తెలుసని, ప్రజలకు మేలు చేయడం తెలియదని అన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, నగర ప్రగతికి అడ్డంకులు లేకుండా ముందుకు సాగాలంటే కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. కర్నూలు నగరంలో రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా నగర అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో కర్నూలును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ప్రచారంలో 4వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సుశీల భాయి, 5వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఉట్ల రమేష్ బాబు పాల్గొన్నారు.



# దుర్గామాత నిమజ్జన దృశ్యాలు














## ఏనుగు-స్నేహితులు...



ఒక ఏనుగు ఒంటరిగా ఎవరైనా స్నేహితులు దొరుకుతారేమో అని ఆశగా తిరుగుతూ, కోతుల గుంపుని చూసి, “మీరు నాతొ స్నేహం చేస్తారా?” అని అడిగింది.కోతులు, “అబ్బో! నువ్వెంత పెద్దగా ఉన్నావో? మా లాగా కొమ్మలు పట్టుకుని ఉయ్యాలా జంపాల ఊగగలవా? అందుకే మనకి స్నేహం కుదరదు,” అన్నాయి.ఆ ఏనుగుకి కుందేలు కనిపించింది. “హాయ్ కుందేలు, నాతో స్నేహం చేస్తావా?” అని ఆశగా అడిగింది. “నువ్వు ఇంత పెద్దగా ఉన్నావ్, నాలాగా చిన్న బొరియలలో, కన్నాలలో దూరగలవా? మనకి స్నేహం ఎలా కుదురుతుంది?” అంది.ఆ తరువాత ఏనుగు ఒక కప్పని కలిసింది. దాన్నికూడా స్నేహం కోసం అడిగింది. “నువ్వు ఇంత పెద్దగా ఉన్నావు, నాలాగా గెంతలేవు. నీతో స్నేహం కుదరదు,”అని చెప్పింది. దారిలో నక్క కనిపిస్తే, దానిని కూడా అడిగి, కాదనిపించుకుంది. ఈలోగా, అడవిలోని జంతువులన్నీ చెల్లా చెదురుగా పరిగెడుతున్నాయి. “ఏమైంది? అంత భయంగా పారిపోతున్నారు?” అని ఒక ఎలుగుబంటి ని అడిగింది. “అయ్యో పులి జంతువుల్ని వేటాడుతోంది.” అని చెప్పి పారిపోయాయి. ఏనుగు ధైర్యంగా తన స్నేహితులనందర్నీ కాపాడాలని అనుకుంది. పులి కెదురుగా నిలబడి, “దయచేసి నా స్నేహితులని చంపద్దు,” అంది.“నీ పని నువ్వు చూసుకో నీ కెందుకు వాళ్ళ గోల?” అంది పులి. తన మాట వినేట్టు లేదని, ఏనుగు పులి ని గట్టిగా కొట్టి బెదరకొట్టింది. పులి నెమ్మదిగా అక్కడినించి జారుకుంది. ఈ విషయం తెలుసుకున్న జంతువులన్నీ చాలా సంతోషించాయి. “నీ ఆకారం సరైనదే. ఇప్పట్నించీ నువ్వు మా అందరి స్నేహితుడివని ” ఎంతో మెచ్చుకున్నాయి.

**నీతి : స్నేహానికి నియమాలు లేవు. ఏ రూపం,ఆకారం లో ఉన్నా స్నేహం స్నేహమే!**

## చెడు అలవాట్లు...



ఒక ధనికుడు తన పిల్లవాడి చెడు అలవాట్లని చూసి చాలా విచారించాడు. ఒక వివేకమైన సలహాదారుడిని ఈ విషయం కోసం నియమించాడు. ఆ పెద్ద మనిషి ఆ పిల్లవాడిని తనతో విహారానికి తీసుకెళ్లాడు. అడవి దారిలో పిల్లవాడికి చిన్న చిన్న మొక్కలు చూపి, వాటిని పీకమన్నాడు. పిల్లాడు చాలా సులువుగా తీసేసాడు.ఇంకా కొంత ముందుకెళ్లాక, కొంచం పెరిగిన మొక్కలని చూపి, “పీకగలవా?” అన్నాడు. వెంటనే, ఉత్సాహంగా పీకి చూపించాడు. ఇంకా ముందుకి వెళ్ళాక, పొదని మొట్ట పెరికించగలవా? అని అడిగాడు. కొంచం కష్టపడి అది కూడా ఎలాగో పెరికించాడు. ఇంకా పెద్ద చెట్టు చూపి, దానిని పీకగలవా అని అడిగాడు. “నా వల్ల కాదన్నాడు.” “చూసావా మరి? మన అలవాట్లు ఇలాగే పాతుకుపోయాక పీకలేము. లేతగా ఉన్నప్పుడే చెడ్డ అలవాట్లని వదిలెయ్యాలి. మంచి అలవాట్లని నాటుకోవాలి, పెంచుకోవాలి” అని ఉపదేశించాడు.

**నీతి: చెడ్డ అలవాట్లని వదిలించుకోవటం కష్టం. మొదట్లోనే వాటిని వదిలిపెట్టాలి.**




## దారి కనుక్కోండి?



## రంగులు వేద్దామా!








# పోలీసు అమరవీరుకు ఘన నివాళులు

**విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం..అమర వీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం...దేశ, రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో (01.09.2025 నుండి 31.08.2026) ప్రాణ త్యాగాలు చేసి అమరులైన 154 మంది పోలీసులకు ఘన నివాళి..ఎస్పీ విక్రాంత్ పాటిల్**

అక్షర న్యూస్, కర్నూలు క్రైం ప్రతినిధి, విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాధ్యత, వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్ నిర్వహించారు. కర్నూలు ఎస్పీ స్మృతి పరేడ్‌కు హాజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని ఆక్సాయ్ చిన్ హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా బలగాలతో వీరోచితంగా పోరాడి 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులయ్యారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నా మన్నారు. దేశ వ్యాప్తంగానే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో , కర్నూలు జిల్లా పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతాల్లో నక్సలిజం, తీవ్రవాద వ్యతిరేక పోరాటాల్లో పలువురు పోలీసులు ప్రాణాలను త్యాగం చేశారన్నారు. పోలీసు శాఖ ఎల్లవేళలా అమరుల కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. దసరా, దీపావళి వంటి పండుగలు, విశేష దినాల్లో కూడా కుటుంబాలకు దూరంగా ఉంటూ, అహర్నిశలు విధి నిర్వహణకే అంకితమయ్యే పోలీసుల సేవలను అభినందిస్తున్నామన్నారు మరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది తమ విధులను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. 01.09.2025 నుండి 31.08.2026 నాటికి భారత దేశ వ్యాప్తంగా 154 మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు. అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 154 మంది పోలీసుల పేర్లను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా చదివి వినిపించారు. వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.అమర వీరుల (యుడి వెంకటేశ్వర్లు, అబ్దుల్ కరీం, కె. రాముడు) కుటుంబాల వారిని శాలువ, పూల మాలతో సన్మానించి జ్ఞాపికలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు దుర్గప్రసాద్, రాఘవేంద్ర, ప్రసాద్, డిపిఒ ఎఒ జగన్నాధరావు, పోలీసు వేల్ఫేర్ డాక్టర్ స్రవంతి, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబాల వారు పాల్గొన్నారు.




# పొరపాట్లకు తావివ్వకూడదు

**మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సింబల్ కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల ముద్రణలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి..జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



అక్షర న్యూస్, కర్నూలు, అక్టోబర్ 21: జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశం పై రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగిందని, నేటి నుంచి జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ కూడా సజావుగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను అధికారులు ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణలో నిర్దేశిత సమయపాలన పాటించడంతో పాటు, అభ్యర్థులు సమర్పించే పత్రాలను నిర్దేశిత చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్న నేపథ్యంలో, ప్రతి రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రిజర్వుడ్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల కుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిన సందర్భాల్లో సంబంధిత నిబంధనలను అనుసరించాలన్నారు. అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు తహసీల్దార్లు ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు..అభ్యర్థులకు నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీ విషయంలోనూ ఆలస్యం జరగకుండా సంబంధిత ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చేయకూడదని, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో గదుల లోపల, బయట ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, వీడియోగ్రఫీ ద్వారా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఉపసంహరణ ప్రక్రియలు పూర్తయిన అనంతరం పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించి, బ్యాలెట్ పత్రాల ముద్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు సంబంధించి ముందుగా పోస్టల్ బ్యాలెట్లను ముద్రించి, అనంతరం మిగిలిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేపట్టాలన్నారు. ప్రింటింగ్ ప్రెస్‌ల వద్ద సీసీ కెమెరాలు, బారికేడింగ్ తదితర భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్లను ముద్రణకు పంపించే ముందు ప్రతి రిటర్నింగ్ అధికారి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, పేర్లు, గుర్తులు తదితర వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా నిర్ధారించుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ముద్రణకు ముందే నివృత్తి చేసుకోవాలని, అన్ని వివరాలు సరిగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే ముద్రణ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పరిషత్ ఎన్నికలకు 23వరకు నామినేషన్ల స్వీకరణ

**27న నామినేషన్ల ఉపసంహరణ, 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు..కర్నూలు జిల్లాలో 26 మందిఎంపీపీలు, 26 మంది జడ్పిటిసిలు, 432 మంది ఎంపీటీసీలు..నంద్యాల జిల్లాలో 28 మంది ఎంపీపీలు, 28 మంది జడ్పిటిసిలు, 384 మంది ఎంపీటీసీల ఎన్నికలు**

అక్షర న్యూస్ కర్నూల్ బ్యూరో, మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికలకు బుధవారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈనెల 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు 27న నామినేషన్ ఉపసంహరణ ఉంటుంది ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు నవంబర్ 3వ తేదీ పోలింగ్ జరగనుంది .ఆ తర్వాత ఐదవ తేదీ కోట్ల లెక్కింపు జరగనుంది. అందుకు సంబంధించి అధికారులు ఏర్పాటు చేపట్టారు కాగా కర్నూలు జిల్లాలో మొత్తం ఓటర్లు 12 లక్షల 50వేల 166 మంది ఉన్నారు .అందులో 6, 28834 మంది మహిళా ఓటర్లు కాగా, 621167 మంది పురుషులు, 165 మంది ఇతరులు ఉన్నారు. కర్నూలు జిల్లాలో 26 మండల పరిషత్తులు, 26 జెడ్పిటిసిలు, 432 మంది ఎంపీటీసీలు ఉన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు మొత్తం 1432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు .అలాగే నంద్యాల జిల్లాలో మొత్తం1084704 మంది ఓటర్లు ఉన్నారు అందులో ఆ 5, 51419 మంది మహిళలు 5,33180 మంది పురుషులు, 125 మంది ఇతరులు ఉన్నారు. నంద్యాల జిల్లాలో 28 మండల పరిషత్తులు, 28 జడ్పీటీసీలు, 384 ఎంపీటీసీలు ఉన్నారు .ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను 1238 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# నంద్యాల మున్సిపల్ ఛైర్మన్ వైఎస్సార్సీపీ అభ్యర్థిగా దాల్ మిల్ అమీర్!



అక్షర న్యూస్ ప్రతినిధి - నంద్యాల, నంద్యాల పురపాలక సంఘం ఛైర్మన్ అభ్యర్థి ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా బలమైన నాయకుడు దాల్ మీల్ అమీర్ ను పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ ఉన్నత స్థాయి నాయకత్వం నుంచి అధికారిక ఆదేశాలు వెలువడ్డాయి.

**మైనార్టీలకు పెద్దపీట**

నంద్యాల పట్టణంలో మైనార్టీ ఓటర్ల ప్రభావం కీలకం. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకున్న వైకాపా అధిష్ఠానం వ్యూహాత్మకంగా అమీర్ బాషా వైపు మొగ్గుచూపింది. పార్టీ ఆవిర్భావం నుంచి ఆయనకున్న విధేయత, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉన్న సత్సంబంధాలు, నాయకులతో ఉన్న సమన్వయం ఈ ఎంపికకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా షేక్ అమీర్ బాషా పేరును ప్రకటించడంతో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది. అందరినీ కలుపుకుపోతూ, మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా విజయ దుందుభి మోగించేలా వ్యూహరచన చేయాలని అధిష్ఠానం ఆయనకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.